
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-4-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 61 పేజీలు: 8+16 వెల: 6.50



నేడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐచ్ఛిక సెలవు 2లో

అన్ని వర్గాల్లో ప్రధాని మోడీకి పెరుగుతున్న ఆదరణ 5లో




ఆదివారం న్యూఢిల్లీలోని అద్వానీ నివాసానికి వెళ్లి భారతరత్న పురస్కారం అందిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో ప్రధాని మోడీ ఉన్నారు.

## బిజెపి దిగ్గజం అద్వానీకి భారతరత్న ప్రదానం

### స్వయంగా అద్వానీ నివాసానికివెళ్లి అందించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, మార్చి 31:** భారత మాజీ ఉపప్రధాని బిజెపి సీనియర్‌నాయకుడు లాల్‌కృష్ణ అద్వానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారత రత్నను ప్రధానంచేసారు. అద్వానీ అనారోగ్యం కారణంగా రాష్ట్రపతి స్వయంగా ఢిల్లీలోని ఆయన నివాసానికి వెళ్లి పురస్కారాన్ని అందచేసారు. రాష్ట్రపతితోపాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్, ప్రధాని >>2

# త్వరలో కొత్త విద్యుత్ విధానం

### గత ప్రభుత్వ నిర్వాకంతో దివాలా తీసిన విద్యుత్ సంస్థలు
### తక్కువ రేటుతో ఎక్కువ విద్యుత్‌పై ఫోకస్
### సౌర, జల విద్యుత్ ప్లాంట్లకు ప్రోత్సాహకాలు
### ఖరీదైన థర్మల్ పవర్‌కు క్రమంగా దూరం
### విద్యుత్ మెరుగుదల ప్లాన్‌పై సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి31:** పదేండ్లుగా గత ప్రభుత్వం చేసిన పాపాలు రాష్ట్రంలో విద్యుత్ సంస్థలకు గుదిబండగా మారాయని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పునర్విభజన చట్ట ప్రకారం తెలంగాణకు రావాల్సిన ఎన్టీపీసీ 4000 మెగావాట్ల విద్యుత్ పదేండ్లు గడిచినా పూర్తిగా అందుబాటులోకి రాలేదన్నారు. దీంతో విద్యుత్ కొనుగోళ్ల భారం డిస్కంలపై అంతకంతకుపెరిగిపోయిందన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలకు మించి కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వాతావరణం అనుసరించిందన్నారు. భవిష్యత్తు అవసరాలు,పెరుగుతున్న గృహ విద్యుత్ డిమాండ్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరాల దృష్ట్యా ఇప్పటికే సాధించుకోవాల్సిన ఈ పవర్ ప్లాంట్ల ఏర్పాటును గత ప్రభుత్వం విస్మరించిందన్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలోనే పట్టుబడితే అయిదేండ్ల కిందటే ఎన్టీపీసీ విద్యుత్ అందుబాటులోకి వచ్చేదన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొనుగోళ్లపై పెడుతున్న ఖర్చుల భారం తగ్గి ఉండేదన్నారు. కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ల స్థాపనలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం, గత ప్రభుత్వం అనుసరించిన విధానాలతో పదేండ్లలో విద్యుత్ సంస్థలు దివాళా తీశాయన్నారు. గత ప్రభుత్వం కొత్త రాష్ట్రంలో తలపెట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఇప్పటికి పూర్తికాలేదన్నారు. అవినీతి అవకతవకలతో విద్యుత్ స్థాపన,నిర్మాణ వ్యయం గణనీయంగా పెరిగిందన్నారు. కాలం చెల్లిన సాంకేతికత,పాత యంత్రాల వినియోగం,అడ్డగోలు నిధుల దుర్వినియోగమంతా కలిపితే యాదాద్రి,భద్రాద్రి ప్లాంట్ల నుంచి ఉత్పత్తి చేసే విద్యుత్ ఖర్చు తడిసి మోపడవుతుందన్నారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ పాపాలు తెలంగాణ పాలిట శాపంగా మారకుండా కొత్త ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై ఫోకస్ పెట్టిందని వివరించారు.

4000 మెగావాట్ల ఎన్టీపీసీ విద్యుత్‌లో ఇప్పటి వరకు 1600 మెగావాట్ల ప్లాంట్ మాత్రమే అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇటీవలే ప్రారంభించిన రెండోదశ 2400 మెగావాట్ల ప్లాంట్ పూర్తయ్యేందుకు మరో ఐదేండ్లు పడుతుందని, అందులో 85 శాతం విద్యుత్‌ను రాష్ట్రానికి కేంద్రం ఇవ్వజూపుతుందన్నారు. ప్రస్తుతం ఒక్కోయూనిట్ రూ.5.90 చొప్పున ఎన్టీపీసీ విద్యుత్ రేటు అమల్లో ఉందని, కొత్త ప్లాంట్ పూర్తయ్యే సరికి యూనిట్ ధర రూ.8 నుంచి రూ.9 చేరుతుందని అంచనాలు ఉన్నాయన్నారు. బహిరంగ మార్కెట్‌లో అంతకంటే తక్కువ రేటుకు విద్యుత్ లభ్యమవుతుందని. గడిచిన పదేండ్లలో అందుబాటులోకి అధునాతన సాంకేతికతతో పాటు పునరుత్పాదక >>2





ఆదివారం సూర్యాపేట, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పంటనష్టాన్ని పరిశీలించి రైతుల గోడు వింటున్న మాజీ సిఎం కెసిఆర్

# సర్కార్ మెడలు వంచుతాం

- రేవంత్ సర్కార్‌ను హెచ్చరించిన కెసిఆర్
- రాష్ట్రంలో ఉధృతమవుతున్న తాగునీటి సమస్య
- రైతు కన్నీరు పెడుతుంటే చోద్యం చూస్తున్న సర్కార్
- ప్రతి ఎకరాకు రూ. 25 వేల పరిహారం చెల్లించాలి
- గడిచిన 100 రోజుల్లో 200 మంది ఆత్మహత్య
- 15 లక్షల ఎకరాల్లో ఎండిన వరి
- రేవంత్ ప్రభుత్వంపై కెసిఆర్ ఆగ్రహం
- సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో పర్యటించిన మాజీ సిఎం

**ప్రభాతవార్త, సూర్యాపేట/ జనగామ/ గుండాల :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మరోసారి మోసం చేసిందని. రైతు బంధు ఇవ్వకపోగా యాసంగికి సాగునీరు ఇస్తామని నమ్మ పలికిందని, దీంతో రైతులంతా సాగర్ నీటిపై కొండంత ఆశలు పెట్టుకుని యాసంగిలో వరి సాగు చేశారని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. తీవ్ర వర్షాభావం పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించడంలో కాంగ్రెస్ >>7


# బిజెపి, ఆర్ఎస్ఎస్ విషసర్పాలు

### నియంత పాలనను తరిమికొట్టండి
### ఇండియా కూటమి సభలో విపక్షనేతల పిలుపు
### 400 సీట్ల నినాదం మ్యాచ్ ఫిక్సింగ్ మాత్రమే: రాహుల్
### బిజెపికి ఓటువేస్తే ప్రాణం మీదకు తెచ్చుకున్నట్లే: ఖర్గే
### హాజరైన సోనియా, ప్రియాంక, మమత, పవార్, అఖిలేష్, ఏచూరి తదితరులు



ఆదివారం ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో ఖర్గే, పవార్, సోనియా, రాహుల్ తదితరులు

**న్యూఢిల్లీ,మార్చి 31:** రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ పర్యవేక్షణలో బిజెపి దేశంలో నియంతృత్వ పాలన సాగిస్తోందని, ప్రతిపక్షాలను మట్టుబెట్టే కుట్రలుచేస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేతీవ్ర వ్యాఖ్యలుచేసారు. దేశరాజధానిలోనిరామ్‌లీలా మైదానంలో జరిగిన ఇండియా కూటమి బహిరంగసభలో ఖర్గే మాట్లాడుతూ బిజెపి నియంతపాలన కొనసాగిస్తోందని విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ విషసర్పాల్లాంటివని, ఆ విషాన్ని చూస్తే చచ్చిపోతారని హెచ్చరించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల పాలనగురించి తెలిసికూడా మరోసారి ఓటువేయవద్దనే ఉద్దేశ్యంతో ఆయన ప్రసంగించారు. ప్రజాస్వామ్యం అపహాస్యం పాలయిందని మీరంతా నియంతృత్వాన్ని కోరుకుంటున్నారా ప్రజాస్వామ్యం కోరుకుంటున్నారా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం కోరుకునేవారు చేతులెత్తండి అనగానే ప్రజలంతా చేతులెత్తారు. ఆ వెంటనే నియంతృత్వాన్ని కోరుకునేవారు తక్షణమే దేశం విడిచి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్‌లు విషసర్పం లాంటివని ఆవిషాన్ని రుచిచూస్తే చచ్చిపోతారన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపికి ఓటువేస్తేప్రాణం మీదికి తెచ్చుకున్నట్లేనని ఆయన పరోక్ష హెచ్చరికచేసారు. సభలో ప్రియాంకగాంధీ వాద్రా మాట్లాడుతూ విపక్ష నేతలను లక్ష్యంగాచేసుకుని కేంద్ర ప్రభుత్వం ఇడి, సిబిఐ, ఐటి దాడులుచేపడుతోందని ఆరోపించారు. ఇండియా విపక్ష కూటమి ప్రధానంగా ఐదు డిమాండ్లు తెస్తోందని ప్రియాంక అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇసి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ఇడి, సిబిఐ, ఐటి అధికారులు విపక్షనేతలపై బలవంతంగాచేపట్టిన చర్యలను ఇసి నిలువరించాలని డిమాండ్ చేసారు. హేమంత్‌సోరెన్, అరవింద్‌కేజ్రీవాల్‌లను తక్షణమే విడుదలచేయాలని విపక్షాలను ఆర్థికంగా నిర్వీర్యం చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్‌చేసారు. ఇక ఎన్నికల బాండ్ల >>2



ఆదివారం కడియం శ్రీహరి, కుమార్తె కావ్య సిఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన దృశ్యం

# కడియం శ్రీహరి కాంగ్రెస్‌లోకి

### కుమార్తె కావ్య కూడా..
### కండువాకప్పి ఆహ్వానించిన దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, మార్చి 31ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన కుమార్తె కావ్య ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి కడియం శ్రీహరిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్‌మున్షీ కండువా కప్పారు. వరంగల్ జిల్లాకు చెందిన వేం నరేందర్ రెడ్డికూడా చేరిక కార్యక్రమంలో ఉన్నారు. వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్య బరిలో దించడంతోపాటు, కడియం శ్రీహరిని మంత్రి మండలిలోకి తీసుకొని విద్యాశాఖ మంత్రిగా కూడా అవకాశం ఇస్తారనే ఊహాగానాలతో ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల ముందు కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య కాంగ్రెస్‌లో చేరడం బిఆర్ఎస్‌ను తీవ్రంగా కలవరపరిచింది. కావ్యకు లోక్‌సభ టికెట్ కూడా ప్రకటించారు. భూకబ్జా,ఫోన్‌ట్యాపింగ్, లిక్కర్ స్కామ్, అవినీతి ఆరోపణల కారణంగా లిక్కర్ స్కామ్ తదితర అంశాలు బిఆర్ఎస్ ప్రతిష్టను దెబ్బతీశాయని తానుపోటీ చేయలేనని కావ్యతప్పుకున్నారు.

జిల్లా నాయకుల మధ్య సమన్వయం,సహకారం లేకపోవడం ఎవరికవారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఈ పరిస్థితిలో పోటీ నుంచి విరమించుకుంటున్నాననిఆమె కెసిఆర్‌కు లేఖరాసి తెలిపింది. కాంగ్రెస్ వెంటనే స్పందించి కడియం కావ్యను శ్రీహరిని పార్టీలోకి ఆహ్వానించడంతో వారు ఆదివారం పార్టీలో చేరారు. కడియంశ్రీహరి తెలుగుదేశం హయాంలో >>2

# 'హార్డ్ డిస్క్'ల గుట్టు రట్టు!



### ఆ వివరాలతో పలువురి విచారణ
### సంధ్య కన్వెన్షన్ ఎండి శ్రీధర్‌రావు వాంగ్మూలం సేకరణ
### ఫోన్ ట్యాపింగ్ కేసు మరో మలుపు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో కీలకంగా వున్న ప్రణీత్ రావు ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్‌లలోని సమాచారాన్ని పోలీసులు ఎట్టకేలకు తిరిగి తెలుసుకోగలిగారని తెలిసింది. హార్డ్ డిస్క్‌లలోని సమాచారం ఆధారంగా ప్రణీత్‌రావు అతని ఫోన్ ట్యాపింగ్ బృందంలోని అధికారుల బాధితులుగా వున్న వారిని తాజాగా విచారించసాగారు. ఇందులో భాగంగా వారం రోజుల క్రితం ఇదే కేసులో నిందితులుగా వున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు, అదనపు ఎస్పి భుజంగరావు, డిఎస్పి ప్రణీత్‌రావులతో పాటు మీడియా అధినేత సాంబశివరావులపై సంధ్య కన్వెక్షన్ ఎండి శ్రీధర్ రావు పంజాగుట్ట పోలీసులకు చేసిన ఫిర్యాదును పరిశీలించారు. తన ఫోన్‌ను నలుగురు కలిసి ట్యాపింగ్ చేసి బలవంతంగా తన వద్ద నుంచి కోట్ల రూపాయలు వసూలు చేశారని, తనను పలు కేసుల్లో అన్యాయంగా ఇరికించారని అతను తెలిపాడు. ఈ ఉదంతంలో శ్రీధర్ రావు నుంచి బంజారాహిల్స్ పోలీసులు వాంగ్మూలం తీసుకున్నారు. కాగా శ్రీధర్‌రావు వాంగ్మూలంలో తన ఫోన్ ఎలా ట్యాపింగ్ అయ్యింది...? తనను ఎవరు కలిసింది...? ఎవరికి డబ్బులు ఇచ్చిందనే విషయాలను పోలీసులకు తెలిపాడు. కాగా సంధ్య క న్వెక్షన్ ఎండిగా వున్న శ్రీధర్‌పై గతంలో ఢిల్లీ సహా హైదరాబాద్ నగరంలో చీటింగ్ కేసులున్నాయి. శ్రీధర్‌రావుతో పాటు ప్రణీత్‌రావు బృందంలో బాధితులుగా వున్న వారి వివరాలను సేకరిస్తున్న పోలీసులు వారి నుంచి కూడా వాంగ్మూలం తీసుకోవాలని నిర్ణయించారు.

ఫోన్ ట్యాపింగ్ ఉదంతంలో ప్రణీత్‌రావు బృందం వేలాది ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించడం తెలిసిందే. అయితే దీనికి సంబంధించిన హార్డ్ డిస్క్‌లు ధ్వంసం కావడంతో వీటిని తిరిగి పనిచేసేలా చేయడంలో పోలీసులు విజయం సాధించారు. ఇప్పుడు ఈ హార్డ్ డిస్క్‌లలోని సమాచారాన్ని వింటూ దీని >>2

## లోక్‌సభ నియోజకవర్గాలకు కాంగ్రెస్ ఇన్‌చార్జీల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి31:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలోని లోక్‌సభ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలను నియమించింది. మొత్తం 17 నియోజకవర్గాలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ ఇన్‌చార్జీలను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మంకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కరీంనగర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి మంత్రి శ్రీధర్‌బాబు, వరంగల్‌కు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి,. మహబూబాబాద్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హైదరాబాద్‌కు ఓబెదుల్లా కొత్వాల్, సికింద్రాబాద్‌కు మంత్రి కోమటి >>2




# 'భారత్' మూటలో 'బ్రాండ్' మాయ!

### రూ. 29కే సన్న బియ్యమంటూ ప్రచారం
### బ్యాగ్ విప్పితే అన్నీ దొడ్డుబియ్యమే
### ప్రజలకు చేరని 'భారత్ బ్రాండ్' వస్తువులు
### ప్రభుత్వ పథకాలను నీరుగార్చుతున్న దళారులు

**హైదరాబాద్, మార్చి31,ప్రభాతవార్త:** పేద మధ్యతరగతి వినియోగదారు లను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన పాలకుల్లో చిత్తశుద్ధి లేకపోవడంతో భారత్‌బ్రాండ్ నిత్యావసరాలు ప్రజల వద్దకు చేరడం లేదు. పెరుగుతున్న నిత్యవసరాల ధరలతో సామాన్యుడు పడుతున్న ఇబ్బంది నుంచి ఉపశమనం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం భారత్‌బ్రాండ్‌తో నిత్యవసరాలు అందించేందుకు ఒక మాధ్యమం రూపొందించుకుంది. జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య(ఎన్‌ఎసిఎంఎఫ్ఐ),కేంద్రీయభండార్,జాతీయ వినియోగదారుల మండలి నాఫెడ్ కలిసి భారత్‌బ్రాండ్‌తో ఉల్లిగడ్డల ధరలు ఆకాశంను అంటినప్పుడు ఈ ప్రయోగం చేశారు.

పేద,మధ్యతరగతి ప్రజల నుంచి ఆదరణ రావడంతో ఫిబ్రవరి నుంచి భారత్‌బ్రాండ్ పేరుతో బియ్యం, శనగపప్పు, గోధుమ పిండి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కిలో బియ్యం ధర గరిష్ఠంగా 71రూపాయలు నుంచి కనిష్టంగా 50 రూపాయలు ఉంది. సామాన్యుడికి అందుబాటులో బియ్యం ధరలు లేకవడంతో భారత్‌బ్రాండ్ రూ.29 కిలోబియ్యం ఇవ్వడానికి విధాన >>7



ఆదివారం ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో సోనియాగాంధీ, సునీతా కేజ్రీవాల్, కల్పనా సోరేన్ తదితరులు

# ఆర్ఎస్ఎస్ విషసర్పాలు

>> ద్వారా బిజెపి సేకరించిన నిధులపై విచారణకు ప్రత్యేక దర్యాప్తుబృందం ఏర్పాటుచేయాలని ప్రియాంక డిమాండ్‌చేసారు.

జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్‌సోరెన్ సతీమణి కల్పనాసోరెన్‌మాట్లాడుతూ దేశంలో నియంతృత్వాన్ని అంతంచేయాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా చేపట్టిన ర్యాలీలో మాట్లాడుతూ లోక్‌తంత్ర బచావో సభలో ఆమెప్రసంగించారు. భారత్ లోని 50శాతం మహిళా జనాభా, తొమ్మిది శాతంగిరిజన సమాజం గళంగా తాను మీముందున్నానని అన్నారు. దేశంలోని నియంతృత్వాన్ని అంతంచేసేందుకు ప్రతి ప్రాంతంనుంచి మీరు వచ్చారని ఈసభ నిరూపిస్తోందని కల్పనా పేర్కొన్నారు. కాగా సమాజ్‌వాదిపార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద అబద్ధాలకోరుపార్టీ బిజెపి అన్నారు. 400సీట్లకుపైగా గెలుస్తామని చెపుతున్న బిజెపినేతలు కేజ్రీవాల్‌నుచూసి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మీరుప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రులను జైలుకు పంపించారని, మీతీరుపై కేవలం భారతీయులేకాదు ప్రపంచం మొత్తం విమర్శలు గుప్పిస్తోందని అన్నారు. బిజెపి తన అధికారం కాపాడుకోడం కోసం కేంద్ర దర్యాప్తుసంస్థలు సిబిఐ, ఇడి, ఐటి శాఖలను దుర్వినియోగంచేస్తోందన్నారు. ఇడి, సీబిఐల వినియోగంకోసం బిజెపి సర్కారు నిధులను భారీగా పెంచిందని ఆరోపించారు. ఇలాగే ఈసంస్థలనువినియోగిస్తే 400 సీట్లలో ఓడిపోతారని యుపి మాజీ సిఎం స్పష్టంచేసారు.

**విపక్ష సీఎంలను జైళ్లకు పంపిస్తోంది...శరద్‌పవార్**

మోడీప్రభుత్వం ఢిల్లీ సిఎం, జార్ఖండ్ సిఎంలతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన విపక్ష నేతలను జైళ్లకు పంపిస్తూ భయాందోళనలకు గురిచేస్తోందని, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తనచర్యలతో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాస్తూ రాజ్యాంగ వ్యవస్థలపై దాడికి తెగబడుతోందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. అధికార దాహంతో విపక్షాలను మట్టుబెట్టేందుకు దర్యాప్తు సంస్థలను వినియోగించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని పేర్కొన్నారు.

**400 సీట్లు నినాదం మ్యాచ్‌ఫిక్సింగ్ మాత్రమే!: రాహుల్**

లోక్‌సభ ఎన్నికలముందు బిజెపిచేస్తున్న 400 లోక్‌సభ సీట్లగెలుపు నినాదం కేవలం మోడీ మ్యాచ్‌ఫిక్సింగ్‌మాత్రమేనని రాహుల్ గాంధీ ఎద్దేవాచేసారు. ఇవిఎంలు, మ్యాచ్‌ఫిక్సింగ్, సోషల్ మీడియాపై ఒత్తిడిపెంచడం వంటివిచేయకుండా ఉంటే బిజెపి కనీసం 400 సీట్లు గెలవలేదని అన్నారు. వాటిజోలికి వెళ్లకుండా పోటీచేస్తే బిజెపి కనీసం 180 సీట్లుకూడా గెలవలేదని పేర్కొన్నారు. బిజెపి చేస్తున్న అబ్‌కీబార్ చార్‌సౌపార్ అన్న నినాదంపై రాహుల్ తీవ్ర విమర్శలుచేసారు. ఐపిఎల్ మ్యాచ్‌ల్లో అంపైర్లపై ఒత్తిడిపెంచి ప్లేయర్లను కొనుగోలరచేసి కెప్టెన్ల మ్యాచ్ గెలవడాన్ని క్రికెట్‌లో మ్యాచ్‌ఫిక్సింగ్ అంటారని, రాజకీయాల్లోకూడా అలాగే లోక్‌సభ ఎన్నికల్లో ముందు మ్యాచ్‌ఫిక్సింగ్ జరుగుతుందని, అంపైర్లు ప్రధాని మోడీని ఎంచుకుంటారని, ఇద్దరు ప్లేయర్లను మా టీంనుంచి అరెస్ట్‌చేస్తారని, పేదల నుంచి రాజ్యాంగాన్ని లాక్కోవడానికి ప్రధానిమోడీ కొంతమంది ధనవంతులు కుట్రతో మ్యాచ్‌ఫిక్సింగ్‌చేస్తున్నారని రాహుల్ గాంధీ సెటైర్లు వేసారు. జరగబోయే ఎన్నికలు సామాన్య ఎన్నికలు కావని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించే ఎన్నికలని, భారీ మద్దతు ఓట్లు వేయకపోతే అధికారపార్టీ మ్యాచ్‌ఫిక్సింగ్‌చేసి మరీ గెలుస్తారని, అప్పుడు రాజ్యాంగాన్ని నాశనంచేస్తారని, రాజ్యాంగం అనేదిప్రజల గొంతుక అని ఏదో రోజు ఆరాజ్యాంగం కనుమరుగుచేస్తారని, అప్పుడు దేశం కూడా నాశనం అవుతుందని రాహుల్ ధ్వజమెత్తారు. ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, అరవింద్‌కేజ్రీవాల్‌భార్య సునీతాకేజ్రీవాల్; పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్‌ఠాక్రే, కాంగ్రెస్‌నేతలుసోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదిపార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, శివసేన ఎంపి సంజయ్‌రౌత్, ఎన్సీపీ శరద్‌చంద్రపవార్ అధినేత శరద్‌పవార్; జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్‌సోరెన్‌భార్య కల్పనాసోరెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5న కరీంనగర్‌కు కెసిఆర్

### సిరిసిల్ల, వేములవాడ లోనూ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి31:** రైతాంగానికి బాసట నిలిచేందుకు బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్వయంగా రంగంలోకి దిగారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయి,అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యం నూరిపోసేందుకు ఆదివారం నాడు జనగాం, నల్లగొండ,సూర్యాపేటలో పర్యటించారు. అక్కడి పంట పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వాళ్లసమస్యలను తెలుసుకున్నారు.ఈ క్రమంలోనే ఏప్రిల్ 5వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటనకు కెసిఆర్ సిద్దమయ్యారు. కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో కెసిఆర్ పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. అక్కడి రైతులతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకోనున్నారు.

## కాంగ్రెస్‌లోకి

>> మంత్రిగా బిఆర్ఎస్ పాలనలో డిప్యూటీ ముఖ్యమంత్రిగా సమర్థవంతంగా పనిచేశారు. అధ్యాపకుడిగా మంత్రిగా ఆయన అనుభవం కాంగ్రెస్ ప్రభుత్వంకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారు.

**మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక**

మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో బి.మోహన్‌రెడ్డిచేరారు. మోహన్‌రెడ్డికి ఆమె కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకు మోహన్‌రెడ్డి తన అనుభవాన్ని ఉపయోగించాలని కోరారు. తెలంగాణలో కనిష్ఠంగా 14సీట్లు గెలుచుకోవాలని గరిష్టంగా 17 సీట్లు మన ఖాతాలో పడేందుకు ప్రయత్నించాలని ఆమె దిశను నిర్దేశించారు.



భారతరత్న ప్రదాన అనంతరం అద్వానితో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# 'హార్డ్ డిస్క్'ల గుట్టు రట్టు!

>> ఆధారంగా బాధితుల వాంగ్మూలం తీసుకోవాలని భావిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో బాధితుల సంఖ్య వేలల్లో వుండే వీలుంది. మరోవైపు ఇదే కేసులో టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు గత ఎన్నికల సమయంలో పోలీసు వాహనాలలో ఒక పార్టీ అభ్యర్థులకు కోట్లాది రూపాయలను పంపిణి చేసినట్లు తేలడంతో ఇందులో మరింత సమాచారం కోసం అప్పట్లో టాస్క్‌ఫోర్స్‌లో కిందిస్థాయిలో పనిచేసిన సిబ్బందిని ముఖ్యంగా డ్రైవర్లు, సహాయకులను పోలీసులు విచారించసాగారు. ఈ కేసులో టాస్క్‌ఫోర్స్‌లో గతంలో ఇన్‌స్పెక్టర్లు ఎస్ఐలుగా పనిచేసిన పలువురిని విచారించిన పోలీసులు వారి వాంగ్మూలం కూడా తీసుకున్నారు.

## ఇన్‌చార్జీల నియామకం

>> రెడ్డి వెంకటర్‌రెడ్డి, భువనగిరికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నాగర్‌కర్నూల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్‌కు మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ. సంపత్‌కుమార్, చేవేళ్లకు సిఎం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మల్కాజిగిరికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్‌కు మంత్రి కొండా సురేఖ, నిజామాబాద్‌కు మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డి, ఆదిలాబాద్‌కు మంత్రి డి.అనసూయ సీతక్క, జహీరాబాద్‌కు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇన్‌చార్జీలుగా నియమితులయ్యారు.

## నేడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐచ్ఛిక సెలవు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** షహదత్ హజ్రత్ అలీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏప్రిల్ 1వ తేదీన ఐచ్ఛిక సెలవును ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేసింది. కాగా షహదత్ హజ్రత్ అలీని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మార్చి 31వ తేదీని ఐచ్ఛిక సెలవుగా ప్రకటిస్తూ గతంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా దీన్ని ఏప్రిల్ 1వ తేదీకి సవరిస్తూ రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎం రఘునందన్‌రావు ఉత్తర్వులు ఇచ్చారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:31/03/24

| DAY - SINGAM SERIES Dr No:232 | DAY - KUIL SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.100000/- 516198 | 1st Prize Rs.100000/- 821417 |
| 2nd Prize Rs.7000/- 61629 | 2nd Prize Rs.7000/- 68776 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14040 19726 23604 32605 34611 | 18136 21986 40152 49745 49825 |
| 55092 55681 56256 59313 87148 | 50279 60377 72094 89094 90371 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0019 0515 0623 1758 1816 6281 6382 | 0221 4967 5627 5832 6299 6556 7248 |
| 8142 9790 9846 | 8086 9564 9701 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0036 0376 2869 3218 3249 4018 4648 | 0184 3487 3693 3935 4006 4273 4739 |
| 5322 6217 7368 | 5998 8150 8930 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1591 2891 3986 5132 7081 8589 | 0026 1708 3195 4688 6181 7672 8825 |
| 0072 1724 3005 3994 5197 7163 8785 | 0037 1762 3235 4780 6262 7728 8988 |
| 0199 1797 3085 4042 5289 7411 8881 | 0112 1851 3243 4923 6364 7814 9046 |
| 0285 1886 3147 4109 5379 7734 9136 | 0263 1909 3294 5114 6388 7955 9175 |
| 0712 1908 3191 4263 5474 7777 9282 | 0361 2100 3303 5160 6481 7957 9219 |
| 0795 1916 3260 4492 5590 7877 9461 | 0461 2304 3331 5214 6930 8103 9257 |
| 0809 2188 3389 4623 6061 8055 9645 | 0569 2484 3350 5334 6999 8127 9378 |
| 0813 2211 3451 4676 6082 8195 9873 | 0634 2515 3552 5662 7062 8183 9407 |
| 0881 2290 3538 4723 6164 8349 9993 | 0722 2626 3771 5739 7096 8211 9543 |
| 0975 2316 3571 4763 6345 8399 9995 | 0760 2713 3982 5796 7227 8399 9780 |
| 1183 2341 3593 4861 6504 8431 | 0890 2715 4253 5849 7247 8432 |
| 1288 2596 3644 4954 6579 8508 | 1011 2733 4347 5931 7373 8479 |
| 1310 2610 3661 4957 6614 8526 | 1024 2792 4557 6034 7496 8503 |
| 1391 2611 3709 5033 6788 8541 | 1059 2883 4585 6056 7540 8680 |
| 1520 2703 3821 5073 7014 8545 | 1452 3002 4635 6093 7670 8822 |

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:31/03/24

| DAY - ROSA SERIES Dr No:232 | DAY - DEAR SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.100000/- 676326 | 1st Prize Rs.100000/- 467759 |
| 2nd Prize Rs.7000/- 22192 | 2nd Prize Rs.7000/- 62289 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01052 07837 14317 19826 26312 | 09717 15840 16492 20647 21300 |
| 29979 57226 64303 75418 81473 | 40342 42926 78872 83351 84303 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0505 0645 2272 2844 3480 5278 6713 | 0314 0960 1776 2812 2857 5402 5776 |
| 7949 7968 9084 | 5912 7965 8896 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0586 1536 1665 2066 3142 4106 7966 | 0059 0187 2423 3930 5719 6069 8138 |
| 8030 9874 9900 | 8428 9831 9915 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0235 1349 2479 4124 5884 7190 9105 | 0127 1441 2758 4155 5816 7793 8898 |
| 0462 1382 2492 4276 5953 7431 9125 | 0133 1666 2774 4224 6234 7973 8924 |
| 0544 1424 2514 4388 6022 7449 9208 | 0208 1701 2938 4277 6277 8165 9012 |
| 0581 1581 2612 4468 6041 7806 9305 | 0316 1711 3047 4440 6391 8178 9092 |
| 0716 1735 2767 4531 6086 7892 9573 | 0553 1715 3106 4529 6511 8253 9377 |
| 0751 1748 2818 4607 6099 7922 9640 | 0563 1792 3173 4641 6545 8313 9552 |
| 0896 1780 2869 4702 6130 8032 9838 | 0593 1818 3188 4967 6666 8344 9716 |
| 0960 2084 3297 4911 6208 8238 9850 | 0650 1847 3303 4969 6817 8351 9792 |
| 1035 2236 3485 4988 6364 8306 9853 | 0993 1966 3340 5051 6910 8431 9807 |
| 1053 2304 3684 5102 6372 8403 9882 | 1074 2092 3378 5156 6922 8547 9849 |
| 1083 2334 3719 5206 6446 8442 | 1222 2257 3582 5203 7287 8548 |
| 1086 2344 3746 5364 6575 8475 | 1285 2290 3703 5469 7313 8596 |
| 1094 2364 3766 5545 6737 8669 | 1329 2341 3750 5477 7630 8632 |
| 1134 2456 3789 5591 6769 8929 | 1348 2500 3846 5528 7726 8657 |
| 1140 2463 4122 5691 7146 9009 | 1353 2659 3992 5689 7779 8888 |

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:31/03/24

| DAY - THANGAM SERIES Dr No:232 | DAY - VAIRAM SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.100000/- 997964 | 1st Prize Rs.50000/- 173698 |
| 2nd Prize Rs.7000/- 68439 | 2nd Prize Rs.7000/- 61817 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03510 40173 56287 60547 62200 | 02615 09711 36489 45368 55515 |
| 62235 82082 82897 89270 91711 | 57600 65085 85385 85999 92817 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1830 2709 3159 4296 5030 6915 7896 | 0763 1237 4185 5323 5422 6517 7214 |
| 9258 9278 9701 | 8104 8261 9923 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0174 1200 1823 2730 3257 3610 6728 | 0189 0529 0880 1097 3178 4808 5103 |
| 7384 8068 9597 | 6173 6200 9764 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0058 1604 3428 5129 6351 7881 8982 | 0019 1703 2522 4718 6309 7719 8915 |
| 0107 1613 3443 5154 6363 7885 9267 | 0133 1708 2939 4857 6535 7820 9022 |
| 0201 1624 3640 5252 6448 7887 9316 | 0143 1736 2948 5290 6552 7849 9027 |
| 0223 1775 3770 5277 6736 8108 9494 | 0297 1741 3220 5398 6606 7874 9141 |
| 0268 1912 3962 5292 6824 8141 9526 | 0315 1851 3325 5503 6822 7952 9186 |
| 0295 1947 4367 5441 6891 8144 9546 | 0353 1856 3363 5772 6829 8051 9215 |
| 0343 2002 4602 5623 7270 8168 9612 | 0469 1859 3454 5777 6871 8059 9279 |
| 0346 2216 4610 5770 7294 8389 9613 | 0566 1869 3626 5791 6920 8166 9501 |
| 0409 2629 4617 5797 7346 8399 9633 | 0665 1923 3668 5866 6925 8244 9692 |
| 0411 2705 4654 5814 7415 8494 9869 | 0894 2018 4013 5894 7008 8373 9956 |
| 0648 2727 4748 5891 7483 8620 | 1047 2070 4098 5923 7103 8398 |
| 0721 2809 4761 5985 7563 8769 | 1068 2202 4162 5943 7263 8563 |
| 0998 3072 4901 6090 7692 8898 | 1393 2230 4385 6077 7300 8805 |
| 0999 3189 4991 6126 7744 8954 | 1576 2249 4455 6082 7404 8831 |
| 1207 3410 5081 6337 7852 8968 | 1648 2439 4579 6172 7606 8891 |

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:31/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:232 | DAY - MANI SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.50000/- 237142 | 1st Prize Rs.50000/- 795555 |
| 2nd Prize Rs.7000/- 40428 | 2nd Prize Rs.7000/- 10454 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09552 18896 28951 36410 53714 | 05143 10482 29653 52847 53053 |
| 56496 57841 77605 77732 91539 | 53675 65353 73973 81046 86962 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1292 1299 2773 3983 4281 5506 5963 | 0130 0636 1050 2838 3748 7247 8689 |
| 6214 7454 8751 | 9410 9698 9861 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0177 1001 1327 1821 2169 3153 5684 | 1013 1511 2528 2694 3481 4289 4979 |
| 8668 8688 9344 | 5967 8271 8946 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1768 3601 4983 6913 8210 9110 | 0206 1686 2909 3995 5406 6865 9045 |
| 0232 1835 3605 5346 6942 8281 9198 | 0281 1792 3001 4213 5517 7131 9118 |
| 0260 1998 3696 5454 7184 8324 9271 | 0505 1815 3039 4260 5581 7280 9142 |
| 0459 2136 3742 5476 7208 8415 9319 | 0579 1845 3272 4272 5670 7293 9260 |
| 0621 2303 3954 5651 7211 8457 9322 | 0583 1919 3441 4308 5782 7664 9282 |
| 0623 2646 4100 5758 7284 8624 9543 | 0613 2030 3514 4357 6010 7683 9602 |
| 0660 2716 4158 6076 7552 8650 9648 | 0654 2046 3540 4459 6039 7853 9678 |
| 0876 2749 4166 6167 7571 8701 9673 | 0694 2156 3562 4568 6149 8201 9727 |
| 0996 2859 4175 6272 7670 8889 9687 | 1176 2381 3616 4667 6313 8324 9739 |
| 1059 2876 4338 6337 7790 8923 9909 | 1193 2398 3650 4672 6387 8447 9775 |
| 1106 2908 4367 6343 7832 8944 | 1232 2438 3656 4674 6411 8468 |
| 1308 3077 4515 6443 7886 8952 | 1292 2520 3671 4874 6509 8717 |
| 1497 3244 4585 6452 7900 9030 | 1341 2708 3865 4932 6557 8830 |
| 1499 3282 4588 6718 8030 9057 | 1582 2745 3933 4935 6685 8842 |
| 1643 3442 4944 6883 8175 9102 | 1663 2774 3989 5230 6838 8935 |

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:31/03/24

| DAY - KUMARAN SERIES Dr No:232 | DAY - VISHNU SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.50000/- 984776 | 1st Prize Rs.50000/- 336421 |
| 2nd Prize Rs.7000/- 76916 | 2nd Prize Rs.7000/- 52833 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00973 09141 15486 24366 36063 | 07577 10141 18239 43347 44141 |
| 41278 55641 67113 68146 86673 | 50164 66726 68736 92995 95136 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0965 2534 4046 5428 5466 6304 6897 | 1865 2517 3061 3086 4014 5435 5551 |
| 6909 7984 8891 | 7752 8869 9792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0339 0459 1987 3393 3419 3554 4224 | 0361 1542 2131 6256 6764 7434 8307 |
| 6164 9016 9516 | 9265 9482 9896 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0183 1619 3342 4463 5604 7286 8915 | 0004 1599 2367 4114 5933 7301 8668 |
| 0199 1918 3442 4481 5683 7417 8999 | 0060 1618 2552 4217 5966 7364 8671 |
| 0205 1933 3494 4620 5825 7508 9009 | 0146 1635 2561 4371 5977 7367 9012 |
| 0233 2107 3708 4626 5981 7536 9033 | 0256 1788 2807 4410 5988 7480 9052 |
| 0293 2117 3739 4710 6003 7720 9121 | 0386 1817 3118 4506 6029 7598 9096 |
| 0398 2145 3850 4769 6029 7944 9167 | 0513 1898 3129 4574 6044 7683 9151 |
| 0537 2270 3851 4803 6032 8076 9187 | 0521 1972 3143 4608 6536 7832 9215 |
| 0797 2325 3880 5110 6038 8132 9603 | 0541 1973 3457 4982 6547 7890 9470 |
| 0901 2349 3884 5148 6144 8294 9606 | 0579 2099 3522 5224 6608 8018 9496 |
| 1025 2495 4012 5165 6174 8422 9974 | 0728 2103 3604 5226 6612 8056 9762 |
| 1032 2620 4072 5247 6184 8553 | 1041 2149 3614 5283 6714 8122 |
| 1097 2684 4139 5423 6326 8605 | 1166 2165 3711 5546 6795 8225 |
| 1149 2988 4246 5460 6861 8668 | 1230 2222 3839 5858 6868 8274 |
| 1427 3048 4290 5462 6970 8841 | 1301 2227 3883 5888 7037 8335 |
| 1503 3262 4407 5601 7095 8873 | 1562 2296 4086 5921 7146 8527 |

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:31/03/24

| SWARNALAXMI SERIES Dr No:232 | DAY - LION SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.50000/- 728215 | 1st Prize Rs.50000/- 449445 |
| 2nd Prize Rs.7000/- 39939 | 2nd Prize Rs.7000/- 73168 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17659 28458 39566 41664 52894 | 16665 27580 38770 49937 51169 |
| 63618 74519 74806 96323 96561 | 51857 62167 73637 84791 95666 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0104 1017 2489 4631 5080 5553 5622 | 1378 1403 2182 3983 7167 7299 7701 |
| 5667 8602 8777 | 9211 9231 9891 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0112 0484 0594 1124 2028 4790 5447 | 1703 1728 2505 2867 4183 5121 5218 |
| 6770 7117 8917 | 5814 8231 8361 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1901 2901 4691 6273 7218 8365 | 0121 1320 2989 3987 5965 7727 8796 |
| 0067 2011 3253 4760 6311 7263 8621 | 0175 1357 3184 4089 6029 7816 8881 |
| 0193 2033 3289 4984 6328 7270 8639 | 0339 1481 3211 4151 6034 7859 8899 |
| 0289 2063 3437 4989 6373 7385 9042 | 0342 1512 3219 4170 6053 7896 8946 |
| 0336 2138 3452 5072 6606 7708 9081 | 0355 1662 3246 4316 6068 8039 9071 |
| 0516 2206 3485 5096 6609 7712 9086 | 0486 1785 3264 4330 6129 8113 9083 |
| 0626 2278 3705 5140 6612 7869 9099 | 0799 1842 3287 4757 6396 8235 9283 |
| 0646 2345 3895 5206 6624 7897 9380 | 0829 1897 3347 4765 6416 8274 9717 |
| 0707 2454 3961 5333 6755 7975 9389 | 0886 2057 3415 4800 6495 8301 9808 |
| 1075 2618 4035 5510 6795 7998 9416 | 1077 2250 3490 4873 6901 8375 9933 |
| 1264 2627 4153 5540 6806 8014 | 1099 2355 3539 4880 6926 8415 |
| 1420 2701 4240 5586 6811 8050 | 1162 2379 3581 5613 7011 8433 |
| 1544 2713 4477 5930 7120 8164 | 1226 2525 3675 5783 7136 8450 |
| 1591 2716 4607 6066 7159 8329 | 1229 2901 3687 5789 7347 8572 |
| 1617 2821 4645 6264 7192 8350 | 1270 2972 3979 5873 7707 8783 |

# అద్వానీకి భారతరత్న ప్రదానం

>> నరేంద్రమోడీ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తదితరులు అద్వాని నివాసానికి వెళ్లినవారిలో ఉన్నారు. మాజీ ప్రధానులు పివి నరసింహారావు,చరణ్‌సఆఇంగ్ సహా మరో ఇద్దరికి కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముభారత రత్న పురస్కారాలు అందచేసారు. శనివారం రాష్ట్రపతి భవన్‌లోజరిగిన ఈకార్యక్రమంలో ఈ అవార్డులప్రధానం జరిగింది. తెలంగాణముద్దుబిడ్డ మాజీ ప్రధాని పివి తరపున ఆయన కుమారుడు పివి ప్రభాకరరావు భారతరత్న పురస్కారం అందుకున్నారు. చరణ్‌సింగ్ తరపున ఆయన మనవడు జయంత్‌చౌదరి, కర్పూరీఠాకూర్ తరపున ఆయన కుమారుడు శ్రీరామ్‌నాథ్‌ఠాకూర్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ తరపున ఆయన కుమార్తె నిత్యారావు భారతరత్న పురస్కారాలు స్వీకరించారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ ప్రధాని మోడీ ఇతరప్రముఖులు అవార్డుగ్రహీతల కుటుంబసభ్యులు పురస్కారాల ప్రధానోత్సవంలో పాల్గొన్నారు.

14 ఏళ్లకే ఆర్ఎస్ఎస్‌లోకి ప్రవేశించిన అద్వాని 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీలో జన్మించారు. అక్కడే సెయింట్‌పాట్రిక్స్ హైస్కూలులో పాఠవాల విద్య చదివారు. 1941లో తన 14 ఏళ్ల వయసులో ఆర్ఎస్ఎస్‌లో చేరారు. 1947లో ఆర్ఎస్ఎస్ కరాచీ విభాగం కార్యదర్శిగా పనిచేసారు.పాక్‌లోని హైదరాబాద్‌లో ఉన్న డీజీ నేషనల్ కాలేజిలో న్యాయవిద్య పూర్తిచేసారు. దేశ విభజన తర్వాత ముంబయిలో స్థిరపడ్డారు. తొలుత రాజస్థాన్ సంఘ్‌ప్రచారక్‌గా పనిచేసారు. 1957లో ఢిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలుచేపట్టారు. 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో ఆ కౌన్సిల్ ఛైర్మన్‌గా గెలిచారు. 1970-72లో భారతీయ జనసంఘ్ ఢిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు.ఆర్గనైజర్‌పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేసారు. అయోధ్య రథయాత్రతోపాటు పలు యాత్రలుచేసి తనదైన ముద్రవేసారు. అద్వాని 1970లో ఢిల్లీనుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్‌నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977-80లో జనతాపార్టీప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆపార్టీ ప్రభుత్వంలో 1977-709 మధ్య కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రిగాపనిచేసారు. 1980లో జనతాపార్టీ ఓటమి పాలయిన అనంతరం రాజ్యసభలో కొంతకాలంపాటు ప్రతిపక్షనేతగా కూడా ఉన్నారు. 1980 ఏప్రిల్ ఆరున వాజ్‌పేయితో కలిసి భారతీయ జనతాపార్టీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్‌నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లోజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలుచేపట్టారు. 13రోజులకే ప్రభుత్వం కుప్పఎకూలింది. ఆ తర్వాత 1998 లో మిత్రపక్షాలతోకలిసి మళ్లీ బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానంనుంచి అద్వాని గెలిచారు. 2004 ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలవడంతో అద్వాని ప్రతిపక్ష నాయకుడిగా నియమితులయ్యారు. లోక్‌సభలో సుదీర్ఘకాలం ప్రతిపక్షనేతగా కొనసాగిన నాయకుడుగా నిలిచారు.

# త్వరలో కొత్త విద్యుత్ విధానం

>> విద్యుత్ ఉత్పత్తి కారణంగా ఒక్కో యూనిట్ రూ.2 నుంచి రూ.4 లోపు లభ్యమవుతుందన్నారు. అటువంటప్పుడు ఎక్కువ రేటు పెట్టి ఎన్టీపీసి విద్యుత్ కొంటే డిస్కంలు భారీగా నష్టపోతాయన్నారు. 25 ఏండ్ల పాటు ఉండే కొనుగోలు ఒప్పందంతో తెలంగాణ ప్రజలపై మోయలేనంత ఆర్థికభారం పడుతుందన్నారు. అందుకే ఎన్టీపిసి రెండో దశ విద్యుత్ ఒప్పందానికి రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందన్నారు. తక్కువ ధరకు రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేసే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవటం మేలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందన్నారు. భవిష్యత్తులోనూ ఖరీదైన థర్మల్ విద్యుత్ జోలికి వెళ్లకుండా పునరుత్పాదక విద్యుత్(సౌర విద్యుత్,జల విద్యుత్, పవన విద్యుత్,పంప్డ్ స్టోరేజీ విద్యుత్,బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్)తో నెరవర్చేలా కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఏడాదికేడాది పెరుగుతున్న విద్యుత్ అవసరాల దృష్ట్యా... అందుకు సరిపడే విద్యుత్ ఉత్పత్తి,కొనుగోళ్లపై కొత్త పాలసీ తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. రాబోయే ఏడేండ్లలో(2032 వరకు) అవసరమయ్యే భవిష్యత్తు విద్యుత్ అంచనాలతో కొత్త పాలసీని రూపకల్పనకు కసరత్తు చేస్తోందన్నారు. కొత్త విద్యుత్ విధాన ముసాయిదా బిల్లుపై విస్తృతంగా చర్చించాలని, వివిధ రంగాల నిపుణులు,ప్రజల అభిప్రాయాలను,సూచనలను తీసుకోనున్నామన్నారు. ఈ అంశంపై వివిధ ప్రాంతాల్లో బహిరంగ విచారణ కూడా నిర్వహిస్తామని, అభ్యంతరాలను,సలహాలను కూడా స్వీకరిస్తామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కొత్త విద్యుత్ విధాన ముసాయిదా బిల్లును అసెంబ్లీలో చర్చకు పెట్టి ఆమోదిస్తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్టంగా 15623 మెగావాట్ల విద్యుత్ పీక్ లోడ్ డిమాండ్ ఉందని, 2031-32 సంవత్సర నాటికి 27059 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటుందనేది విద్యుత్ సంస్థల అంచనా ఉందన్నారు. తక్కువ ధరలో విద్యుత్ ఉత్పత్తి చేయటం, పునరుత్పాదక విద్యుత్ తయారీ, సరఫరాను ప్రోత్సహించటం,తక్కువ ధరకు విద్యుత్ సరఫరా చేసే ప్రైవేటు కంపెనీలను ఆహ్వానించటం,ప్రభుత్వం ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యంతో విద్యుత్ ఉత్పత్తి,సరఫరా వ్యవస్థలను ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యాలతో కొత్త పాలసీని తయారు చేస్తున్నామన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తితో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని,రెండేళ్లలోనే ఈ ప్లాంట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. సౌర విద్యుత్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్రంలోని విద్యుత్ అవసరాలన్నీ సౌర విద్యుత్ ద్వారానే అందుకోవాలని, దీంతో మిగతా మార్గాల ద్వారా వచ్చే ఖరీదైన విద్యుత్ అవసరం తగ్గుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని 33/11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో సోలార్ ప్లాంట్లను నెలకొల్పేందుకు కొత్త పాలసీలో అత్యధిక ప్రాధాన్యమివ్వనున్నామన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**తేది: 01-04-24 సోమవారం,**
**శ్రీ శోభకృత్ నామ్ సంవత్సరం,**
**ఫాల్గుణమాసం, ఉత్తరాయనం,**
**శిశిరఋతువు, బహుళ పక్షం,**
సప్తమి రా.09:11, మూల రా. 11:11,
వ. ఉ. 07:02 - 08:39, 2) రా. 09:35 - 11:12
దు1. మ.12:44 - 01:33, 2. మ. 03:11-04:00
రాహుకాలం - ఉ . 7:30-9:00 వరకు
శుభసమయం ఉ.6:00-06:45.

## వార్తాఫలం

**మేషం**:సహోదర, సహోదరీ వర్గంతో చిన్నపాటి మాట పట్టింపులు ఏర్పడతాయి. ధన లాభం.

**వృషభ**:ఆర్థిక విషయాల్లో జాగ్రత్త. సంఘంలో మీ స్థాయి, పరపతి, పెరుగుతాయి.

**మిథునం**: అవిశ్రాంతంగా శ్రమించవలసి ఉంటుంది. రహస్య సమాచారం అందుతుంది.

**కర్కాటకం** : జీవిత భాగస్వామితో మాట్లాడినప్పుడు సంయమనం పాటించండి. వస్తు లాభం.

**సింహం**: సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించండి. ఆధ్యాత్మికత ఆకర్షిస్తుంది.

**కన్య**:మీరు ఎదురు చూస్తున్న అవకాశాలు కలిసి వస్తాయి. వీసా ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**తుల** : కీలక విషయాలు సానుకూల పరచుకునే విషయంలో ఓర్పును వహించండి.

**వృశ్చికం**: ఉష్ణ సంబంధితమైన ఇబ్బందులు ఏర్పడతాయి. సంఘంలో ఆదరణ కలిగి ఉంటారు.

**ధనుస్సు**: ఆశ్చర్యం కలిగించే ఓ రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. కార్య జయం.

**మకరం** : కార్యాలయంలో ఉన్నతాధికారులతో ముఖ్యమైన చర్చలు సాగిస్తారు.

**కుంభం**: ముఖ పరిచయస్తులు ఆర్థిక సహాయం అందిస్తారు. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

**మీనం** :ఎంత కష్టమైన పనినైనా అవలీలగా పూర్తి చేస్తారు. ఆత్మవిశ్వాసం అండగా నిలుస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రవాణా శాఖకు కాసుల పంట

## కొత్త ఫ్యాన్సీ నంబర్ల కోసం భారీగా బిడ్డింగ్

## పదిహేను రోజుల్లోనే రూ.7 కోట్లు దాటిన ఆదాయం

## మొదటి స్థానంలో హైదరాబాద్, మిగతా స్థానాల్లో రంగారెడ్డి, మేడ్చల్

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు కాసుల పంట కురిపిస్తున్నాయి. మార్చి నెలలో గడచిన పదిహేను రోజుల్లోనే ఆ శాఖ ఆదాయం రూ.7 కోట్లు దాటింది. రవాణా శాఖ అధికారుల సమాచారం ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు దాదాపు 10 వేల కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. వీటికి తెలంగాణ రవాణా శాఖ అధికారులు జిల్లాల వారీగా కొత్త కోడ్‌లను కేటాయిస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లపై టీఎస్‌కు బదులు టీజీగా మార్చాలన్న రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు కొత్త కోడ్ అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో గత నెలలో టీజీతో కొత్త రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. గత నెల మార్చి 15 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, వాహనాల రిజిస్ట్రేషన్ తొలి రోజునే ఫ్యాన్సీ నంబర్ల కోసం వాహనదారులు పోటీ పడ్డారు. దీంతో ఆర్టీఏ కార్యాలయాలకు రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. తొలి రోజే ఫ్యాన్సీ నంబర్ల కోసం రూ.1.26 కోట్ల ఆదాయం రాగా, ఫీజుల ద్వారా మరో రూ.1.25 కోట్ల ఆదాయం సమకూరింది. మొదటి రోజు ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో నిర్వహించిన బిడ్డింగ్‌లో టీజీ 09 0001 నెంబర్ కోసం ఓ వాహన యజమాని రూ.9,61,111 లక్షలు వెచ్చించిన సంగతి తెలిసిందే. టీజీ 09 0909 నంబర్ కోసం భవ్య సింధు ఇన్‌ఫ్రా సంస్థ రూ.2.30 లక్షలు ఖర్చు చేసింది. అలాగే, టీజీ 09 0005 నెంబర్ కోసం రూ.2.21 లక్షలు ఆదాయం వచ్చింది. టీజీ 09 0002 సంఖ్య కోసం రూ.1.22 లక్షలు ఆర్టీఏకు ఈ కొత్త రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం సమకూరింది. అంటే గత పదిహేను రోజుల్లో ఫ్యాన్సీ, లక్కీ, స్పెషల్ నంబర్ల కోసం నిర్వహించిన బిడ్డింగ్ ద్వారా ఆర్టీఏకు రూ.2.48 కోట్ల ఆదాయం సమకూరడం గమనార్హం.
అలాగే, ఫీజుల ద్వారా రూ.3.10 కోట్ల ఆదాయం సమకూరగా, మిగతా మార్గాల ద్వారా రూ.6.99 కోట్ల మేర ఆదాయం ఆర్టీఏకు సమకూరింది. మరోవైపు, ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్న వాహనదారులు మాత్రం పాత టీఎస్ కోడ్‌తోనే అధికారులు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. కొత్తగా వాహనాలు కొనుగోలు చేసిన వాహనదారులకు ఆర్టీకే అధికారులు టీజీ కోడన సిరీస్‌ను కేటాయిస్తున్నారు. కాగా, టీజీ కోడ్ అమలులోకి వచ్చిన గత 15 రోజుల నుంచి అత్యధిక ఆదాయం ఆరు కోడ్‌లు కేటాయించిన హైదరాబాద్, ఆ తరువాత రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ఆదిలాబాద్, కరీంనగర్, హన్మకొండ, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ ఆర్టీఏ కార్యాలయాల నుంచి వస్తోందని ఆర్టీఏ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ల సంఖ్య మరింతగా పెరిగి ఆదాయం సైతం భారీగా సమకూరే అవకాశం ఉందని రవాణా శాఖ అధికారులు భావిస్తున్నారు.

# అసోం సిఎస్‌గా తెలుగు ఐఎఎస్ రవి కోటా

## ఏరికోరి ఎంపిక చేసిన సిఎం హిమంతబిశ్వశర్మ


అసోం సిఎం హిమంతబిశ్వశర్మ


కొత్త సిఎస్ కోటా రవి

**గువాహతి, మార్చి 31:** అసోం రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా చిత్తశుద్ధి, నిజాయితీ పరుడుగా పేరొందిన ఐఎఎస్ అధికారి రవి కోటా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ రవి కోటాను ఎంపిక చేసుకున్నారు. ఆయన ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. మొట్టమొదటిసారిగా ఒక తెలుగు ఐఎఎస్ అధికారి అసోం ప్రభుత్వ కీలక పోస్టును చేపట్టారు. డాక్టర్ రవికోటా 1993 బ్యాచ్ అసోం మేఘాలయ కేడర్ ఐఎఎస్ అధికారి. అమెరికాలోని వాషింగ్టన్ డిసి భారత రాయబార కార్యాలయం నుంచి అతడిని రప్పించుకుని మరీ అసోం అత్యున్నత పాలనాపదవిలో నియమించారు. 30 సంవత్సరాల పాలనాపరమైన సేవల్లో అతని నిజాయితీ సమర్థవంతమైన ట్రాక్‌రికార్డు కోసం ముఖ్యమంత్రి ప్రత్యేకించి రవి కోటాను ఎంపిక చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కోటపాడు గ్రామానికి చెందిన రవి కోటా అంకిత భావం, నిజాయితీతో అందించిన సేవలకుగాను గోలాఘాట్ రత్న అవార్డును కూడా అందుకున్నారు. 1998 నుంచి 2000 వరకూ రవి అసోంలోని గోలాఘాట్ జిల్లాకు డిప్యూటీ కమిషనర్‌గా పని చేసారు. ఆ సమయంలోనే ఆయన అందించిన అత్యున్నత సేవ లకుగాను ఈ పురస్కారం లభించింది. ఇక డైనమిక్ ముఖ్య మంత్రిగా పేరొందిన అసోం సిఎం హిమంత బిశ్వశర్మ నేతృత్వంలో ఇప్పటికే పలు సాహసోపేతమైన నిర్ణయాలు అమలు అవుతు న్నాయి. 34.22 శాతం ముస్లిం మైనార్టీలున్న రాష్ట్రం అసోంలో బాల్యవివాహాలను ఆపేందుకు 1935 నాటి అసోం ముస్లిం వివాహాలు, విడాకుల నమోదుచట్టాన్ని రద్దు చేసారు. 740 ప్రభుత్వ ముస్లిం మదర్సాలను సాధారణ విద్యాపాఠశాలలుగాను, లక్ష ప్రభుత్వ ఉద్యోగాలకు మార్చాలని నిర్ణయించారు. నిష్పక్ష పాతంగాను, పారదర్శకమైన ఎంపిక ప్రక్రియ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో ముఖ్యమంత్రి కృషిని ఇపుడు అసోం ప్రజలు మెచ్చుకుంటున్నారు.
ఈశాన్యప్రాంత అవసరాల కోసం అసోం ప్రజలు ఇపుడు పొరుగుదేశాలైన భూటాన్, బంగ్లాదేశ్, నేపాల్, మైన్మార్, థాయిలాండ్, చైనాలలో మార్కెట్లను అన్వేషిస్తున్నారు. అసోం ఈశాన్య భారత్‌కు ముఖద్వారం లాంటిది. ఒకపక్క డైనమిక్ ముఖ్యమంత్రి హిమంత్‌బిశ్వశర్మ పాలనపగ్గాలు చేపట్టడం, మరోపక్క అత్యంత నిజాయితీ పరుడయిన ఐఎఎస్ అధికారి రవికోటా ప్రధాన కార్యదర్శిగా రావడంతో రాష్ట్రప్రజలు తమకు మరింత మెరుగైన సేవలు అందు తాయని, రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని ఆశపడుతున్నారు.

# భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు

## సెగలు పుట్టిస్తున్న భానుడు

## అన్ని జిల్లాల్లోనూ 40 నుండి 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ గరిష్ట ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయి. మొత్తం 33 జిల్లాల్లోనూ 40 డిగ్రీల నుండి 43 డిగ్రీలకు పైగా గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.
దీంతో రాష్ట్రం మొత్తం మీద అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ అయ్యింది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లోనూ భగ భగలు సెగలు పుట్టిస్తున్నాయి. ఉదయం నుండే భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. రాత్రి సమయాల్లో సైతం సాధారణం కంటే మించి ఉష్ణోగ్రతలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 43.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక హెచ్చరికలు జారీ చేసింది.
రాగల మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుండి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. రాత్రి ఉష్ణోగ్రతలు సైతం పెరిగే వీలుందని స్పష్టం చేసింది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వస్తాయని హెచ్చరించింది. కాగా తెలంగాణలో గడచిన 24 గంటల్లో జిల్లాల వారీగా నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

# ఆదివారం అర్ధరాత్రి నుంచి అమలులోకి పెరిగిన టోల్ ఫీజులు

## హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వసూలు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త :** తెలంగాణలో పెరిగిన టోల్ ఫీజులు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చాయి. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి నెం.65 లోని టోల్ గేట్ల వద్ద వాహనదారుల నుంచి వసూలు చేసే టోల్ రుసుమును రోడ్డు విస్తరణ కాంట్రాక్ట్ సంస్థ జీఎమ్మార్ పెంచింది. ఒక్కో వాహనంపై రెండు వైపులా కలిపి రూ.5 నుంచి 40 వరకు స్థానికులకు నెలవారీ పాస్‌ను రూ.330 నుంచి రూ.340కి పెంచింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంథోల్ మైసమ్మ దేవాలయం నుంచి ఏపీలోని కృష్ణా జిల్లా చిల్లకల్లు వరకు 181.5 కి.మీ.ల వరకు రెండు వరుసల రహదారిని రూ.2000 కోట్లతో 2012లో జీఎమ్మార్ సంస్థ ద్వారా నాలుగు లేన్లుగా విస్తరించారు. ఈ విస్తరణ పనులకు అయ్యే ఖర్చును రికవరీ చేసేందుకు గాను జీఎమ్మార్ చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, చిల్లకల్లు వద్ద ఒక్కొక్కటి చొప్పున 65 వ నంబరు జాతీయ రహదారిపై మూడు టోల్ ప్లాజాలను ఏర్పాటు చేసింది. 2012 నుంచి కాంట్రాక్టు సంస్థ వీటి ద్వారా టోల్ ఫీజు వసూలు చేయడం ప్రారంభించింది. ఎన్‌హెచ్‌ఏఐ నిర్దేశించిన నిబంధనల ప్రకారం వార్షిక సవరణల పేరుతో సంవత్సరానికి ఒకసారి మాత్రమే వసూలు చేసే టోల్ ఫీజు ధరలను పెంచడానికి వెసులుబాటు కల్పించింది. పెరిగిన టోల్ ధరలను సంబంధిత టోల్ ప్లాజాల వద్ద మార్చి 31 అర్ధరాత్రి 12 గంటల నుంచి అమలులోకి వచ్చాయి. ఈ ధరలు ఏడాది పాటు చెల్లుబాటు అవుతాయి.

# ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది!

## మీరట్‌లో ప్రధాని మోడీ



**మీరట్, మార్చి 31:** అవినీతికి వ్యతిరేకంగా తానుచేస్తున్న పోరాటంలో ఎన్నివిమర్శలు ఎదురయినా వెనక్కి తగ్గేదిలేదని, అవినీతినిర్మూలనకోసం తానుచేస్తున్న పోరాటం ఆగదనిప్రధాని నరేంద్రమోడీ అన్నారు. అవినీతిపై తాను సంపూర్ణశక్తివంతంగాపోరాటంచేస్తున్న సమయంలోనే వీరంతా ఇండియా కూటమిగా ఏర్పడ్డారని నన్ను భయపట్టాలని భావిస్తున్నారని, నాభారత్ నాకుటుంబం అని, అవినీతినుంచి దేశాన్ని రక్షించేందుకు నాపోరాటం ఆగదని, నిందితులకు ఇపుడు బెయిల్‌కూడా దొరకడం లేదని ప్రధానిమోడీ గుర్తుచేసారు. చాలా మంది అవినీతిపరులు కటకటాల వెనక ఉన్నారన్నారు. ఎంతటివారినైనాఉపేక్షించేదిలేదని, కఠిన చర్యలకు వెనకాడే ప్రసక్తేలేదని మోడీ పేర్కొన్నారు. రైతులను చిన్నచూపుచూసే ఇండియా కూటమి పార్టీలు చరణ్‌సింగ్ లాంటి నేతలకు గుర్తింపు ఇవ్వలేదన్నారు. గడచిన పదేళ్లలోట్రైలర్ మాత్రమే చూసారని, అసలు అభివృద్ధి ముందుందని ప్రధానిమోడీ అన్నారు. రానున్న ఐదేళ్లలో దేశాన్ని మరింతప్రగతిపథంలో నడిపించేందుకు బిజెపి రోడ్‌మ్యాప్ సిద్ధంచేసిందన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలోభాగంగా ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లోప్రధాని పర్యటించారు. ముచ్చటగా మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మీరట్ విప్లవాల గడ్డ అనివిప్లవకారులకు పుట్టినిల్లని అన్నారు. చౌదరిచరణ్‌సింగ్‌లాంటి ఎందరోనాయకులను దేశానికి అందించిన మహిమాన్వితమైననేల మీరట్ అని కొనియాడారు. పేదల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు బిజెపి కృషిచేస్తుందని, ఎన్నికల్లో కమలంగుర్తుకు ఓటువేసి అఖండ మెజార్టీతోగెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# బిజెపి ఎంపి అభ్యర్థి సీతారాంనాయక్‌పై కేసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 31:** మాజీ ఎంపీ మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అజ్మీరా సీతారాం నాయక్‌పై భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. శనివారం భద్రాచలం రామయ్య దర్శనానికి వచ్చిన ఆయన స్వామివారిని దర్శించుకుంటుండగా, ఆయన అనుచరులు ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ చేశారు. ఇది వైరల్ కావడంతో నిబంధనలకు విరుద్ధంగా మూల విరాట్‌ల ఫోటోస్ తియ్యడమే కాకుండా, సోషల్ మీడియాలో షేర్ చేసినందుకు రామాలయం ఈవీ రమాదేవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఫోటోస్ తియ్యడానికి కారకు లుగా భావించి పోలీసులు ఆదివారం సీతారాం నాయక్‌పై కేసు నమోదు చేశారు.

# నేడు ఢిల్లీకి సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## సిఇసి సమావేశంలో మిగిలిన 4 స్థానాలపై కసరత్తు, ఖరారు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ సిఇసి మెంబర్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్తారు. ఆదివారం సాయంత్రం జరుగాల్సిన సిఇసి సమావేశం ఇండియా అలెయన్స్ రాంలీలాలో చేపట్టిన బహిరంగసభ కారణంగా వాయిదా పడింది. దీనితో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన కూడా వాయిదా పడింది. సేవ్‌డెమెక్రసీ పేరుతో ఈ సభజరిగింది.తెలంగాణలో ఇంకా నాలుగు సీట్లలో పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన చేయాల్సి వుంది. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థుల ప్రకటన చేస్తే ఒక ఉత్కంఠతకు తెరపడే అవకాశం ఉంది.ఇప్పటికే 13 మంది అభ్యర్థులను మూడు విడుతల్లో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో ఇరత పార్టీలకు చెందిన వారిని తీసుకొచ్చి టికెట్లు ఇవ్వడం అంతర్గతంగా అసంతృప్తిని పెంచుతుంది. ఈక్రమంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బిఆర్ఎస్‌నుంచి వచ్చి కడియం కావ్యకు ఇస్తే ఎలా క్షేత్రస్థాయి కార్యకర్తలు స్పందిస్తారో అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కరీంనగర్ టికెట్ కోసం ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వెలిచాల రాజేందర్‌రావుకు దాదాపు ఖాయం అయిందని అంటుంటే మరోవైపు ప్రవీణ్‌రెడ్డి,చింతపండు నవీన్ పేర్లు కూడా అదే స్థాయిలో ప్రచారం జరుగుతోంది. ఖమ్మం టికెట్ కోసం ఆజిల్లా ముగ్గురు మంత్రులు నాలుగు స్తంబాల ఆట ఆడుతున్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట్లోంచి ఇద్దరు, తుమ్మల నాగేశ్వరరావు కొడుకు యుగేందర్, ఉప ముఖ్యమంత్రి భార్య కూడా మరో ఇద్దరు నాయకులు పోటీ పడుతున్నారు. హైదరాబాద్ సానియామీర్జాకు టికెట్ ఇస్తారని అంతా భావిస్తున్నారు.
ఏదిఏమైనా రేపు నాలుగు సీట్లపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఫ్లాష్ సర్వేలో కడియం కావ్యకు అత్యధిక మద్దతు లభించిందని కాంగ్రెస్‌శ్రేణులు చర్చించుకుంటున్నారు.

# మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఫలితాల హైటెన్షన్

## నువ్వా, నేనా, అన్నట్లు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు

## రేపు ఉపఎన్నిక ఓట్ల కౌంటింగ్, ఫలితాల వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 31:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. గెలుపుపై ఎవరిధీమాతో వారే ఉన్నా క్రాస్ ఓటింగ్ తమ కొంప ముంచుతుందేమోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మన్నె జీవన్‌రెడ్డి,బిఆర్ఎస్ అభ్యర్థిగా నవీన్ కుమార్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్‌గౌడ్ పోటీలో నిలిచారు. ఇద్దరు ఎంపీలు, 14 మంది ఎమ్మెల్యేలు,ముగ్గురు ఎమ్మెల్సీలు, 888 ఎంపీటీసీలు, పలువురు కౌన్సిలర్లు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా,. ఇద్దరు ఎంపిటీసీలు మినహా 1437 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ పోలింగ్‌లో ప్రాధాన్యత ప్రకారం ఓటు వేయాలి,తొలి ప్రాధాన్యత ఓట్లలో ఎవ్వరికి సగం కంటే ఎక్కువ ఓట్లు వస్తే వారు తొలి రౌండ్‌లో విజయం సాధిస్తారు. అయితే తొలి ప్రాధాన్యత ఓట్లు తమకు దక్కుతాయో లేదోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో 70శాతం వరకు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్‌కు చెందిన వారే ఉన్నారు. పోటీ లేకపోవటంతో నామినేషన్లు వేసిన కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కానీ ఈసారి కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన ఎమ్మెల్సీ ఎన్నికకు పోటీ తప్పలేదు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ ఆభ్యర్థిని బరిలో నిలిపింది.అసెంబ్లీ ఎన్నికలకు ముందే చాలా మంది జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు, కౌన్సిలర్లు కాంగ్రెస్ గూటికి చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో 12 మంది కాంగ్రెస్ వారే ఎమ్మెల్యేలుగా గెలిచారు. పలువురు బిజెపి,బిఆర్ఎస్ సహా ఇతర పార్టీలకు చెందిన కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో గత ఎమ్మెల్సీ ఎన్నికలతో పోలిస్తే పార్టీ బలాబలాలు మారాయి. ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు రాజకీయ భవిష్యత్,రాజకీయ అవసరాలు దృష్టిలో ఉంచుకొని అధికార పార్టీకి మద్దతు పలికినట్లుగా తెలుస్తోంది. 70శాతంగా ఉన్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల్లో ఎక్కువ మంది తమకు అనుకూలంగా ఉన్నారని కాంగ్రెస్ అభ్యర్థి భావిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో సమావేశంలో సందర్భంగా 200 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. అయితే బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపుపై ధీమాతో ఉన్నారు. ఎంత మంది ప్రజాప్రతినిధులు పార్టీ మారినా ఆధిక్యం మాత్రం తమకే దక్కుతుందన్న ధీమా బిఆర్ఎస్ నుంచి వ్యక్తం అవుతుంది. ఈ మేరకు ఎన్నికలకు ముందే బిఆర్ఎస్ తమ ప్రజాప్రతినిధులతో గోవాలో క్యాంపును నిర్వహించి సంఖ్యా బలాన్ని అంచనా వేసింది. మెజారిటీ తగ్గుతుందని భావించిన చోట పక్క శిబిరం నుంచి ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు తమదైన శైలిలో ప్రయత్నాలు చేశారు. ఓటర్ల సంఖ్యాబలం విషయంలో ఎవరి అంచనాలు ఎలా ఉన్నా క్రాస్ ఓటింగ్‌పైనే విజయావకాశాలు ఆధారపడి ఉంటాయని ఇరు పార్టీలు లెక్కలు వేసుకుంటున్నాయి. మార్చి 28న జరిగిన పోలింగ్‌లో రెండు పార్టీల భవితవ్యం ప్రస్తుతం బ్యాలెట్‌లో నిక్షిప్తమైంది. ఏప్రిల్ 2న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజీలో జరిగే లెక్కింపులో ఫలితాలు తేలనున్నాయి.

# ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

## నేడు పోలీసుల విచారణకు హాజరుకానున్న ఎస్ఐబి మాజీబాస్ ప్రభాకర్‌రావు?

## కొనసాగుతున్న భుజంగరావు, తిరుతపన్నల కస్టడీ విచారణ





భుజంగరావు, తిరుపతన్న

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సూత్రధారి గా వున్న ఎస్ఐబి మాజీ బాస్ డాక్టర్ టి. ప్రబాకర్ రావు సోమవారం నాడు పోలీసుల ఎదుట విచారణకు హాజరు కానున్నట్లు తెలిసింది. అమెరికాలో వున్న ఆయన ఏప్రిల్ ఒకటవ తేదీన హైదరాబాద్‌కు వస్తున్నట్లు ఈ కేసును విచారిస్తున్న పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. ప్రభాకర్‌రావుపై ఇప్పటికే లుకవుట్ నోటీసులు జారీ చేయడం తెలిసిందే. ఎస్ఐబిలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మార్చి నెల మొదటి వారంలో వెలుగు చూడడం విదితమే.
దీనిపై వెంటనే స్పందించిన సర్కారు ఫోన్ ట్యాపింగ్ విభాగం డిఎస్‌పిగా పనిచేసిన ప్రణీత్‌రావును సస్పెండ్ చేయడం, అనంతరం దీనిపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం, దీని తరువాత ప్రణీత్‌రావును అరెస్టు చేయడం వెంట వెంటనే జరిగిపోయాయి. దీని తరువాత అతన్ని విచారించగా వెలుగు చూసిన సమాచారం ఆధారంగా మొదట అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్నలను అరెస్టు చేయగా, వీరిచ్చిన వివ రాల ఆధారంగా హైదరా బాద్ సిటీ టా స్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధా కిషన్ రావును అరెస్టు చేయడం జరిగింది. కాగా ఇదే కేసులో మరికొందరు అధికారులను పోలీసులు విచారించి వారి నుంచి వాంగ్మూలం తీసుకుని సాక్షులుగా పరిగణించారు. దీంతో పాటు ఈ కేసులో మరిం త సమాచారం కోసం ప్రణీత్‌రావును వారం రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించిన పోలీసులు తాజాగా భుజంగరావు, తిరుపతన్నలను కస్టడీ విచారణ జరుపు తున్నారు. వీరిద్దరి కస్టడీ విచారణ ఆదివారం నాడు మూడవ రోజుకు చేరింది. మంగళవారంతో వీరి కస్టడీ ముగియనుంది. వీరి నుంచి ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి కీలక సమాచారం రాబట్టిన పోలీసులు ఇదే కేసులో టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధా కిషన్ రావు కస్టడీపై సోమ వారం నాడు కోర్టులో పిటిషన్ దాఖలు చేయ నున్నారు. ఇ దంతా ఇలా కొనసాగు తుండగా ఈ కేసులో అసలు సూత్రధారిగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు సోమవారం నాడు పోలీసుల ఎదుట విచారణకు హాజరు కానున్నట్లు తెలిసింది. ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ ఉదంతం వెలుగు చూసి, దీనిపై కేసు నమోదుకాగానే ప్రభాకర్ రావు అమెరికాకు వెళ్లిపోయారు.
తాను వైద్యం కోసం అ మెరికాకు వెళ్లానని, త్వరలోనే హైదరాబాద్‌కు వస్తానని, తన ఇంట్లో సోదాలు చేయడం ఏమిటనీ ప్రభాకర్ రావు అమెరికా నుంచి హైదరాబాద్‌లోని నిఘా విభాగం అధి కారికి ఒకరికి ఫోన్ చేయడం సంచలనం రేపింది.
అయితే ఈ ఫోన్‌ను రిసీవ్ చేసుకున్న నిఘా విభాగం అధికారి మీరు ఏమైనా చెప్పదలచుకుంటే మెయిల్ ద్వారా పం పండి, అంతకు మించి ఏమీ వద్దు అని సమాధానం ఇవ్వగానే ప్రభాకర్ రావు ఫోన్‌ను కట్ చేశారు. దీని తరువాత ప్రభాకర్ రావు పోలీసులకు అందుబాటులోకి రాలేదు. ఈ కేసులో అరెస్టయిన నలుగురు నిందితులతో పాటు అనుమానితులుగా వున్న వారంతా ఫోన్ ట్యాపింగ్ అంతా ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగిందని, ఇం దులో తమ ప్రమేయం ఏమీ లేదని చెప్పడంతో ప్రభాకర్ రావును విచారించేందుకు పశ్చిమ మండల పోలీసులు ఆతృతగా ఎదురు చూస్తుండగా తాను సోమవారం నా డు విచారణకు వస్తున్నట్లు ఆయన నుంచే సమాచారం రావడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. ప్రభాకర్ రావు విచారణకు వస్తున్నట్లు సమాచారం అందిన విషయమై పోలీసులు ఎలాంటి వివరణ ఇవ్వడం లేదు. ఒకవేళ ఆయన విచారణకు రాకున్నా హైదరాబాద్‌కు వస్తే విచారణ నిమిత్తం నోటీసు ఇచ్చేందుకు పోలీసులు సిద్ధమవుతు న్నారు. ఒకవేళ ఈ కేసులో ప్రభాకర్ రావు విచారణకు వస్తే కొన్ని గంటల పాటు ఆయనను విచారించి ఆ తరువాత అరెస్టు చేసే అవకాశాలున్నాయని తెలిసింది.

# మంచి పాలన అందించే శక్తినివ్వమని వేడుకున్నా

## హిమాచల్‌ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్‌సింగ్



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మంచి పాలన అందించే శక్తిని ప్రసాదించమని స్వామివారిని వేడుకున్నట్లు హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుక్కు తెలిపారు. స్వామివారి దయతో మా రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు.ఆదివారం ఉదయం సుక్కు కుటుంబంంతో కలసి తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయం లోనికి చేరుకున్న సుక్కు దంపతులుతొలుత ధ్వజస్తం భానికి మొక్కారు. అనంతరం స్వామి వారి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

వార్త

చెడును సహించి ఊరుకుంటే
అది మొత్తం వ్యవస్థనే విషపూరితం చేస్తుంది.

-నెహ్రూ

# ఎన్నికల్లో 'అనర్హత' గుబులు!

ఎన్నికల్లో పోటీచేసి ఆతర్వాత పదవుల కోసం వెంపర్లాడటం నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఔత్సాహికులకు వెన్నతో పెట్టిన విద్యగా మారుతోంది. అయితే ఎన్నికల సంఘం నియమనిబంధనలు పూర్తిగా తెలుసుకోని వారు, తెలిసినా ఏం జరుగుతుందిలే?అన్న నిర్లక్ష్యభావంతో ఉన్నవారు కూడా అధికంగానే ఉన్నారు.సరిగ్గా అలాంటి వారికోసమే ఇప్పుడు ఎన్నికల సంఘం కఠిన నిబంధనలు అమలుచేస్తుండటంతో ఇప్పుడు వారికిదిక్కుతోచని పరిస్థితి ఎదురవుతోంది. ఎన్నికల్లో గెలిచినా గెలవకపోయినా నామినేషన్ చెల్లుబాటు అయితే ఎన్నికలు పూర్తయిన తర్వాత మూడు నెలల్లోపు మొత్తం ఖర్చుల వివరాలు అందచేయాల్సి ఉంటుంది.ప్రజాప్రాతినిధ్య చట్టంపరిధిలో ఈనిబంధనలు కచ్చితంగాఅమలవుతాయి.నేరుగా ఎన్నికల సంఘానికి కాకుండా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ద్వారా దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకుంటే ఆర్వో ఇచ్చిన నివేదికలను అనుసరించి ఎన్నికల సంఘం భవి ష్యత్తుల్లో ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలులేకుండా అన ర్హత వేటువేసే ప్రమాదంకూడాఉంది. ఇప్పుడు లోక్‌సభ, కొన్ని శాసనసభల ఎన్నికల ప్రక్రియలోభాగంగా మొత్తం 1069 మందికిపైగా అభ్యర్థులపై కేంద్రఎన్నికల సంఘం అనర్హత వేటు వేసింది.వీరిలో తెలుగురాష్ట్రాల నుంచికూడా కొందరు ఘనులున్నారు.ఎన్నికల్లో ధరావతు మొత్తం నుంచి ప్రక్రియ పూర్తయ్యేంతవరకూ మొత్తం ఎంత ఖర్చుపెట్టామన్న వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ఉంటుంది. 2021నుంచి 2024 ఆగస్టు సెప్టెంబరు వరకూ కూడా వీరిపై అనర్హత వేటుపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ నియోజక వర్గాల నుంచి 51మంది ఉంటే తెలంగాణ రాష్ట్రంనుంచి 107 మందివరకూ ఉన్నారు. వీరిలో 72మంది నిజామాబాద్ లోక్‌సభ స్థానంనుంచి పోటీచేసినవారే ఉండటం గమనార్హం. 2019లోక్‌సభ, అసెంబ్లీతోపాటు 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలుసహా వివిధఎన్నికల్లో పోటీ చేసినవారున్నారు. ఎన్నికలసంఘం నోటిఫైచేసిన తేదీ నుంచి వీరిపై అనర్హతవేటు అమలుకు వస్తుంది. అత్యధికంగా బీహార్ నుంచి237మంది అభ్యర్థులున్నారు. ఆతర్వాతఉత్తరప్రదేశ్‌లో ఇలా వేటుపడిన అభ్యర్థులు 121 మందికిపైగా ఉన్నారు.ఛత్తీస్‌ఘర్, తర్వాత తెలంగాణ, హర్యానా 55మంది అభ్యర్థులపై ఖర్చులు నివేదించని కారణంగా ఈ అనర్హత వేటు పడింది. ఎన్నికల్లో పోటీచేసి ఎమ్మెల్యే అయిపోవాలన్న ఉత్సాహంతో కొందరైతే కొందరు తమ ప్రాంత సమస్యలు పరిష్కరించని కారణంగా ప్రధాన పార్టీల అభ్య ర్థులను ఓడించాలన్న లక్ష్యంతో పోటీచేసేవారు మరికొంద రుంటారు. ఇదే విధంగా నిజామా బాద్‌లో పసుపుబోర్డు సాధించాలన్నలక్ష్యంతో ఉన్నరైతులే అత్యధికసంఖ్యలో లోక్‌సభకు నామినేషన్లు వేసారు. ఎలాగూ మేం నెగ్గలేదు కదా అని వారులెక్కలు ఇంకెందుకు చెప్పాలని, ప్రచారంలో మేం చేసిన ఖర్చేమీ లేదన్న భావనతో కొందరు ఈ వ్యయ నివేదికలు అందించడం మానేసారు.అనేక పర్యాయాలు హెచ్చరికలు చేసినా మనకెందు కుంటాయిలే అని భావించారు ఇక్కడి రైతు నాయకులు. అయితే మళ్లీవారికి పోటీచేసే ఉద్దేశ్యం లేకపోయినా ఎన్నికల సంఘంమాత్రం వారిపై అనర్హత వేటు వేసింది. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్10(ఎ) ప్రకారం ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లోగా ఖర్చువివరాలు విధిగా ప్రతి అభ్యర్థికూడా అందచేయాల్సి ఉంటుంది.గెలుపు ఓటములతో నిమిత్తంలేకుండా చెల్లుబాటై పోలింగ్‌లో పాల్గొన్న ప్రతి అభ్యర్థి కూడా ఈ వివరాలు విధిగా అందచేయాల్సి ఉంటుంది.ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత మూడు నెలల్లోపు వివరాలు ఇవ్వకపోతే కచ్చితంగా అనర్హతవేటు ఎదుర్కొనక తప్పదు. చట్టంలో ఈఅంశాన్ని స్పష్టంగా నిర్దేశించారు. లోక్‌సభకు పోటీచేసే అభ్యర్థి రూ. 95లక్షలు,అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థి రూ. 40 లక్షలకుమించి ఖర్చు చేయకూడదు. అలాచేస్తే ఆ వివరాలను కూడా ఎప్పటికప్పుడు నివేదించాలి. ఈలోపు ఎలాంటి ప్రచారప్రకటనలు ఇచ్చినా ఆఖర్చు కూడాఅభ్యర్థి ఖాతాలోకే వెళ్లిపోతుంది. అభ్యర్థులు సహజంగానే తప్పుడు లెక్కలు చూపిస్తారని ప్రత్యేకించి చెప్పుకోవాల్సిన పనిలేదు. ఇప్పుడు లోక్‌సభ అభ్యర్థికే 40 కోట్లు ఖర్చుకు పైమాటేనని వినిపిస్తోంది. అలాగే అసెంబ్లీ అభ్యర్థి అయితే కొన్నిచోట్ల 15కోట్లకైనా వెనుకాడటంలేదన్నది ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో వినిపిస్తున్నమాట. అయితే అభ్యర్థులుకూడా తెలివిమీరిపోయారు. లోక్‌సభకు 80 లక్షలలోపు, అసెంబ్లీకి 35లక్షలే ఖర్చుపెట్టామన్న లెక్కలు చూపించేస్తుంటారు.కేసులు నమోదు చేస్తే డబ్బులు పంచే వాళ్లపైనే చేస్తారు. కానీ అభ్యర్థులు తప్పించుకుంటారు. ఈ నేరం కింద ఏడాదికిపైగా జైలు శిక్ష పడే వీలున్నా అభ్య ర్థులు మాత్రం ఖర్చుల పరంగా ఎన్నికల సంఘం కళ్లు గప్పేస్తున్నారన్నది నిర్వివాదాంశం.దక్షిణాది రాష్ట్రాల్లో ఈపాత్ర కొంత తక్కువే ఉన్నప్పటికీ ఉత్తరాది రాష్ట్రాల్లో అయితే ఖర్చు లెక్కలకంటే కండబలం ఎక్కువ కనిపిస్తుంది.నేరచరిత్ర ఉన్న అభ్యర్థులే ఎక్కువ కనిపి స్తుంటారు. వీరినుంచి లెక్కలునివేదికలు తీసుకోవడం అంటే ఎన్నికల సిబ్బందికూడా వెనుకంజ వేయాల్సిందే. ఎదురుపడి లెక్కలు అడిగే సాహసం కూడా ఎవ్వరూ చేయరు. అలాంటి ఎన్నికల ప్రజాస్వామ్య వ్యవస్థ అక్కడ నడుస్తుంటుంది. కనీసం ఇప్పటినుంచి అయినా ఎన్నికలకు నియమితులైన అధికారులు ప్రతిసూక్ష్మస్థాయి అంశాన్ని పరిశీలించి ఖర్చుల పరంగా అభ్యర్థులను జవాబుదారి చేయకపోతే భవిష్యత్తులో మరింతగా ఎన్నికల్లో అభ్య ర్థులు అవ కతవకలకు పాల్పడే ప్రమాదం ఉంటుంది. మొత్తంగా చూస్తే ఎన్నికల సంఘం వేసిన అనర్హతవేటు ఇప్పుడు అభ్యర్థుల కళ్లుతెరిపిస్తుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.



సెక్కర్

ధనం నుండి మిత్రులను సంపాదించడం సులభం. అది లేకుండా మిత్రులను కలిగి ఉండటం గొప్పతనం



బర్ట్రండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### విస్తరిస్తున్న మాదక ద్రవ్యాలు

ఒకప్పుడు పాశ్చాత్య దేశాలకు మాత్రమే పరిమితమైన మాదకద్రవ్యాల విషసంస్కృతి ఇప్పుడు భారతదేశంలోనూ వేళ్లూనుకుని నలుమూలలకు విస్తరిస్తుండడం బాధాకరం. ప్రతిరోజూ దేశంలో ఏదో ఒక మూల ఎవరో ఒకరు మాదకద్రవ్యాలకు బలయ్యారని, భారీ ఎత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారని పత్రికల్లో వార్తలు రావడం సర్వసాధారణమైపోయింది. లక్షల కోట్ల విలువైన 25వేల కిలోల మాదకద్రవ్యాలు విశాఖపోర్టుకు దిగుమతి అయ్యాయన్న వార్త ఈ విష సంస్కృతి తెలుగు రాష్ట్రాల్లోనూ వ్యాపించిందన్న సత్యాన్ని రుజువు చేస్తోంది. ఒకప్పుడు రహస్య ప్రదేశాల్లో గుట్టుగా సాగిన మత్తుమందుల విక్రయం ఇప్పుడు విచ్చలవిడిగా బహిరంగంగానే జరుగుతోంది అన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### నీటిని పొదుపుగా వాడుకోవాలి

వేసవికాలం సమీపిస్తున్న వేళ ఇప్పటికే ఎండలు తీవ్రమైనవి. ఇంకా ఏప్రిల్, మే నెలలో ఎండలు విపరీతంగా ఉండవచ్చు అని వాతావరణశాఖ తెలుపుతుంది. ఈ సంవత్సరం వర్షపాతం తక్కువ ఉండటంతో భూగర్భజలాలు సంపూర్ణంగా నిండలేదు. నేడు బోరుబావులు ఎండిపోతున్నాయి. వివిధ రాష్ట్రప్రభుత్వాలు నీటి సమస్య ఎదుర్కొంటున్నాయి. పట్టణ గ్రామ ప్రాంతాలలో సైతం ట్యాంకర్ల ద్వారా నీళ్లు తెప్పించుకుంటున్నారు. పశుపక్షాదులుసైతం తాగునీరుకై ఇబ్బందులు పడుతున్నాయి.వ్యవసాయానికి అయితే మొత్తానికే నీళ్లు అందడం లేదు. వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలి.

- మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

### కమ్ముకుంటున్న యుద్ధమేఘాలు

చైనా తైవాన్ దేశాలపైన యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. మరోవైపు చైనా తన పక్క దేశంపైన ఆధిపత్యం వహించాలి అని చూస్తున్నది. అందువల్ల సెమి కండక్టర్ చిప్ సప్లై చైన్ దెబ్బతింటుంది. అంత మాత్రమే కాదు అరుణాచల్‌ప్రదేశ్ లాంటి తూర్పు సరిహద్దుల్లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంటుంది. ఇదిభారత్‌కి భౌగోళికంగా ఇబ్బందికరంకూడా.ప్రపంచంలోని నాణ్యమైనచిప్‌లలో90శాతం తైవాన్ దేశం నుండి మాత్రమే వస్తాయి.

-భారత అవినాష్, జనగామ

### మృత్యువాత పడుతున్న కూలీలు

ప్రస్తుత కాలంలో వరినాట్లు, మిరపతోటలు వివిధ పంటలకు సంబంధించిన వ్యవసాయ పనులకు సమయం ఆసన్నమైంది. ఈ కాలంలో రెక్కాడితే కానీ డొక్కాడని జీవితాలను గడుపుతూ నిరుపేద ప్రజలు తమగ్రామాల్లోని వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. బతుకుదెరువు కోసం ఎక్కువ కూలీ డబ్బులకు ఆశపడి తమ చుట్టుపక్కల గ్రామాలకు ఆటోలు,టాటా ఏసిలు, టాటా మ్యాజిక్ మొదలైన వాహనాలలో కూలీపనుల నిమిత్తం వెళ్తున్నారు. కొన్నిసార్లు మండలాలను సైతం దాటి 50 లేదా 60 కిలోమీటర్ల దూరంలో ఉన్నగ్రామాలకు కూలీ కోసం వెళ్తున్నారు. ఈ తరుణంలో వాళ్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలలో లెక్కకుమించి మందితో పలుప్రధాన రహదారుల వెంట ప్రయాణం చేస్తున్నారు. రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఆర్థిక అంతరాలు

కొంతమంది ప్రపంచ స్థాయి ఆర్థికవేత్తల అభిప్రాయం ప్రకారం భారత్‌లో నేడు ఆర్థిక అంతరాలు బ్రిటిష్ వారి పాలనలో కన్నా ఘోరంగా ఉన్నాయి. గణాంకాల ఆధారంగా వారు చెప్పిన విషయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో సంపద సృష్టి బాగానే జరుగుతున్నా, అతికొద్దిమంది చేతిలోనే కేంద్రీకృతమవుతుంది. దేశసంపదలో 44శాతం ఒక్కశాతం ధనికుల చేతిలో ఉంది. ఆ ఒక్క శాతంమంది జాతీయ ఆదాయంలో 22 శాతం మేరకు పొందుతున్నారు. యాభైశాతం ప్రజలు జాతీయ ఆదాయంలో 15 శాతానికి మించి పొందలేకపోతున్నారు. అంటే జాతీయ ఆదాయంఎంత పెరిగినా జనాభాలో సగం మందికి దక్కేది అందులో 15 పైసల వాటానే. ఇలా అసమానతలు పెరగడానికి ఇప్పటి ప్రభుత్వ విధానాలే కారణం.

–డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం జిల్లా

### కాల్పుల విరమణ ఆగేటట్లు లేదు

ఇజ్రాయెల్ చేస్తున్న దాడిలో ఎంతో మంది బలైపోతున్న, గాజ స్మశాన వాటికను తలపిస్తున్న హమాస్ అంతమే మా లక్ష్యం అనే ధోరణిలో ఇజ్రాయెల్ ఉంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కాల్పుల విరమణకు మొజాంబిక్ తీర్మానం చేయగా చాలా అరబిక్‌దేశాలు హర్షం వ్యక్తంచేశాయి.ఇందులో ఐదుశాశ్వత సభ్య దేశాలు.మిగిలినవి తాత్కాలిక సభ్యదేశాలు. ఈ తీర్మానానికి 14దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. అమెరికా ఓటు వేయక, మిన్నకుండిపోయింది. దానితో తీర్మానం నెగ్గింది.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మితిమీరుతున్న ఊసరవెల్లి వలస రాజకీయాలు

***దేశవ్యాప్తంగా జరుగుతున్న అవకాశవాదం అధికార దాహం ఫిరాయింపులకి వలసలకి తెలంగాణలోని పార్టీలు కూడా అతీతం కాకపోవటం శోచనీయం. పార్టీలు కూడా జెండాలు మోసినోళ్లకి కాకుండా జెండాలు కండువాలు మార్చినవాళ్లకి అవకాశాలు ఇస్తున్నంతకాలం ఫిరాయింపులు జరుగుతూనేఉంటాయి.పార్టీలు ఫిరాయించిన వారిపై స్పీకర్లు చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలి అట్లాంటి నాయకులను ప్రజలు కూడా ప్రోత్సహించకుండా ఉంటే కొంతమేరకు ఫిరాయిపులను నిరోధించవచ్చు. ఫిరాయింపులు, వలసలు ప్రజాస్వామ్యాన్ని దాని స్ఫూర్తిని దెబ్బ తీస్తాయనడంలో సందేహంలేదు.పార్టీలు నాయకులు సిద్ధాంతాల ప్రాతిపదికన కాకుండా అవకాశాలు అధికార ప్రాతిపదికన పనిచేసినంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి.***



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఈ దశాబ్దకాలం లో రాజకీయ నాయకులు ఒక పార్టీ నుండి మరొక పార్టీలోకి ఫిరాయిస్తుంటే తెలంగాణ రాష్ట్రం కూడా అవకాశవాద అధికార దాహ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ మూడు ప్రధాన రాజకీయ పార్టీలు వలసలను ప్రోత్సహిస్తున్నట్లుగానే కనిపిస్తుంది. నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి అధికార దాహంతో అవకాశాలను వెతుక్కుంటూ ప్రతి ఎన్నికలకూ పార్టీలు మారుతూ ఊసరవెల్లులను తలపిస్తున్నారు. పొద్దున ఒక పార్టీలో ఉంటూ సాయంత్రం మరొక పార్టీలో చేరి ఆయారామ్ గయారాంల సంస్కృతి ఉద్యమాల ద్వారా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రానికి కూడా ప్రాకటం రాజకీయాలలో దిగజారిపోతున్న విలువలకి తార్కాణంగా కనిపిస్తుంది. ఒకపార్టీలో ఉన్న నాయకుడికి మరొక పార్టీ ఎంపి లేదా ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడం మరొకవైపు ఏ పార్టీ టికెట్ ఇస్తే నాయకులు ఆ పార్టీలోకి మారటంతో పార్టీలు డ్రామా కంపెనీలుగా నాయకులు డ్రామా నటులుగా మారిపోయినట్లుగా కనిపిస్తుంది.తెలంగాణ లాంటి కొత్త రాష్ట్రంలో ఒక దశాబ్దాపు బిఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కెసిఆర్ ఇతర పార్టీ నుండి పెద్దఎత్తున వలసలను ప్రోత్సహించారనే చెప్పాలి. 2014 నుండి 2023 వరకు ప్రతిపక్ష పార్టీలకు చెందిన 41 మంది శాసన సభ్యులు, ముగ్గురు లోక్‌సభ సభ్యులు బిఆర్ఎస్ పార్టీలోకి ఫిరాయించారు.అంతే కాదు రెండుపర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్‌పార్టీ బిఆర్ఎస్‌లో విలీనమైందంటే అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ ఫిరాయింపులను ఏస్థాయిలో ప్రోత్సహించారో అర్థమవుతుంది. 2014లో కాంగ్రెస్ టిడిపి బీఎస్పీ సిపిఐ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 23 మంది శాసన సభ్యులు ఇద్దరు ఇండిపెండెంట్ శాసనసభ్యులు బిఆర్ఎస్‌లో చేరిపోతే2018లో గెలిచిన కాంగ్రెస్‌కి చెందిన 12 మంది శాసనసభ్యులు ఇద్దరు టిడిపి కిడ్స్‌చెందిన మరొక ఇద్దరు ఇండిపెండెంట్ శాసనసభ్యులు కూడా బిఆర్ఎస్‌లోకి ఫిరాయించినారు.2014 శాసనసభ ఎన్నికలలో ఒక లోక్‌సభ స్థానంతో పాటు 15 శాసనసభ స్థానాలలో గెలిచి 14.7శాతం ఓట్లను సాధించిన టిడిపి వలసల ప్రభావం వలన తెలంగాణలో తన ఉనికినే కోల్పోయిందనే చెప్పాలి. అలాగే 2018 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 19 శాసనసభ స్థానాలలో గెలుపొందితే 12 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన కాంగ్రెస్ పార్టీ ఏకంగా శాసనసభలో ప్రతిపక్షపార్టీ హోదాని మల్లు భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకుడిహోదాని కూడా కోల్పోవాల్సి వచ్చింది. కేసీఆర్ అధికారంలో ఉన్న కాలంలో వలసలు ప్రోత్సహించడమే కాదు పార్టీ ఫిరాయించిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌కి, సబితా ఇంద్రారెడ్డికి మంత్రి పదవులను కట్టబెట్టిన ఉదంతాలను చూసాం. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న ఆ పదిసంవత్సరాలలో అన్ని రాజకీయ ప్రజాస్వామిక విలువలకు తిలోదకాలు ఇచ్చిపార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారనేది వాస్తవం.2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు వివిధపార్టీలు మారిన 21మంది నాయకులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తర్వాత కూడా నాయకులు పార్టీ ఫిరాయింపుల పరంపరం కొనసాగుతుందనే చెప్పాలి. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ నుండి స్థానిక సంస్థలప్రజా



ప్రతినిధులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిపోయి తమ పదవులను కాపాడుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఉన్న తొమ్మిది మంది లోక్‌సభ సభ్యులలో లోక్‌సభ సభ్యులు ఐదుగురు పార్టీ మారితే కాంగ్రెస్ పార్టీలోకి ముగ్గురు బిజెపి పార్టీలోకి ఇద్దరు లోక్‌సభ సభ్యులు చేరిపోయినారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అడ్డుపడకపోతే ఇప్పటికేఅనేక మంది బిఆర్ఎస్ శాసనసభ్యులు కూడా అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయే వారే. కెసిఆర్‌లాగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించమని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ ద్వారా సంక్రమించిన పదవులకి రాజీనామా చేయకుండా పార్టీ మారే నాయకులను రాళ్లతో కొట్టమని చెప్పిన ముఖ్యమంత్రి తన మాటలకు తాను వ్యతిరేకంగా వ్యవహరిస్తూ బిఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్‌ని రాజీనామా చేయించకుండా పార్టీలో చేర్చుకొని సికింద్రాబాద్ లోక్‌సభఅభ్యర్థిగా కాంగ్రెస్‌పార్టీ నుంచి నిలబెట్టడం, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించకుండా కడియం శ్రీహరిని కాంగ్రెస్‌పార్టీలోకి చేర్చుకుంటూ ఇప్పటికే వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా బిఆర్ఎస్ నుండి ప్రకటించబడిన కడియం కావ్యని కూడా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని వరంగల్ లోక్‌సభ స్థానం నుండి అభ్యర్థిగా ప్రకటించడం బిఆర్ఎస్ పార్టీలో నెంబర్ 2గా ఉన్న కేశవరావుని రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయించకుండా కేశవరావు కూతురైన గద్వాల విజయలక్ష్మిని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవికి రాజీనామా చేయించకుండా కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడం చూస్తుంటే రేవంత్ రెడ్డికూడాకెసిఆర్ బాటలోనే ఫిరాయింపులను ప్రోత్సహించబోతున్నారా అనే అనుమానాలు కలగక మానదు. ఇప్పటికే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి చెందిన అనేకమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీకి టచ్‌లోకి వెళుతున్నట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో గతంలో మాదిరిగానే బిఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీలో విలీనం అవబోతోందా అనే గుసగుసలు రాజకీయ వర్గాలలో వినబడుతున్నాయి.18వ లోక్‌సభ ఎన్నికలలో 12నుండి 14లోక్‌సభ స్థానాలలో గెలవాలనికాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. కాంగ్రెస్ పార్టీ తన లక్ష్యాన్ని చేరుకోవాలంటే బిఆర్ఎస్ బలంగా ఉన్న లోక్‌సభ స్థానాలపై అదే విధంగా బిజెపి గెలవాలని ఆశిస్తున్న లోక్‌సభ స్థానాలపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టి ఆ లోక్‌సభ స్థానాల పరిధిలో వలసలను ప్రోత్సహిస్తుంది. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్ల, మెదక్ లోక్‌సభస్థానాలలో కాంగ్రెస్ వలసలను ప్రోత్సహించడానికి కారణం బిఆర్ఎస్‌ని ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా గెలవకుండా చేయటంతోపాటు బిజెపిగెలిచే లోక్‌సభ స్థానాల సంఖ్యను తగ్గించటమే కాంగ్రెస్ పార్టీ రాజకీయ ఎత్తుగడ వ్యూహంగా కనిపిస్తుంది. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాలను పరిగణలోకి తీసుకుంటే ఈనాలుగు లోక్‌సభ స్థానాలలో బిఆర్ఎస్ బలంగా ఉంది. అలాగే కనీసం రెండు లోక్‌సభ స్థానాలను బిజెపి గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ నాలుగు లోక్‌సభ స్థానాలలో కూడా కాంగ్రెస్ గెలిస్తే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకున్న 12 నుండి 14 లోక్‌భ స్థానాలలో గెలుపుసాధ్యమయ్యే అవకాశం లేకపోలేదు. వలసలను ప్రోత్సహించడం ద్వారా సికింద్రాబాద్‌లో దానం నాగేందర్ చేవెళ్లలో రంజిత్ రెడ్డి లాంటి బలమైన నాయకులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నిలబెట్టిందనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ వ్యూహం విజయవంతం అయితే అటు బిఆర్ఎస్‌ని ఇటు బిజెపిని దెబ్బతీయొచ్చని కాంగ్రెస్ పార్టీభావిస్తుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న అవకాశవాదం అధికార దాహం ఫిరాయింపులకి వలసలకి తెలంగాణలోని పార్టీలు కూడా అతీతం కాకపోవటం శోచనీయం. పార్టీలు కూడా జెండాలు మోసినోళ్లకి కాకుండా జెండాలు కండువాలు మార్చిన వాళ్లకి అవకాశాలు ఇస్తున్నంత కాలం ఫిరాయింపులు జరుగుతూనే ఉంటాయి. పార్టీలు ఫిరాయించిన వారిపై స్పీకర్లు చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలి అట్లాంటి నాయకులను ప్రజలు కూడా ప్రోత్సహించకుండా ఉంటే కొంతమేరకు ఫిరాయిపులను నిరోధించవచ్చు. ఫిరాయింపులు, వలసలు ప్రజాస్వామ్యాన్ని దాని స్ఫూర్తిని దెబ్బతీస్తాయి అనడంలో సందేహం లేదు. పార్టీలు నాయకులు సిద్ధాంతాల ప్రాతిపదికన కాకుండా అవకాశాలు అధికార ప్రాతిపదికన పనిచేసినంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి. •

# జనాభాలో పెద్ద నగరాలు మనవే

ఐ.ప్రసాదరావు

ప్రపంచ జనాభా పరంగా 2100 సంవత్సరం నాటికి టాప్‌టెన్ నగరాల్లో మనదేశానికి చెందిన మూడు నగరాలు మొదటి, ద్వితీయ, ఐదోవ స్థానంలో నిలుస్తాయని 'ది యునైటెడ్ నేషన్స్ వరల్డ్ అర్బనైజేషన్ ప్రాస్పెక్ట్స్ (డబ్ల్యు.యు.పి) తెలిపింది. 2100 నాటికి 4.24కోట్ల జనాభాతో 'ముంబై' మొదటి స్థానంలో ఉంటుంది అని ద్వితీయ స్థానంలో 3.62 కోట్ల మంది జనాభాతో న్యూఢిల్లీ ఐదవ స్థానంలో 3.3 కోట్ల జనాభాతో కోల్‌కతా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా 'ది నేషనల్ సెంటర్ ఫర్ అట్మాస్పియరిక్ రీసెర్చ్' కూడా ప్రస్తుత అర్బనైజేషన్ జనాభా నిష్పత్తి ప్రకారం పెరుగుతున్న మౌలిక సదుపాయాలు, వాతావరణ మార్పులు, జాతీయ జనన, మరణాలు, వివిధ ట్రెండ్స్ ప్రకారం సర్వే జరిపి రాబోయే 2100 సంవత్సరం నాటికిపై మూడు నగరాలు పైన పేర్కొన్న స్థానాల్లో కొనసాగుతాయి అని పేర్కొంది. డబ్ల్యూయుపి, యన్‌సిఏఆర్ సంయుక్తంగా మరికొన్ని దేశాల్లో కొన్ని నగరాల జనాభా ఈవిధంగా ఉంటాయి అని తెలిపారు. అర్బన్ రూరల్ సంబంధాలు, మహిళల ఫెర్టిలిటీ, మైగ్రేషన్, విద్యాస్థాయి వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని వివిధ నగరాల్లో పెరిగే జనాభాను అంచనా వేశారు. నాటికి మన పొరుగుదేశమైన బంగ్లాదేశ్ రాజధాని ఢాకా 3.52 కోట్ల జనాభాతో తృతీయ స్థానంలో, కాంగోకు చెందిన కిన్షాసా 2.5 కోట్లతో, నాలుగోస్థానంలో లాగోస్, టోక్యో 3.26 కోట్లు, పాకిస్థాన్ రాజధాని కరాచీ 3.17 కోట్లు, న్యూ



యార్క్ 2.48 కోట్లు, మెక్సికో సిటీ 2.43 కోట్ల మందితో మొత్తం ప్రపంచంలో వివిధ దేశాల్లో ఉండే పదినగరాలు విపరీత జనాభాతో ఉండబోతున్నాయని తెలిపారు. సౌత్ ఆసియా ప్రాంతంలో జనాభా స్థిరంగా కొనసాగుతుందని, సబ్‌సహారా ప్రాంతంలో పెరుగుతూ ప్రస్తుతం 2010 నాటికి ఉన్న ప్రముఖ 101నగరాల్లో జనాభాలో ఏడు నగరాలు పెద్దవిగా ఉండగా, 2100 నాటికి 30నుంచి 38 నగరాలు జనాభా పరంగా పెద్ద నగరాలుగా నిలిచే అవకాశంఉందని అంచనా వేస్తున్నారు. ఈ విధంగా ప్రపంచ వ్యాప్తంగా కొన్ని నగరాల్లో జనాభా పెరగడానికి ప్రధాన కారణాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాలు, విద్య,వైద్య సౌకర్యాలు, వాతావరణం మార్పులు, ఆధునిక సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు పట్టణాలకు వలసపోవడమే అని తెలిపారు. అర్బనైజేషన్ నగరీకరణ పట్టణీకరణ వలన ఇప్పటికే ప్రజలు అనేక అనారోగ్యాలకు గురిఅవుతున్నారు. మనదేశ రాజధాని ఢిల్లీయే మన అందరికీ ప్రత్యక్ష సాక్ష్యంగా కనపడుతుంది. కాలుష్యం, ఇంటి కొరత, మంచినీరు ఇక్కట్లు, ట్రాఫిక్ జామ్, రకరకాల నేరాలు యాక్సిడెంట్స్‌తో పట్టణ జనాభాఅతలాకుతలం అవుతోంది. భద్రత,రక్షణ కొరత వెంటాడుతూనే ఉంది.ముఖ్యంగా ఇప్పటికే మన భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిన దేశంగా రికార్డులో నమోదైంది.అనేక సమస్యలతో తబ్బిబ్బు అవుతుంది.కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తులో అర్బనైజేషన్ అంచనాలను ఇప్పుడే శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషణ చేస్తూ, భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి. •

# యువ ఓటర్ల మొగ్గు ఎటువైపు?



మేకిరి దామోదర్

మనదేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. ఈ ఎన్నికలలో సుమారుగా 97కోట్ల మంది ఓటర్లు, 10.5లక్షల పోలింగ్ కేంద్రాలు, 55 లక్షల ఈవీఎంలు,కోటిన్నర మంది సిబ్బంది ఈ ప్రజాస్వామ్య క్రతువులో పాల్గొనాల్సి ఉంది.ప్రజల వలన,ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజాస్వామ్యంలో జరిగే ఈ మహా క్రతువులో రాజకీయపక్షాలు, ఎన్నికల సంఘం, ప్రజా మీడియా,ఎలక్షన్ ప్రక్రియలో పాల్గొనే అధికారులు, అందరికంటే ఎక్కువగా 'ఓటర్లు' నిజాయితీగా ఆత్మపరిశీలన చేసుకోవలసిన సందర్భం ఇది పరస్పర దూషణలు, తిరస్కారాలే నయాఎన్నికల ప్రచార సరళిగా మారినవేళ తమ ప్రాధాన్యాల ప్రాతిపదికన ఏ పార్టీకి ఓటు వేయాలనో ప్రజలే నిర్ణయించుకోవలసి ఉంది.ప్రధాన రాజకీయ పార్టీలు ఓటు బ్యాంక్ పథకాలను రూపొందిస్తూ మేనిఫెస్టోలను వండి వార్చుచున్నాయి. ఏ పార్టీకి ఆ పార్టీ 'గ్యారంటీ'ల పేరుతో ప్రజల ముందుకు వస్తున్నాయి. మనదేశంలోని యువ ఓటర్లు, మహిళా ఓటర్లకు గాలంవేసి ఆకర్షించేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. కేంద్రంలో అధికార పీఠం దక్కించుకోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలు రెండు కూటములుగా ఏర్పడినాయి. ఎన్డీఏ కూటమికి బిజెపి, ఇండియా కూటమికి కాంగ్రెస్ పార్టీలు నాయకత్వం వహిస్తున్నాయి. ఎన్నికలు చేరువవుతున్నవేళ శాయశక్తుల తమ తమ శక్తిసామర్థ్యాలను ఉపయోగించి అధికారంలోకి రావాలని చూస్తున్నాయి. ఎన్డీఏ కూటమి సబ్సిడీలు పథకాలకు మోదీ గ్యారంటీ అంటూ, ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ యువతకు ఐదు గ్యారంటీల హామీ ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటున్నాయి. అలాగే నిరుద్యోగులకు నెలకు రూ.8,500 స్టైఫండ్‌తో సంవత్సరం పాటు అప్రంటీస్ షిప్ అందిస్తామంటుంది. నియామక ప్రక్రియలో పారదర్శకత, సామాజిక భద్రత కల్పిస్తాం అంటున్నారు. ఐదువేల కోట్ల రూపాయలతో యువరోష్నీ పేరిట జాతీయ నిధిని ఏర్పాటు చేసి, ప్రతి జిల్లాలో స్టార్టప్ల ఏర్పాటు,సైనిక దళాలలో నియామకాల కోసం మూడు సంవత్సరాల కాంట్రాక్ట్ పద్ధతిని 'అగ్నివీర్' పథకాన్ని రద్దు చేస్తాం అంటున్నారు. ఎన్నికల ప్రణాళికలో నిరుద్యోగ నిర్మూలనపై ప్రధాన దృష్టిసారించినట్లు ఈ హామీలను బట్టి అర్థమవుతుంది. ఉపాధి, ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత విదేశాలకు వలసవెళ్లడం నివారించబడాలనే ఉద్దేశం కనిపిస్తుంది. బతుకు దెరువు కోసం ప్రాణాలకు తెగించి వివిధ దేశాలలో యుద్ధం సమయాల్లో యుద్ధ భూమికి వెళ్లేందుకు సైతం యువత సిద్ధమవుతుండడం చూస్తుంటే దేశంలో నిరుద్యోగం తీవ్రత ఎంతగా పెచ్చరిల్లిందో



తెలియ జేస్తుంది. ప్రభుత్వానికి ఇదొక ప్రమాద హెచ్చరిక లాంటిది. ఇలా దేశంలో నిరుద్యోగం నానాటికీ పెరిగిపోవడంపై ప్రపంచ నివేదికలు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం 2022లో భారత్‌లోని యువతలో నిరుద్యోగం 23.22శాతంగా ఉంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్ల కంటే అది ఎక్కువ, 2022లో దేశంలోని యువతలో నిరుద్యోగరేటు 45.4%గా ఉందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ అంచనా వేసింది. దేశంలో నిరుద్యోగ రేటు(7.5%)కంటే ఇది ఆరు రెట్లు అధికం ప్రభుత్వ నివేదిక కూడా నిరుద్యోగ సమస్యను ఎత్తిచూపుతుంది.పట్టణ ప్రాంతాలలో 15-29 సంవత్సరాల మధ్య వయసున్న యువతలో నిరుద్యోగరేటు 17.3% ఉన్నది పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే(2023 జులై -సెప్టెంబర్) తెలిపింది. అధికారిక నిరుద్యోగ రేటు 6.6% కంటే ఇది మూడురెట్లు ఎక్కువ. అలాగే గత సంవత్సరం ఆగస్టులో విడుదలైన లోకనీతి సిఎస్‌డి ఎస్ సర్వే ప్రకారం 15-34సంవత్సరాల మధ్య వయస్సు భారతీయుల్లో 36% మంది తమను వేధిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగమే అని తెలిపారు. నిరక్షరాస్యుల్లో 27% నిరుద్యోగం ఉంటే, పట్టభద్రులు ఆపై విద్యను అభ్యసించిన వారిలో అది40శాతంగా ఉంది. ఈ సంవత్సరం కొత్తగా ఓటర్లుగా పేర్లను నమోదుచేసుకొని తొలిసారి ఓటువేస్తున్న యువతపై అన్నిపార్టీలు దృష్టి కేంద్రీకరించాయి.పశ్చిమబెంగాల్‌లో 1.13మిలియన్లు, ఒడిస్సాలో 0.75మిలియన్లు, మహారాష్ట్రలో 1.02 మిలియన్లు,కేరళలో 0.17మిలియన్లు, బీహార్‌లో 0.78 మిలియన్లు, ఆంధ్రప్రదేశ్‌లో 0.53 మిలియన్లు, కర్ణాటకలో 1.03మిలియన్లు, తమిళనాడులో 0.53 మిలియన్ల మంది ఓటర్లు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. దీన్నిదృష్టిలో పెట్టుకొని ఇరు కూటములు తమప్రచారంలో యువతపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, వారిపై వరాల జల్లుకురిపిస్తున్నాయి. కానీ నిరుద్యోగ సమస్యతో విసిగి వేసారిన యువత దేశంలో అనేకచోట్ల,అనేక రూపాల్లో నిరసన కార్యక్రమాలుచేపట్టాయి. పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి. వీటిఫలితంగా నిరుద్యోగ సమస్య ప్రభుత్వం దృష్టికివచ్చింది.ఏకంగా నిరుద్యోగులు పార్లమెంటు ముందే ప్రభుత్వందృష్టికి వచ్చేలా అనేక నిరసలు, ఆందోళనకు దిగినారు.ఇలా దేశంలో నిరుద్యోగమే ప్రధాన సమస్యగా మారి యువత జీవితాలు 'రెంటికి చెడ్డ రేవడిలా' మారుతున్నాయి. ఒకవైపు దేశంలో అధిక ధరలు, ఇంధన ధరలలో బతుకుగడవడమే కష్టంగా మారుతున్నది. దేశంలో పేదరికం,అసమానతలు, నిరుద్యోగం ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని అనేకసర్వేలు హెచ్చరిస్తున్నాయి.పాతికేళ్ల లోపు పట్టభద్రులు 42% నిరుద్యోగులేనని అజీమ్ ప్రేమ్‌జీ ఈ విశ్వవిద్యాలయం నివేదించింది. ఈ ఆర్థిక అసమానతల్లో ఇండియా అమెరికానే మించిపోయిందన్న విశ్లేషణలు ఉన్నాయి. నిత్యావసరాల ధరలదెబ్బకు సగటు జీవితాల ఇంటి బడ్జెట్ తలకిందులౌతున్నది. ఈ పరిస్థితుల్లో రైతులు, మహిళలు, యువత, నిరుపేదల ఓట్లే లక్ష్యంగా రెండు కూటములు గ్యారెంటీల పేర్లతో ముందుకు వస్తున్నాయి. సమాజంలోని భిన్నవర్గాలకు న్యాయం చేస్తామంటూ ముందుకు వస్తున్నాయి.ఇలా ఓట్లు పొందుటకు ప్రచార ఆర్భాటాలు, హామీలు, తాయిలాలతో వస్తున్న పార్టీల గతం, వర్తమానం బేరీజు వేసుకొని ఓటర్లు విచక్షణతో స్పందించాల్సిన తరుణమిది.భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రాథమిక హక్కుల గురించి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి. •

# అన్ని వర్గాల్లోనూ మోడీకి పెరుగుతున్న ఆదరణ

## ఎకనమిస్ట్ ప్రత్యేక కథనం



**న్యూఢిల్లీ, మార్చి 31:** ప్రజాదరణలోప్రపంచదేశాల నేతలందరిలోనూ భారతప్రధాని నరేంద్రమోడీ విభిన్నమైన వ్యక్తి అని అంతర్జాతీయ పత్రిక ఎకనామిస్ట్ అభిప్రాయపడింది. సాధారణంగా సామాన్య జనబాహుళ్యంలో అత్యంత ప్రజాదరణ ఉన్న ఏ నేతకైనా ఆదేశంలోని విద్యా, సంపద పరంగా ఉన్నతస్థాయిలో ఉండే వర్గాల్లో వ్యతిరేకత ఉంటుందని కానీ మోడీకి వారిలో కూడా బహుళప్రజాదరణ లభిస్తోందని వెల్లడించింది. వై ఇండియాస్ ఎలైట్స్ బ్యాక్‌మోడీ అనే పేరుతో ఎకనామిస్ట్ సమగ్ర కథనం ప్రచురించింది. అమెరికాలో ఉన్నత విద్య పూర్తి అయిన వారిలో 26శాతం మంది మాత్రమే ట్రంప్‌కు మద్దతిస్తున్నారు. అదే సామాన్య జనంలో ఆయనకు 50శాతం మద్దతు ఉంది. కానీ మోడీకి అన్నివర్గాల్లోనూ ఒకేస్థాయిలో ఆదరణ ఉంది. 2017లతో ప్రాథమిక పాఠశాల దాటని వారిలో 66శాతం మంది మద్దతు మోడీకి వచ్చింది. అదేసమయంలో కొంత ఉన్నత విద్యను అభ్యసించినవారిలో 80శాతం మద్దతు లభించింది. 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌నీతి జరిపిన సర్వేలో డిగ్రీ చదివినవారిలో 42శాతంమంది మోడీకి మద్దతుగా నిలిచారు. అదేప్రాథమిక స్థాయి విద్యను అభ్యసించిన వారిలో మద్దతు 35శాతంగా ఉంది. ఉన్నతస్థాయి వర్గాలమద్దతు పొందే క్రమంలో ఆయనేమి సామాన్యుల మద్దతును కోల్పోలేదని ఎకనామిస్ట్ విశ్లేషించింది. స్థిరమైన జిడిపివృద్ధిరేటును నమోదుచేయడంతో భారత్ లోని ఎగువ మధ్యతరగతివారి సంఖ్య ఆదాయాలు పెరగడం మోడీపై ఆదరణకు కారణాలు. 2000వ సంవత్సరంలో ఈ శ్రేణి ఎక్కువగా కాంగ్రెస్ వైపే ఉండేది. తర్వాత కుంభకోణాలతో 2010 వచ్చేసారికి కాంగ్రెస్‌కు వారినుంచి మద్దతు కరువయింది. మోడీ హయాంలో ఆర్థిక పరిస్థితి మెరుగవడంతోపాటు అంతర్జాతీయంగా రాజనీతి ప్రదర్శించడంలో ఫలితాలు కనిపించాయి. దీనితోపాటు ఆసియాలో టైగర్లుగా పరిగణిస్తున్న చైనా తూర్పుదేశాలకు గట్టిగా ఎదురు నిలిచి ఆర్థికవ్యవస్థను పరుగులు పెట్టించే మోడీ లాంటినేత కావాలని చాలామంది కోరుతున్నారు. ప్రస్తుతంమోడీ రూపంలో అటువంటి గట్టినేత వచ్చినట్లు ఆకేటగిరీ భావిస్తోంది. ఒకవేళ ఆయనకు వ్యతిరేకత వచ్చిందీ అంటే రాష్ట్రాలపట్ల నిరంతరాయంగా ఆయన అనుసరిస్తున్న తీరే. కేజ్రీవాల్ అరెస్టు వ్యవహారం ఆయనకు ఇబ్బందిని తెస్తుంది. చాలామంది ఉన్నతస్థాయి వర్గాలవారు ఇప్పటికీ తాము ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నామని చెపుతున్నారు. మోడీకి ప్రత్యామ్నాయ నేత వచ్చేవరకూ ఉన్నతవర్గాల్లో ఇదేపరిస్థితి కొనసాగుతుంది. కాంగ్రెస్, రాహుల్ పట్ల వారికి పెద్దగా ఆశల్లేవు. గట్టిప్రతిపక్షం వచ్చేవరకూ మోడీకి ఇబ్బంది లేనట్లేనని ఎకనామిస్ట్ విశ్లేసించింది. హుందాతనంతో కూడిన రాజకీయాలు, ఆర్థికం, ఉన్నతవర్గాల మెప్పు పొందడం వంటిమూడు అంశాలు మోడీకి ఈ వర్గాల్లో ఆదరణ పెరిగేందుకు దోహదం చేసాయి.

# బిజెపికి చేతనైతే ముందు 200 సీట్లు సాధించాలి

## ఎన్డీయే పాలనపై ధ్వజమెత్తిన మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, మార్చి 31:** లోక్‌సభ ఎన్నికల్లో 400కిపైగా సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్న బిజెపి చేతనైతే ముందు 200 మార్కును దాటాలని ఆపార్టీకి తాను సవాల్ చేస్తున్నానని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సవాల్ విసిరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 200కిపైగా సీట్లు సాధిస్తామని బిజెపి భీరాలు పలికిందని, అయితే కేవలం 77సీట్లకే పరిమితం అయ్యారని విమర్శించారు. తల గాయం నుంచి కోలుకున్న మమతా బెనర్జీ అనంతరం తొలిసారి బహిరంగంగా మాట్లాడారు. టిఎంసి అభ్యర్థి మహువా మొయిత్రాకు మద్దతుగా కృష్ణనగర్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె ప్రసంగించారు. బిజెపికి వ్యతిరేకంగా గళం విప్పినందున ఆమెపై దుష్ప్రచారంచేసి లోక్‌సభ నుంచి బహిష్కరించారని అన్నారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని బెంగాల్‌లో అమలుచేయడాన్ని తాను అనుమతించబోనని మమతా బెనర్జీ స్పష్టంచేసారు. సీఎఎకు దరఖాస్తుచేయడం వల్ల విదేశీయులుగా మారతారని అన్నారు. అందుకే సీఎఎ కోసం దరఖాస్తు చేయవద్దని ఆమె ప్రజలను హెచ్చరించారు. చట్టబద్ధమైన పౌరులను విదేశీయులుగా మార్చడానికి సిఎఎ ఒక ఉచ్చు వంటిదన్నారు. బెంగాల్‌లో సిఎఎ, ఎన్నార్సీని అమలుచేయబోమని ఆమె స్పష్టంచేసారు. అలాగే బెంగాల్‌లోఇండియా కూటమి లేదని, బెంగాఇల్‌లో సిపిఎం కాంగ్రెస్ కలిసి బిజెపికోసం పనిచేస్తున్నాయని ఆరోపించారు. టిఎంసి కృష్ణనగర్ అభ్యర్థి మహువా మొయిత్రా



మాట్లాడుతూ దేశప్రజలు కృష్ణనగర్ ప్రజలు మొత్తం గమనిస్తున్నారని, బిజెపి పాలకులు తనను వెంటాడిన ప్రతిసారీ తనకు లభించే ఓట్లు పెరుగుతున్నాయని అన్నారు. కాగా ఈడీ తనకు జారీచేసిన సమన్లను ఆమె సీరియస్‌గా తీసుకోలేదు. ప్రచారంలో బిజీగా ఉన్నందున తాను ఈడీ విచారణకు హాజరుకాలేనని మహువా తేల్చిచెప్పారు. ఈడీపని ఈడీదైతే తన పని తాను చేసుకుపోతానని ఆమె ప్రకటించారు. మహిళల సంక్షేమంపై పదేపదే మాట్లాడే మోడీ మణిపూర్ పరిణామాలపై మాత్రం నోరుమెదపరని ఎన్నికల ప్రచారంలో ఆమె విరుచుకుపడ్డారు. బెంగాల్‌లో మమతా దీదీ అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళలకోసం అమలుచేస్తున్నారని, ఎవరు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారనేది మహిళలకు తెలుసునని ఆమె అన్నారు.

# ఒక పార్టీ, ఒకే వ్యక్తి ప్రభుత్వం దేశానికి ప్రమాదం

## శివసేన చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 31:** బిజెపి నేతలను 'దోపిడీదారులు'గా మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే అభివర్ణించారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడాల్సిన క్లీన్ చిట్ ఇస్తోంది. బిజెపిలో చేరమంటూ వారిని ఆహ్వానిస్తోంది. అవినీతిపరులతో నిండిపోయిన ఒక పార్టీ ప్రభుత్వాన్ని ఎలా నడుపుతుంది?' అని ఠాకరే ప్రశ్నించారు. ఇప్పుడు వాళ్ల (బిజెపి)




అవసరం ఉందన్నారు. ఒక పార్టీ ఒకే వ్యక్తి ప్రభుత్వం దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు. 'ఇండియా' కూటమి నేతలతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆదివారం జరిగిన ర్యాలీలో ఉద్ధవ్ ఠాకరే మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం కోసం తామిక్కడ సభ ఏర్పాటు చేయలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఇక్కడ సమావేశమయ్యామని చెప్పారు. ఎవరినైతే బిజెపి ఒకప్పుడు అవినీతిపరులని చెప్పిందో వారినే ఇప్పుడు ఆ పార్టీ అక్కున చేర్చుకుంటోందని తప్పుపట్టారు.
'అవినీతిపరులుగా బిజెపి గతంలో ఆరోపించిన వారినే ఇప్పుడు వాషింగ్ మిషన్‌లో శుభ్రం చేసి 400సీట్లకు పైగా గెలుస్తామంటూ కలలు కంటున్నారని, ఒక పార్టీ, ఒకే వ్యక్తి ప్రభుత్వాన్ని సాగనం పడానికి ఇదే తగిన తరుణమని ఆయన అన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్టు, ఇతర అంశాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు ఈ మహాసభలో సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్‌ఠాకరే, శరద్‌పవార్, హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ తదితరులు ఈ మహాసభలో పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అధికారంలోకి వస్తే

## ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా: సునీత కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మార్చి 31:** దేశరాజధానిప్రజలకు 75 ఏళ్లుగా అన్యాయం జరుగుతోందని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశరాజధానికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కల్పిస్తామని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నట్లు ఆయన సతీమణి సునీత వెల్లడించారు. విపక్ష కూటమి ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో చేపట్టిన బహిరంగసభలో ప్రసంగించిన ఆమె ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్ పంపించిన సందేశం చదివి వినిపించారు. విద్య, వైద్యంతోపాటు ఆరు గ్యారంటీలు అమలుచేస్తామని, విపక్ష కూటమికి అవకాశం కల్పిస్తే గొప్ప దేశాన్ని నిర్మిస్తామని కేజ్రీవాల్ తన సందేశంలో పేర్కొన్నారు. భారతమాత ఇబ్బందుల్లో ఉందని ఈదౌర్జన్యం పనిచేయదని సునీత అన్నారు. తన భర్తకు దేశవ్యాప్తంగా ఎంతో మద్దతు లభిస్తోందన్నారు. సభలో బావోద్వేగంగా ప్రసంగించిన సునీత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశ ప్రజలు కేజ్రీవాల్‌తోనే ఉన్నారని ఆయన్ను ఎప్పటికీ జైల్లోనే ఉంచలేరన్నారు. కేజ్రీవాల్ పంపించిన సందేశంలోని ఆరుగ్యారంటీలు వివరిస్తూ దేశవ్యాప్తంగా కరెంటు కోతలుండవని, పేదలకు ఉచిత విద్యుత్ అమలుచేస్తామని, సమాజంలోని అన్నివర్గాలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతిగ్రామంలో మంచి పాఠశాల, ప్రతిగ్రామంలోను మొహల్లాక్లినిక్ ప్రతి జిల్లాకు మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి, స్వామినాథన్ నివేదిక ఆధారంగా రైతుల పంటలకు కనీస మద్దతుధర ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్రహోదా కల్పిస్తామని కేజ్రీవాల్ తన సందేశంలో పేర్కొన్నారు. ఐదేళ్లలో ఈ ఐదు హామీలు నెరవేరుస్తామని అన్నారు. తనభర్త అరవింద్‌కేజ్రీవాల్‌ను ప్రధాని మోడబీ జైలులోపెట్టారని, ప్రధానినిర్ణయం సరైనదేనా అని ప్రశ్నించారు. కేజ్రీవాల్ నిజమైన దేశభక్తుడని నిజాయితీపరుడని మీరు నమ్ముతున్నారా అని ప్రజలను కోరారు. జైలుపాలైన కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామాచేయాలని బిజెపి నేతలు డిమాండ్‌చేస్తున్నారని, ఆయన



రాజీనామాచేయాలా అని ర్యాలీకి వచ్చిన ప్రజలను ఆమె ప్రశ్నించారు. మీ కేజ్రీవాల్ సింహం లాంటివాడని, ఆయనను ఎంతోకాలం కాషాయపాలకులు జైలులో బంధించలేరని సునీతా కేజ్రీవాల్ అన్నారు. ఎక్సైజ్‌పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆయన అరెస్టుపై సతీమణి సునీత బహిరంగసభలో మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.


# రూ.3567 కోట్ల పన్ను చెల్లించాలంటూ కాంగ్రెస్‌కు ఐటి నోటీసులు

**న్యూఢిల్లీ, మార్చి 31:** కాంగ్రెస్ పార్టీకి ఐటిశాఖ మరో డిమాండ్‌నోటీసు జారీచేసింది. పార్టీ పరంగా ఇపుడు మొత్తం చెల్లించాల్సిన పన్ను బకాయిలు 3567 కోట్లుగా ఆదాయపు పన్ను శాఖ తన నోటీసుల్లో వెల్లడించింది. 1994-95, 2017-18, 2020-21 ఆర్థికసంవత్సరాలకు సంబంధించి ఈపన్నులు చెల్లించాలని వెల్లడించింది. థర్డ్‌పార్టీ ఎంట్రీలకు సంబంధించి అవకతవకలు గుర్తించామని, దర్యాప్తుసంస్థలు స్వాధీనంచేసుకున్న డైరీలనుంచి ఈ మొత్తం బయటపడిందని ఐటి శాఖ వివరించింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్‌రమేష్ మాట్లాడుతూ మరో రెండునోటీసులు కూడా గత రాత్రి తమకు పంపించారని, పన్ను ఉగ్రవాదానికి తమపార్టీపై గురిపెడుతున్నారని ఆరోపించారు. 2014-15 సంవత్సరానికి 663 కోట్లు,



2015-16 సంవత్సరానికి 664 కోట్లు, 2016-17 సంవత్సరానికి 417 కోట్లు చెల్లించాలని ఐటిశాఖ నోటీసుల్లో వెల్లడించింది. రాజకీయ పార్టీలకు ఉన్న పనున్న మినహాయింపును ప్రస్తావించడంలేదని ఈసందర్భంగా జైరామ్‌రమేష్ పేరొనకన్నారు. కొందరు తమ పార్టీ నాయకులనుంచి స్వాధీనంచేసుకున్న డైరీలలో ఉన్న థర్డ్‌పార్టీ ఎంట్రీల ఆధారంగా పన్నులు వేయడం ఎక్కడా చూడలేదన్నారు. ముందు 1823 కోట్లకు పన్నునోటీసులు పంపించిన ఐటిశాఖ తర్వాత మరో నోటీసు పంపిస్తూ మొత్తం 3563 కోట్లు ,చెల్లించాలని వెల్లడించింది.

ఈనోటీసుల్లో జరిమానాతోపాటు వడ్డీని కూడా విధించారు. ఇందుకు సంబంధించి పార్టీపరంగా దాఖలయిన నాలుగు పిటిషన్లను ఢిల్లీహైకోర్టు కొట్టివేసింది. తమ పార్టీప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న సంస్థలపైనా, పార్టీ నాయకులపైనా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భవిష్యత్తులోమరోసారి మరెవ్వరూ చేయకుండా ఉండేవిధంగా కఠిన చర్యలు చేపడతామని అన్నారు.



# అమెరికాలో వంతెనను ఢీకొన్న బార్జ్!

**వాషింగ్టన్, మార్చి 31:** అమెరికాలో బాల్టిమోర్ వంతెన ప్రమాదాన్ని ప్రజలు మర్చిపోకముందే మరో ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఓక్లహోమాలోని ఆర్కన్సాస్ నదిపై వంతెనను బార్జ్ (భారీ వాహనాలను తరలించే పంటు వంటిది) ఢీకొంది. దీంతో ఒక్కసారిగా అప్రమత్తమైన స్థానిక పెట్రోలింగ్ బృందాలు సాల్లిసా హైవే దక్షిణ భాగాన్ని మూసివేశాయి. వాహనాలను వేరే దారిలోకి మళ్లించారు. ఈ ఘటనలో బార్జ్ దెబ్బతిన్నది. వంతెన పరిస్థితిని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఇటీవల అమెరికాలోని బాల్టిమోర్‌లో వంతెనను సరకు రవాణా నౌక ఢీకొన్న ఘటనలో నీటిలో పడిపోయి పలువురు చనిపోయారు. ఈ ఘటనలో నౌకలోని సిబ్బంది మొత్తం భారతీయులే.

ఘటనకు ముందు నౌక విద్యుత్తు సరఫరా వ్యవస్థలో అంతారయాల కారణంగా నియంత్రణ కోల్పోయింది. ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి అధికారులను హెచ్చరించి పలువురి ప్రాణాలను కాపాడిన నౌక సిబ్బందిపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే.

# టిఎంసి ఇండియా కూటమి భాగస్వామి పార్టీయే!

## ఢిల్లీ ర్యాలీలో ఆ పార్టీ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 31:** తృణమూల్‌కాంగ్రెస్ ఇప్పటికీ ఇండియా కూటమిలో భాగస్వామిగానే ఉందని ఆ పార్టీ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రకటించారు. లిక్కర్‌కేసులో అరెస్టు అయిన అరవింద్ కేజ్రీవాల్‌కు మద్దతుగా ఆదివారం ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన ర్యాలీలో ఒబ్రెయిన్ పాల్గొని మాట్లాడారు. ఎఐటిసి ఇండియా కూటమిలోభాగస్వామిగానే ఉందని, బిజెపికి వ్యతిరేకంగాను, ప్రజాస్వామ్యానికి మద్దతుగా జరుగుతున్న పోరాటం అని అన్నారు. మరోపక్క ర్యాలీలో ఒబ్రెయిన్ ప్రసంగించిన విడియోను కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టుచేసింది. కాగా కాంగ్రెస్‌తో పొత్తు చర్చలు కొలిక్కిరాకపోవడంతో పశ్చిమబెంగాల్‌లో సొంతంగాపోటీచేస్తున్నట్లు మమతా బెనర్జీ ఇప్పటికే ప్రకటించారు. రాష్ట్రంలతోని మొత్తం 42 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. కాంగ్రెస్ ముఖ్యనేత ఆపార్టీ లోక్‌సభ పక్షనేత అధిర్‌రంజన్ చౌదరిపై క్రికెటర్



యూసఫ్ పటాన్‌ను రంగంలోకి దించింది. ఏకపక్షంగా అభ్యర్థుల జాబితాప్రకటించడంపై అధిర్‌రంజన్ తీవ్ర విమర్శలుచేసారు. మమతా బెనర్జీని ఇకముందు ఏరాజకీయ పార్టీ ఏ రాజకీయ నాయకుడు కూడా నమ్మదని మండిపడ్డాడు. తమ ఎంపి అభనయర్థుల జాబితాను ప్రధాని కార్యాలయానికి కూడా టిఎంసి పంపించిందని, తాము ఇండియా కూటమిలోలేమని చెప్పేందుకే ప్రధానికి కూడా అభ్యర్థుల జాబవతా పంపారని తీవ్ర విమర్శలుచేసారు. అయితే తాజాగా కాంగ్రెస్ టిఎంసిలు ఒకపార్టీపై మరొటి సానుకూల వైఖరి చూపించుకోడం చర్చనీయాంశం అయింది.

# కచ్చాతీవులను అప్పనంగా శ్రీలంకకు ఇచ్చేసిన కాంగ్రెస్

## ప్రధాని మోడీ ధ్వజం





**న్యూఢిల్లీ, మార్చి 31:** భౌగోళికంగా దేశరక్షణకు కీలకమైన కచ్చతీవు దీవులను కాంగ్రెస్‌ప్రభుత్వం శ్రీలంకకు అప్పనంగా ఇచ్చేసిందని ప్రధాని నరేంద్రమోడీ మండిపడ్డారు. ఈ దీవుల యాజమాన్య హక్కులకోసం జరుగుతున్న ఘర్షణకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు 1974లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఈనిర్ణయం ప్రకటించారని అన్నారు. అప్పటి తమిళనాడుసీఎం కరుణానిధికి ఈ విషయం చెప్పి కచ్చతీవు దీవులను శ్రీలంకకు కట్టబెట్టారని ఆరోపించారు. ఆర్టీఐ దరఖాస్తుతో ఈ కుట్ర బయటపడిందని, ప్రతి భారతీయుడు కాంగ్రెస్‌పార్టీపై ఇపుడు ఆగ్రహంతో ఉన్నారని మోడీ అన్నారు. అప్పటినుంచే కాంగ్రెస్ పార్టీ దేశసమగ్రత సమైక్యత ప్రయోజనాలను బలహీనపరుస్తూ వచ్చిందని సోషల్‌మీడియాలో వ్యాఖ్యలుచేసారు. 1974లో కాంగ్రెస్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు మొండివైఖరితో వదిలేసిన అంశానికి సంబంధించి మోడీ ధ్వజమెత్తారు. 1975వరకూ భారత్ దేశంలో భాగంగానే ఉండేదని బిజెపి అధికారప్రతినిధి సుధాంశు త్రివేది అన్నారు. అక్కడికి తమిళనాడు మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళుతుండేవారని భారత్ ఒప్పందం అయిపోయాక తమిళ మత్స్యకారులను శ్రీలంక అక్కడికి రానివ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కచ్చతీవు ద్వీపంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా ఇందుకు తమ కుటుంబమే బాధ్యత వహిస్తుందనిప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్‌చేసారు. తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై వేసిన ఆర్టీఐ పిటిషన్‌ద్వారా కచ్చతీవు ద్వీపానికి సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. 1974లో ఇందిరాగాంధీ ఈ ద్వీపాన్ని శ్రీలంకకు అప్పగించినట్లు అందులో పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల వేళ ఈ వ్యవహారం బిజెపి రాజకీయ ప్రధానాస్త్రంగా మలుచుకుంటున్నది.


# డోనాల్డ్ ట్రంప్‌ను అధ్యక్షుడిగా గెలవనీయొద్దు

## ప్రపంచ నేతలు నాతో చెప్పారు: బైడెన్

**న్యూయార్క్, మార్చి 31:** డోనాల్డ్ ట్రంప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవనీయొద్దని భారత్‌లో జరిగిన జి-20 శిఖరాగ్ర సదస్సుసహా ఇతర సమావేశాల్లో ప్రపంచ నేతలు తనతో చెప్పారని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. మళ్లీ ట్రంప్ గెలిస్తే తమ దేశాల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని వారు చెప్పారని తెలిపారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారానికి నిధి సేకరణకు సంబంధించి న్యూయార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'నవంబరులో ఈసారి తాను మళ్లీ ఓడిపోతే రక్తపాతం జరుగుతుంది అని ట్రంప్ మాట్లాడుతున్నారు. ఎలాంటి ఆలోచన



కలిగిన వ్యక్తి ఆయన. ఆ వ్యాఖ్యలు నన్ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి' అని బైడెన్ అన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, బిల్‌క్లింటన్ మాట్లాడుతూ ట్రంప్‌ను తప్పనిసరిగా ఓడించాలని పిలుపునిచ్చారు.



# ఫ్లైఓవర్ మధ్యలో రీల్స్..36వేల ఫైన్,అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 31:** సోషల్‌మీడియాలో రీల్స్ కోసం కొంతమంది చేస్తున్న హడావిడి శృతి మించుతోంది. ఒక్కోసారి అవి వారిప్రాణాల మీదకు తెస్తున్నాయి. మరికొన్ని సార్లు సామాన్య ప్రజానీకాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. తాజాగా ఢిల్లీలో ఇద్దరు ఆకతాయిలు చేసిన పనికి పోలీసులే బాధితులుగా మారాల్సిన దుస్థితి ఉంది. రద్దీగా ఉన్న వంతెనపై రీల్స్ కోసం కారు ఆపడమే కాకుండా తప్పుపట్టిన పోలీసులపైనే చేయిచేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం ప్రదీప్‌ఢాకా అనే వ్యక్తి ఆతడి స్నేహితుడితోకలిసి పశ్చిమ్ విహార్‌లోని ఓ ఫ్లైఓవర్‌పై కారులో వెళుతున్నారుజ.మధ్యలో ఒకచోట ఆపి రీల్‌చేయడం మొదలుపెట్టారు. దీనితో ట్రాఫిక్ స్తంభించిపోయింది అంతటితో ఆగకుండా కారుడోర్ తెరిచి ప్రయాణించారు. దీన్ని గమనించిన ట్రాఫిక్‌పోలీస్ వారిని ఆపి నిలదీసారు. నిబంధనల ప్రకారం రూ.36వేల జరిమానా విధించారు. దీనితో ఆగ్రహించిన ఆకతాయిలు పోలీసులపై చేయిచేసుకున్నారు. బ్యారికేడ్లను నిప్పంటించారు. పైగా తామేదో ఘనకార్యం చేసినట్లు దీన్నంతా షూట్‌చేసి ఇన్‌స్టాలో పోస్టుచేసారు. తీవ్రంగా పరిగణించిన పోలీసులు పలు ఐపిసిసి సెక్షన్లకింద కేసు నమోదుచేసి అరెస్టు చేసారు. కారులో ప్లాస్టిక్ తయారుచేసిన కొన్ని నకిలీ ఆయుధాలు కూడా లభ్యమయ్యాయి. కారు ప్రదీప్ తల్లి పేరుమీద రిజిస్టరు అయి ఉన్నట్లు గుర్తించారు. గతంలో కూడా అతడు దురుసుగా ప్రవర్తించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

# యుపిలో కేంద్రమంత్రి ఎన్నికల ప్రచారం

## రాళ్లు రువ్విన ఘటనలో వాహనాలు ధ్వంసం

**లక్నో, మార్చి 31:** బిజెపి ఎంపి, కేంద్రమంత్రి ఎన్నికల ప్రచారం సందర్భంగా గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు రువ్వారు. దీనితో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న వాహనాలు ధ్వంసమయ్యాయి. బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. బిజెపి ఎంపి, కేంద్రమంత్రి సంజీవ్ బల్యాన్,ముజఫర్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఆదివారం ఖతౌలీ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగా, కేంద్ర మంత్రి సంజీవ బల్యాన్ ప్రసంగిస్తుండగా కొందరు వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న వాహనాలపై రాళ్లు రువ్వారు. దీంతో పలు వాహనాలు ధ్వసంమయ్యాయి. బిజెపి జిల్లా శాఖ అధ్యక్షుడు




సుధీర్‌సైనీ ఈసంఘటనను ఖండించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఆ ప్రాంతంలో అదనపు పోలీసులను మోహరించారు. రాళ్లు రువ్వి వాహనాలు ధ్వంసం చేసిన వారిని గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# డికె శివకుమార్‌పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

**బెంగళూరు, మార్చి 31:** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్‌పై బిజెపి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేసింది. కర్ణాటక అసెంబ్లీ విధానసౌధలోని డికె శివకుమార్ ఆఫీసును పార్టీ కార్యక్రమాలకు వాడుతున్నారని ఫిర్యాదులోబిజెపి వెల్లడించింది. విధానసౌధలోని తన ఆఫీసును కాంగ్రెస్ ఆఫీసులా డికె శివకుమార్ భావిస్తున్నారని ఫిర్యాదు చేసింది. తన విధాన సౌధ ఆఫీసులో నజ్మానజీర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే కార్యక్రమం పెట్టుకున్నారని, ఇది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పూర్తిగా ఉల్లంఘించడమేనని బిజెపి ఎమ్మెల్యే సురేష్‌కుమార్ తెలిపారు. ఈ విషయంలో డికె శివకుమార్‌పై కఠిన చర్యలు తీసుకుని గట్టి సందేశం పంపాలని ఎన్నికల కమిషన్‌ను ఈసందర్భంగా సురేష్ కుమార్‌ను కోరారు.



# తెలంగాణలో కోరలు సాచుతున్న కరవు

## నోరెళ్లబెడుతున్న చేలు.. ఎండిపోతున్న పంటలు.. పశువులకు మేతగా వినియోగం..

## సాగు నీరందక దెబ్బతింటున్న పంటలు.. ఆందోళనలో అన్నదాతలు



**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** తెలంగాణలో కరువు కోరలు చాస్తున్నాయి. తీవ్ర వర్షాభావం కారణంగా సాగు నీరు లేక పచ్చని పంట పొలాలు ఎండిపోతున్నాయి. సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టులు, జలాశయాలు కింద పంటలకు నీరు లేక, మరోపక్క ఎండల తీవ్రత పెరగడంతో సాగు భూములు నోరెళ్లబెడుతున్నాయి. కొందరు బోర్లు, బావులను నమ్ముకుని పంటలు సాగు చేసినప్పటికీ భూగర్భ జలాలు అడుగంటడంతో అక్కడ కూడా నీరు అందక రైతుల్లో తీవ్ర నిరాశ, నిస్పృహలు నెలకొన్నాయి. వీటితో పాటు వర్షాలు లేక చెరువులు, కుంటలు ఎండిపోవడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధానంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో ప్రధానంగా సాగర్ ఎడమ కాల్వ, ఏఎమ్మార్పీ, వరద కాల్వల కింద రైతులు ఎక్కువగా వరి పంటను సాగు చేస్తున్నారు. అయితే ఈ సారి సాగర్ నుండి అధికారులు సాగు నీటిని విడుదల చేయలేదు. ప్రాజెక్టుల నుండి నీరు రాకపోవడంతో పాటు, బోర్లు, బావులను ఆధారంగా చేసుకుని పలు ప్రాంతాల్లో రైతులు లక్షలాది ఎకరాల్లో వరిని సాగు చేశారు. నాట్లు వేసిన తర్వాత దాదాపు నెల రోజుల పాటు బావులు, బోర్ల ద్వారా సాగు నీరు అందింది. ఆ తర్వాత భూగర్భ జల మట్టం గణనీయంగా పడిపోవడం, ఎండలు ముదరడంతో పొలాలు ఎండిపోవడం ప్రారంభించాయి. గత నెల వరకూ వరి చేలు పచ్చని పైరులా బాగానే ఉన్నా, పంట పొట్ట దశకు వచ్చేటప్పటికి భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. ఇంకొద్ది రోజులు నీరు అందితే పంట చేతికొచ్చే అవకాశం ఉన్నా ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. దీంతో వరి, మొక్కజొన్న తదితర పంటలు పూర్తిగా ఎండిపోయాయి.

తమ కళ్ల ముందే పంటలు ఎండిపోవడంతో జీర్ణించుకోలని కొందరు రైతులు వాటికి నిప్పుపెట్టగా, మరికొన్ని చోట్ల పశువులకు మేతగా వదలివేశారు. అలాగే రాష్ట్రంలోని ఎస్సారెస్పీ కాలవ కింద శివారు ఆయకట్టు భూములకు నీరు చేరకపోవడంతో పొలాలు బీటలు వారుతున్నాయి. ప్రస్తుతం వరి చేలు చివరి దశలో ఉన్నాయి. కంకులు, గింజ పోసుకునే సమయంలో ఇప్పుడు సాగు నీరు అత్యవసరం కానుంది. హన్మకొండ జిల్లా పరకాల రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న తదితర పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని రైతాంగం ఆందోళన చెందుతోంది. వరంగల్ జిల్లాలోని రాయపత్తి తదితర మండలాల్లో సాగు నీరు లేక పంటలు ఎండిపోవడానికి రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే తిర్మలాయపల్లి శివారులో సాగు నీరు లేక వరి పంటలు ఎండిపోతుండటంతో ట్యాకర్ల ద్వారా చేలను తడుపుకొంటున్నారు.

మెదక్ జిల్లాలోని నారాయణరావుపేట్ తదితర మండడాల్లో వరి పంటకు సాగు నీరు అందక పొలాలు నెర్రలు వారుతున్నాయి. మార్చి నెల ప్రారంభంలోనే ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటి పోతున్నాయి. వరి పంటలకు సరిపడా నీరు అందకపోవడంతో ఆయా ప్రాంతాల్లో పంట ఎండుముఖం పడుతోంది. మల్లన్నసాగర్ ప్రాజెక్టు ప్యాకేజీ 12 నుండి దుబ్బాక, సిదిపేట్ రూరల్, నాయారణరావుపేట్ మండలాల్లోని పలు గ్రామాల చెరువులు, కుంటలు నింపాల్సి ఉంది. అయితే ఈ యాసంగిలో నీటి విడుదలలో అధికారుల జాప్యం కారణంగా రైతులకుకు సాగు నీరు కోసం తిప్పలు తప్పడం లేదు. ఎల్లమ్మ, పెద్ద, ముత్యంపేట్, చిప్పల తదితర చెరువులతో పాటు, అన్ని కుంటల్లో నీరు అడుగంటిపోయింది. బోర్ల, బావుల్లోనూ నీరు వట్టిపోయింది. దీంతో పంట చేతికి వచ్చే సమయానికి నీళ్ల లేకపోవడంతో బీటలు వారుతున్న చేలును చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. సూర్యాపేట్ జిల్లా మునగాల మండలంలోని కొందరు రైతులు వరి చేనుకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. కరీంనగర్, హన్మకొండ తదితర జిల్లాల్లోని రైతులదీ ఇదే పరిస్థితి. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతాంగం కోరుతోంది.

# నకిలీ విత్తనాలకు చెక్

## లైసెన్సింగ్ విధానంలో మార్పులు!

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతాంగం ఏటా భారీగా నష్టపోవడం సాధారణమైంది. ఈ నేపథ్యంలో వీటికి చెక్ పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా లైసెన్సింగ్ విధానాంలో మర్పులు తెచ్చే దిశగా వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ప్రస్తుతం ఉనన లైసెన్సింగ్ విధానంలో లొసుగుల ఆధారంగా పలు ప్రైవేటు విత్తనాల కంపెనీలు నకిలీ, నాసిరకానికి తెరతీస్తున్నాయి. లైసెన్సింగ్ విధానం సరిగా లేకపోవడంమే కాకుండా, పాదర్శకత లోపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే పిడీ యాక్ట్ తదితర చట్టాలు కఠినంగా లేకపోవడం వల్ల కూడా లైసెన్సులు లేని వ్యాపారులు, ప్రైవేటు కంపెనీలు గల్లీకి ఒకటి పుట్టుకొచ్చి అడ్డు అదుపూ లేకుండా తమ దందా కొనసాగిస్తున్నాయనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని విత్తన లైసెన్సింగ్ విధానంలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చి పక్బడందీగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలనే దిశగా ఆలోచన చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి.

# నింగిని తాకిన నిమ్మకాయలు

## అరడజను రూ.40 కి చేరిన ధర

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** తెలంగాణలో నిమ్మ ధరలు నింగిని తాకుతున్నాయి. నిమ్మపూత రాలిపోయి వాటి కాయల ఉత్పత్తి 40 శాతం మేర తగ్గిపోయాయి. దాంతో అమాంతం నిమ్మకాయల ధరలు భారీగా పెరిగాయి. నిన్న మొన్నటి వరకూ 20 రూపాయలకు అరడజను నిమ్మకాయలు లభిస్తుండగా, ప్రస్తుతం వీటి ధర రెట్టింపైంది. ఇప్పుడు అరడజను 40 రూపాయలు పలుకుతోంది. ఇక విడిగా నిమ్మకాయ కొనాలనుకుంటే 10 రూపాయలుగా ఉంటోందని చెబుతున్నారు. కాగా హోల్‌సేల్ మార్కెట్‌లో నెల క్రితం 2 వేల రూపాయలు ధరల పలికిన పెద్ద సైజు నిమ్మకాయలు, ప్రస్తుతం 7 వేల రూపాయలకు పైగా పలుకుతోందని వ్యాపారులు సైతం ఠారెత్తుతున్నాయి. మరోపక్క దక్షిణాది రాష్ట్రాలు కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అధికంగా నిమ్మ తోటలు సాగవుతున్నాయి. ప్రతీ ఏటాది ఆంధ్రప్రదేశ్‌లో 6 లక్షల టన్నులు, కర్నాటకలో 3 లక్షల టన్నులు, తెలంగాణలో 1.5 లక్షల టన్నుల మేర దిగుబడి వస్తుండగా, ఈ ఏడాది వీటి ఉత్పత్తి దాదాపు 40 శాతం మేర తగ్గిపోయిందని రైతులు చెబుతున్నారు. దీంతో నిమ్మకాయల ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. దీనికి తగినట్లుగా దక్షిణాది రాష్ట్రాలోలన సాగు చేసే నిమ్మకాలు రైతులు స్థానికంగా విక్రయించడంతో పాటు, సూరత్, అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై , ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. అయితే ఈ ఏడాది కురిసిన వర్షాల కారణంగా స్థానికంగానే నిమ్మకాయలకు కొరత ఏర్పడింది.

# ప్రకృతివైపరీత్యాలను ప్రభుత్వ వైఫల్యంగా చూపడం నీచం

## వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరిత్యాలను, వర్షాభావ పరిస్థితులను ప్రభుత్వ వైఫల్యంగా చూపాలని ప్రతిక్షనేతలు కెసిఆర్ హరీష్‌రావులు ప్రయత్నించడం వారి నీచమైన స్థాయిని తెలుస్తుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది డిసెంబర్ 7,2023 అంటే అప్పటికే వర్షాకాలం అయిపోయింది అప్పటికే నాగార్జునసాగర్‌లో నీళ్ళు లేని కారణంగా మొదటి పంటకు నీళ్ళు మీరు ఇవ్వలేదు అని తుమ్మల గుర్తుచేశారు. రెండో పంటకు నీళ్ళు ఇవ్వాలని హేతుబద్ధత లేని డిమాండ్‌లు చేయడం మీ దుర్బుద్ధికి తార్కారం కాదా అని ఆయన ప్రశ్నించారు. వందరోజుల ప్రభుత్వంపై నీళ్ళకొరతను రుద్దాలనుకోవడం మీ నీచమైన బుద్ధికాక ఇంకేమనుకోవాలని ఆయన ప్రశ్నించారు.

అనుమతులు లేకుండా అదికారులు చెప్తున్న వినకుండా, పక్క రాష్ట్రాలు నీటని తరలిస్తున్నా కళ్ళుమూసుకొని రిజర్వాయర్లు ఖాళీ చేసిన ప్రబుద్దులు మీరు కాదా అని బిఆర్ఎస్ నేతలను తుమ్మల నిలదీశారు. నీటి నిర్వహణమీద కనీసం దృష్టిపెట్టలేదు మంచినీటికోసం పక్కరాష్ట్రాన్ని అభ్యర్థించాల్సిన దుస్థితి నెలకొంది. రైతుబంధు పథకం మే మాసం వరకు ఇచ్చిన ఘనత సొంతం చేసుకున్న ప్రభుత్వం మీది అని ఆయనవిమర్శించారు. రైతుబంధు పథకం పేరుతో విత్తనాల సబ్సిడి,ఉత్పాదకాల సబ్సిడి, యాంత్రీకరణ,డ్రిప్ స్ప్రింక్లర్‌మీద సబ్సిడి ఎత్తివేసి చిన్న సన్నకారురైతులకు కోలుకోని దెబ్బతీశారు అని అన్నారు. గోదావరి వరదల కారణంగా సర్వం కోల్పోయిన వారికి వెయ్యికోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి వెయ్యిరూపాయలు కూడా ఇవ్వని ప్రభుత్వం మీదకాదా అని ఆయన నిలదీశారు. ప్రకృతి వైపరిత్యాల కారణంగా నష్టపోయిన రైతులను మీరు ఏనాడైనా గత తొమ్మిదిన్నర ఏళ్ళలో ఆదుకున్నారా అని అన్నారు.

పంటభీమా ఎత్తివేశావు గొప్పపథకం తెస్తా అని ప్రగల్భం పలికావు ఏమైంది అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కోసం బ్యాంకు గ్యారెంటీలు తెచ్చి 50వేల కోట్లు అప్పచేశావు, ఉచిత విద్యుత్ అని అధిక ధరకు విద్యుత్ కొన్నావు. ఎంతటి నికృష్టుడైనా వర్షాభావం వైపరిత్యాలను రాజకీయాలకు వాడుకోడు అని ఆయన అన్నారు. పంటభీమా పథంక రూ2500 రైతుల ప్రీమియం చెల్లించి ఒక్కరైతు కూడా నష్టపోకుండా చేస్తాం అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలలో అక్కడో ఇక్కడో మీ పట్ల కొంత గౌరవం ఉన్నదానిని కూడా చంపుకోకండి అని కెసిఆర్‌కు తుమ్మల నాగేశ్వరరావు సలహా ఇచ్చారు.

# ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రంలోనే అగ్రగామి రాజన్న సిరిసిల్ల



జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 31, ప్రభాత వార్త:** గ్రామ పంచాయతీలలో ఆస్తి పన్ను వసూ ళ్లలో రాజన్న సిరి సిల్ల జిల్లా రాష్ట్రం లోనే అగ్రగామిగా నిలిచిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. మార్చి 30 నాటికి వసూల్ చేసిన ఆస్తి పన్ను వివరాల నివేదిక ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయితీ పరిధిలో 7 కోట్ల 5 లక్షల రూపాయల ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా కాగా 6 కోట్ల 92 లక్షల రూపాయలు వసూలుచేసి 98.19 శాతం ఆస్తి పన్ను వసూల్ చేయడం జరిగిందన్నారు.

రాష్ట్రంలోనే అత్యధిక శాతం ఆస్తి పన్ను వసూల్ చేసిన జిల్లాగా రాజన్న సిరిసిల్ల మొదటి స్థానంలో ఉన్నదని పెండింగ్‌లో ఉన్న 13 లక్షల ఆస్తి పన్ను వసూలు చేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఇదే స్పూర్తితో రాబోయే సంవత్సరంలో సైతం చూపాలని కలెక్టర్ పెర్కొన్నారు. ప్రజలు సకాలంలో ఆస్తిపన్ను చెల్లించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆస్తి పన్ను వసూలుకు కృషి చేసిన పంచాయితీ శాఖకు చెందిన అధికారులు, సిబ్బందికి సహరించిన ప్రజలకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# బిసిలకు అన్యాయం చేస్తున్న అన్ని పార్టీలు

## వారికి రాజ్యాంగబద్ధ హక్కులు కావాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** దేశంలోని రాజకీయ పార్టీలన్నీ దేశ జనాభాలో సగానికిపైగా



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

ఉన్న బిసిలకు అన్యాయం, మోసం చేస్తున్నాయని, బిసిలకు భిక్షం వద్దని, రాజ్యాంగ బద్ధమైన హక్కుల కావాలని రాజ్య సభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్‌తోసహా అన్ని పార్టీలు బిసిలకు జనాభా ప్రకారం టిక్కెట్లు కేటాయించలేదని, తీరని అన్యాయం చేశాయని ఆయన ధ్వజమెత్తారు.

ఆదివారం కాచిగూడలో జరిగిన బిసిల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి జాతీయ బిసి యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. తమ డిమాం డ్లను ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న పార్టీలకు బిసిల మద్దతు ఉంటుందని, లేని పార్టీలను చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు బిసిలకు 50 శాతం సీట్లు కేటా యించాలని, పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, పంచాయతీరాజ్ సంస్థలలో బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని 34 శాతం నుంచి 56 శాతంకు పెంచాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని, త్వరలో జరిగే జనగణనలో కులగణన చేపట్టాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సమావేశంలో బిసి నాయకులు నీల వెంకటేష్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్, ఉదయ్‌నేత, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ధాన్యం కొనుగోళ్లు

## రాష్ట్రవ్యాప్తంగా 7,149 కేంద్రాల ఏర్పాటు

## యాసంగిలో 75.40 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1వ తేదీ నుండి వీటి కొనుగోళ్లను అధికారులు ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల్లో మొత్తం 7,149 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వీటి ద్వారా 75.40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 6.24 లక్షల టన్నులు, జగిత్యాలలో 5.88 లక్షల టన్నులు, నల్లగొండలో 5.26 లక్షల టన్నులు, కామారెడ్డిలో 4.65 లక్షల టన్నులు, మెదక్‌లో 4.38 లక్షల టన్నులు, భువనగిరిలో 4.16 లక్షల టన్నుల మేర అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించారు. అలాగే ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నారాయణ్‌పేట్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో మొత్తం 257 కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నారు. మరోపక్క ముందు వరి కోతలు జరిగే ప్రాంతాల్లో ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. తదుపరి మార్కెట్‌కు వచ్చే ధాన్యం ఆధారంగా దశల వారీగా అన్ని జిల్లాల్లోనూ రైతులకు అందుబాటులో ఉంటేలా ఏర్పాటు చేయనున్నారు.

# నేటి నుంచి తలపెట్టిన టివివిపి ఆసుపత్రుల

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మె విరమణ

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది సోమవారం నుంచి నిర్వహించ తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా తెలిపారు. మూడు నెలలుగా సిబ్బందికి వేతనాలు లేకపోవడంతో ఏప్రిల్ 1 నుంచి సమ్మెకు దిగనున్నట్లు టీవీవీపీ కమిషన్ డా.అజయ్ కుమార్‌కు నోటీసు అందజేశారు. అయితే, ఆజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని ఉద్యోగులకు పెండింగ్ వేతనాల విషయంపై హెల్త్, మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు ఫైనాన్స్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుతో చర్చించి పెండింగ్ బిల్లులు క్లియర్ అయ్యేలా చూశారని తెలిపారు. దీంతో టీవీవీపీ ఆసుపత్రులకు బడ్జెట్ రిలీజ్ చేయడం జరిగిందనీ, ఒకటి రెండు రోజుల్లో కార్మికులందరికీ పెండింగ్ జీతాలు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని డా.అజయ్ తెలిపారు.

కాగా, టీవీవీపీ సిబ్బందికి పెండింగ్ వేతనాలను విడుదల చేసినందుకు మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు ఫైనాన్స్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, టీవీవీపీ కమిషనర్ డా.అజయ్ కుమార్‌కు యూనియన్ నాయకుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా నరసింహా తెలిపారు.

# వందరోజుల పాలన అట్టర్‌ఫ్లాప్!

## సాగునీరే కాదు - తాగునీరు కూడా కరవే

## పాలేరు రిజర్వాయర్‌ను ఎండబెట్టారు

## పాలేరు పర్యటనలో బిఆర్ఎస్ నేతలు



పాలేరును సందర్శించిన బిఆర్ఎస్ నేతలు

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వంద రోజుల పాలన అట్టర్‌ఫ్లాప్ అయిందని బిఆర్ఎస్ తాజా మాజీ ఎంపీ ప్రస్తుత ఆ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం ఆయన జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ జిలా ్ల బిఆర్ఎస్ అద్యక్షులు తాతా మధుసూదన్‌రావు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య తదితరులు ఆయనకు స్వాగతం పలికి నామతో కలిసి పాలేరు రిజర్వాయర్‌ను సందర్శించారు. అదే విధంగా ఎండిపోయిన వరి పంటను వారు పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయని ఆరోపించారు.రైతులకు ఎటువంటి మేలు జరగడం లేదని రైతు భరోసాతో సహా రైతులకు అందాల్సిన సహాయం ప్రభుత్వం నుంచి అందడం లేదని వారు పేర్కొన్నారు. పాలేరు డివిజన్‌లో ఎండిపోతున్న పంటలను రక్షించడానికి కనీసం ఒక తడి నీరు ఇవ్వాల్సి ఉందని కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నోటికాడికి వచ్చే పంట పూర్తిగా ఎండిపోయిందని వారు అన్నారు. పాలేరు జలాశయాన్ని ఇప్పటికే సాగర్‌జలాల ద్వారా నింపి ఉంటే కనీసం పాలేరు పాత కాలువ పరిధిలో పోలాల్లోని పంట రైతులకు దక్కేది అని వారు అభిప్రాయపడ్డారు.రిజర్వాయర్ డెడ్ స్టోరేజికి వచ్చినప్పటికి సాగర్ నీటితో నింపే ప్రయత్నం జరగడం లేదని దీనివల్ల తాగునీటి సమస్య కూడా తలెత్తిందని వారు పేర్కొన్నారు.వెంటనే సాగర్ జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాగర్ జలాలతో పాలేరు జలాశయం నింపాలంటూ ఆ పార్టీ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించారు. ఇబ్బందుల్లో ఉన్న రైతుల్ని ఓదార్చేందుకే తాము వచ్చినట్లు వారు రైతులకు తెలిపారు.ఖమ్మంజిల్లా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఆదివారం ఆయన ఖమ్మం జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దాదాపు ఆదివారం నామ పర్యటనతో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్ది ప్రారంభించి నట్లయింది. రైతుల సమస్యలపై మాట్లాడిన నామ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓట్లు వేసి గెలిపించాలని అప్పుడే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ శాసనసభ్యురాలు చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం, లౌకికవాద రక్షణే మా విధానం

## రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బిజెపి

## సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు



ప్రసంగిస్తున్న సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 31, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, నీతినిజాయితీని రక్షించుకోవడమే మా ప్రధాన పోరాటమని సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆదివారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లోని ఎంబిభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో రాఘవులు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో రాజ్యాంగ మౌలిక విలువల పునాదులను ధ్వంసం చేస్తున్నదని, దాన్ని కాపాడుకోకపోతే ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించలేమని, ఫలితంగా దేశభవిష్యత్తు అంధకారంలోకి పడి పోతుందన్నారు. దేశాన్ని రక్షించు కోవడం కోసమే ప్రతిపక్షాలు ఇండియా కూటమిలో ఉన్నాయన్నారు. బిజెపి మతోన్మాద విధానాలను ప్రశ్నిస్తూ విస్తారంగా దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు వివరిం చారు. బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలను కకావికలం చేస్తోందని, రాజ్యాంగ వ్యవస్థలను ప్రయోగించి భయభ్రాంతులకు గురిచేస్తోందని అన్నారు. ప్రతిపక్ష నాయకుల ఫిరాయింపులను ప్రోత్సహించి వారికి బిజెపి టికెట్లు ఇస్తోందన్నారు.

దేశంలో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలని, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఆపరేషన్ ఆకర్ష పేరుతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి అదే పంథాతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అప్రజాస్వామికమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు ఎస్.వీరయ్య అన్నారు. మేడిగడ్డ కుంగిపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మరమ్మత్తుతు చేపట్టాలంటే బిఆర్ఎస్ పార్టీ అంటుంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు పగుళ్ల ఉన్నాయని కాంగ్రెస్ నాయకులంటున్నారని వివరించారు. రాష్ట్రంలో వేసవితోపాటు కరువు ప్రారంభమైందని, కరువు పీడిత ప్రాంతాల్లో ఒక్క మంత్రి పర్యటించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతా రాములు, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, టి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పర్రెతండా చెక్‌పోస్ట్ వద్ద కెసిఆర్ బస్సు తనిఖీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 31:** బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కెసిఆర్ బస్సును పోలీసులు ఆదివారంనాడు తనిఖీ చేశారు. దేవరప్పుల మండలం ధరావత్ తండాలోఎండిపోయిన పంటలను పరిశీలించిన అనంతరం సూర్యాపేట వైపునకు బయలుదేరారు. ఈ తరుణంలోనే కెసిఆర్ ప్రయాణిస్తున్న బస్సును పోలీసులు తనిఖీ చేశారు. సూర్యాపేట జిల్లా ఈదుల పర్రె తండా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద కెసిఆర్ వాహనాన్ని ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు కెసిఆర్ పూర్తిగా సహకరించారు. కెసిఆర్ వాహనంతో పాటు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్ చేశారు. తనిఖీకి సహకరించిన కెసిఆర్‌కు పోలీసులు ధన్యవాదాలు తెలిపారు. తనిఖీ అనంతరం కెసిఆర్ ఎండిన పంటలను పరిశీలించేందుకు వెళ్లారు.



## మహిళా రైతుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 31:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ధరావత్ తండాలో ఎండిన పంటలను బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పరిశీలించారు. బాధిత రైతులతో ఆయన మాట్లాడారు. దుఃఖంలో ఉన్న రైతులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాలుగు బోర్లు వేసినా చుక్కనీరు రాక నాలుగు ఎకరాల పంటను కోల్పోయిన మహిళ రైతు అంగోతు సత్తెమ్మ కెసిఆర్ ఎదుట తన గోడును వెళ్ల బోసుకున్నారు. బోర్లు వేసి నీళ్లు రాక పంటలు ఎండిపోయి దాదాపు రూ.4లక్షల నుంచి రూ.5లక్షల వరకు అప్పు అయ్యిందని కెసిఆర్ ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు.

తన కొడుకు పెళ్లి పెట్టుకున్నానని పంట ఎండిపోవడంతో చేతిలో చిల్లి గవ్వలేక ఎంతో ఇబ్బందులు పడుతున్నామని సమస్యను ఏకరువు పెట్టారు. స్పందించిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్... సత్తెమ్మ కుమారుడి వివాహ ఖర్చు నిమిత్తం రూ.5లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. రైతులు ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు

# కజకిస్తాన్ రాయబారికి 'ది మెడల్ ఆఫ్ ఆనర్' పురస్కారం

**హైదరాబాద్, మార్చి 31:** కాన్సులర్ డే సందర్భంగా కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్‌మీర్ నాసిర్ ఆలీఖాన్‌కు 'ది మెడల్ ఆఫ్ ఆనర్' పురస్కారం ప్రదానం చేసారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చేతులమీదుగా కజకిస్తాన్ గౌరవ కాన్సులర్‌కు కాన్సులర్ డే సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందచేసారు. గౌరవ కాన్సులర్ కార్ప్స్ డిప్లొమాటిక్ ఇండియా (హెచ్‌సిసిడి ఇండియా) ఆధ్వర్యంలో చెన్నైలోని ఐటిసి గ్రాండ్‌చోళాలో కాన్సులర్‌డే 2024ని ఘనంగా నిర్వహించారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వచ్చేసారు. దౌత్యవిభాగంలో అత్యున్నత సేవలు అందించినవిశిష్ట వ్యక్తులకు హెచ్‌సిసిడి ఇండియా ప్రతి ఏటా ఇచ్చే ది మెడల్ ఆఫ్ ఆనర్ పురస్కారం అందచేస్తారు.

1995లో స్థాపించిన ఈ సంస్థ భారత్, ఇతర ప్రపంచదేశాల్లో గౌరవ కాన్సులర్ అధికారులమధ్య పరస్పర అవగాహనను పెంపొందించడం, సంబంధాలను మరింతగా బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేస్తోంది. వివిధ దేశాల కాన్సులర్ల ఆలోచనలు, అవగాహన, కార్యాచరణ, సూచనలను పరస్పరం పంచుకోవడంద్వారా అంతర్జాతీయ సంబ ంధాల్లో గౌరవ కాన్సుల్స్ పాత్రను మరింత మెరుగు పరుచుకునేందుకు ఈ సంస్థ కృషిచేస్తోంది.

ఇందులోభాగంగా ఈ ఏడాది నిర్వహించే కార్యక్రమం తమిళనాడులోని ఐటిసి చోళాలో నిర్వహించారు. వివిధ దేశాలమధ్య దౌత్యసంబంధాలు, సాంస్కృతిక వారసత్వ పరస్పర మార్పిడి, ఆర్థిక పరస్పర సహకారం వంటివాటిపై కృషిచేసే జాతీయ అంతర్జాతీయ ప్రముఖులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే దిశగా ఈ హెచ్‌సిసిడి ఇండియా పనిచేస్తుందని సంస్థ ప్రకటించింది.



చెన్నై ఐటిసి చోళాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో హెచ్‌సిసిడి ఇండియా ప్రతినిధులు కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ మీర్‌నాసిర్ ఆలిఖాన్‌కు 'ది మెడల్ ఆఫ్ ఆనర్' పురస్కారం అందచేస్తున్న దృశ్యం

# చంద్రాయపాలెంలో పోడు పోరు

**పోలీసులపై గిరిజనుల దాడి**

**సిఐతోపాటు నలుగురు కానిస్టేబుళ్లకు గాయాలు**

**పోరులో మూడు గ్రామాలకు చెందిన 100 మంది గిరిజనులు**

**దాడి వెనుక ముగ్గురు కీలక వ్యక్తులు**

**సత్తుపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం,బగ్గపాడు పంచాయతీలోని చంద్రాయపాలెం సమీపంలో పోడు పేరుతో గిరిజనులకు మరియు పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర రూపం దాల్చింది. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. వన సంరక్షణ సమతులు (విఎస్ఎస్) భూములు చేసుకుంటున్న చంద్రాయపాలెం గిరిజనుల భూముల్లోకి సమీప మూడు గ్రామాలైన బుగ్గపాడు రుద్రాక్షపల్లి, గాంధీ నగర్, రుద్రాక్ష నగర్‌కు చెందిన గిరిజనులు ఆక్రమణలకు దిగడంతో ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న సిఐ టి. కిరణ్‌తో పాటు నలుగురు సిబ్బంది ప్రదేశం వద్దకు వెళ్లి సద్ది చెప్పేందుకు ప్రయత్నించడంతో పై మూడు గ్రామాలకు చెందిన గిరిజనులు దాదాపు 100 మందికి పైగా పోలీసులను చుట్టు ముట్టి కర్రలు చేతబట్టి దాడులకు దిగడంతో ఆ ప్రాంతమంతా యుద్ధ వాతావరణం నెలకొన్న సంఘటన సత్తుపల్లి మండలం, బుగ్గపాడు పంచాయతీ, చంద్రాయపాలెం సమీపంలో ఆదివారం జరిగింది. ఆ ప్రదేశంలో బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, గాంధీనగర్ గ్రామాలకు చెందిన దాదాపు 100 మందికి పైగా గిరిజనులు సిఐ కిరణ్‌ను టార్గెట్ చేసి కర్రలతో దాడి చేయడానికి వెళ్లడంతో పోలీసులు అడ్డగించినా మహిళలు, పురుషులు కర్రలు చేతబట్టి వెంట బడటంతో సిఐ వారి నుండి తప్పించుకునే ప్రయత్నంలో కింద పడటంతో చేతులతో, కర్రలతో గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడుల్లో వెంట వెళ్లిన కానిస్టేబుల్స్ నరేష్, నర్సింహారావు, సత్యనారాయణ, కోటి లపై గిరిజనులు దాడులకు పాల్పడటంతో స్వల్పగాయాలయ్యాయి. గిరిజనులకు సర్ది చెప్పడానికి విశ్వప్రయత్నం చేసినా సిఐని, పోలీసు లను గిరిజనులు లెక్క చేయకుండా దాడులకు పాల్పడంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తత, ఉత్కంఠ పరిస్థితులు నెలకొంది. ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1. గంట వరకు దాదాపు 2 గంటల పాటు గిరి జనులకు, పోలీసులకు మధ్య తీవ్ర స్థాయిలో గలాట నెలకొంది. సిఐని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లడానికి సిబ్బంది ఎక్కించుకునే ప్రయత్నం చేయగా, గిరిజన మహిళలు కొందరు అడ్డు తగిలి సిఐ నిలిపి దుర్భాష లాడటం వంటి విడియోలు వైరల్ అయ్యాయి.



ద్విచక్ర వాహనం పడేసి అడ్డగించిన గిరిజన మహిళలు

### దాడి వెనుక ముగ్గురు కీలక వ్యక్తులు?

మండలంలోని బుగ్గపాడు పంచాయతీ, చంద్రాయపాలెం సమీ పంలోని ఫారెస్టుకు చెందిన దాదాపు 400 ఎకరాల భూమిని వన సంరక్షణ సమతులతో పేరుతో చంద్రాయపాలెంకు చెందిన గిరిజనులు కొంతకాలం నుండి వన సంరక్షణ సమితిలో సాగు చేసకుంటున్నారు. ఈ ప్రదేశంలో విఎస్ఎస్‌కు చెందిన 25 ఎకరాల ఖాళీ భూమిని బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, గాంధీనగర్‌కు చెందిన గిరిజనులు ఆక్రమణకు దిగడానికి వస్తున్నారని చంద్రాయపాలెంకు చెందిన గిరిజనులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. పై మూడు గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది పైగా గిరిజనులు ఈ పోడు భూముల ఆక్రమణకు బుగ్గపాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు మరియు సమీపంలోని సరోజినిపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వీరి వెనుక ఉండి కీలక పాత్ర పోషిస్తున్నారని చంద్రాయపాలెం గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ దాడులకు పాల్పడిన పైమూడు గ్రామాలకు చెందిన వ్యక్తుల్లో 30 మంది గిరిజనులపై పోలీసులు ఆదివారం కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ దాడుల వెనుక కీలక పాత్ర పోషించిన ముగ్గురులో ఇద్దరు గిరిజన యువకులు కాగా, మరో వ్యక్తి అగ్ర కులానికి చెందిన వారిగా విఎస్ఎస్‌కు చెందిన గిరిజనులు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఇందులో ముగ్గురులో ఒక వ్యక్తిని అదుపు లోకి తీసుకోగా, మరో ఇద్దరు వ్యక్తుల కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలిసింది.

### పోలీసుల దాడిపై ప్రభుత్వం ఆరా

సత్తుపల్లి మండలంలోని చంద్రాయపాలెం గ్రామంలో విధి నిర్వహణలో ఉన్న సిఐ, నలుగురు కానిస్టేబుల్స్‌పై గిరిజనులు దాడికి పాల్పడిన సంఘటన ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీస్తున్నట్లు సమాచారం. అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సొంత మండలమైన దమ్మపేట సరిహద్దు గ్రామంలో ఈ సంఘటన జరిగింది. సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఆయన ఈ సంఘటనపై పూర్వపరాలను పరిశీలించి చట్టాన్ని చేతిలోకి తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రభుత్వం ఆరాతీసి చర్యలు తీసుకునేదిశగా సాగుతుందని తెలిసింది.

# 'బ్రాండ్' మాయ!

>> పరమైన నిర్ణయం తీసుకొంది. ఆధార్ కార్డు ద్వారా ప్రతి వ్యక్తికి పది కిలోల బియ్యం ఇతర నిత్యావసరాలు ఆధార్‌కార్డుకు కిలో గరిష్ఠపమాణంలో తక్కువ ధరకు అందిస్తారు. ఇక్కడి వరకు భాగానే ఉన్నా ఆచరణలో పూర్తిస్థాయిలో విఫలమవుతుంది. బారత్ బ్రాండ్ సరుకులపై వినియోగదారులకు సమాచారం లేదు. అవి ఎక్కడ విక్రయిస్తారో కూడా వివరాలు లేకపోవడంతో పేద మధ్యతరగతి వినియోగదారులు ఈ అవకాశం ఉపయోగించుకునే అవకాశం లేకుండా పోతున్నది. ఆసిఫాబాద్ పట్టణంలో ఒక దుకాణంలో,నిజామాబాద్‌లో కరీంనగర్ పట్టణంలో ఒక పేరొందిన దుకాణాలలో అడపదడపా విక్రమయిస్తున్నారు, ఈ బియ్యం వచ్చిన స్టాక్ ఆన్‌లైన్ విక్రయాలకే సరిపోతున్నాయి.పేదలు మధ్యతరగతి ప్రజలు రైతుబజార్లు, కిరణా దుకాణాలలో కొనుగోలు చేస్తారు కానీ పెద్దపెద్ద మాల్స్‌కు వెళ్లే తాహతు లేనివారు ఈ బియ్యం కొనుగోలు చేయలేకపోతున్నారు. కరీంనగర్‌లో సంచార వాహనాలలో భారత్‌బ్రాండ్ నిత్యవసరాలువిక్రయిస్తున్నారు. భారత్ బియ్యం సన్నరకాలు కావడంతో అవగాహన కలిగిన వినియోగదారులు వాటిని కొనుగోలు చేస్తున్నారు. వాహనాలలో సంచారం చేస్తూ కొన్ని చోట్ల భారత్‌బ్రాండ్ సరకులు విక్రయిస్తున్నారు. సంచార మార్కెట్‌వాహనం భారత్ బ్రాండ్‌తో వచ్చినప్పుడు అందుబాటులో ఉన్నవారు కొనుగోలు చేసి రాయితీ సరకులు దక్కించుకుంటున్నారు.

**శనగపప్పు గంపగుత్తగా హోల్‌సేల్ డీలర్లకు విక్రయం**

శనగపప్పు నాణ్యతను బట్టి బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో రూ.90నుంచి 110లకు విక్రయిస్తున్నారు.భారత్‌బ్రాండ్ కింద విక్రయించే శనగపప్పు 60రూపాయలకు కిలో విక్రయిస్తున్నారు. భారత్ బ్రాండ్ శనగపప్పును గంప గుత్తగా హోల్‌సేల్ వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**భారత్‌బ్రాండ్ సంచిలో దొడ్డు బియ్యం**

రూ.29రూపాయలకు సన్నబియ్యం భారత్ బ్రాండ్‌పేరుతో విక్రయిస్తామని కేంద్రప్రభుత్వ సంస్థలు ప్రకటించాయి. మార్కెట్‌లో సన్నబియ్యం ధర కిలో 70రూపాయలు ఉండటంతో చాలా కొంత మంది భారత్‌రైస్ ఆధార్‌కార్డు చూపి ప్రతి వ్యక్తికి పదికిలోల చొప్పున ఇద్దరు ఉన్న కుటుంబం రెండు బస్తాలను కొనుగోలు చేసుకుంటున్నారు. ఒక్కో బస్తాకు 290 రూపాయలు ధర చెల్లించి కొనుగోలు చేసి విప్పితే అందులో దొడ్డుబియ్యం రేషన్‌వే ఉంటున్నాయి.

**భారత్ బ్రాండ్ సరుకులపై కొరవడిన పర్యవేక్షణ**

భారత్‌బ్రాండ్ నిత్యవసరాలు కేంద్రప్రభుత్వం సరఫరా చేస్తున్నా వినియోగదారుడికి అవి అందడం లేదు. కేంద్రప్రభుత్వం పంపే భారత్‌బ్రాండ్ సరకు ఎక్కడ ఏ ప్రాంతాల్లో విక్రయిస్తారనే సమాచారం అధికారులకు కూడా లేదు. ఎంత సరుకు జిల్లాలకు వస్తుందనేది కూడా తెలియదు. పర్యవేక్షణ లేకపోవడంతో ఒకటి రెండురోజుల్లో విక్రయించినట్లు నటించి రాష్ట్రవ్యాప్తంగా ఆ సరుకులు నల్లబజారుకు తరలిస్తున్నట్లు పేద మధ్యతరగతి ప్రజలు అపోహపడుతున్నారు.

# వరుసగా రెండు విజయాలు సాధించిన చెన్నైకి ఢిల్లీ షాక్

## 20 పరుగుల తేడాతో విజయం




**విశాఖపట్నం, మార్చి 31, ప్రభాతవార్త:** ఏడీసీఏ వేదికగా చైన్నైతో జరుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ భారీ స్కోరు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. టాప్-3 బ్యాటర్లు పృధ్వీ షా (45) , డేవిడ్ వార్నర్ (52) , రిషభ్ పంత (51) చేశారు. టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్ బ్యాటింగ్ ఎంచుకున్నారు. రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్) రచిన్‌రవీంద్ర, అజింక్యరహానె, డెరిల్ మిచెల్, రవీంద్ర జడేజా, సమీర్ రిజ్వీ, మహేంద్ర సింగ్ ధోనీ, దీపక్ చాహర్, మతీశా పతిరన, తుషార్ దేశ్‌పాండే, ముస్తాఫీజుర్ రెహ్మాన్ టాస్ గెలుచుకున్న ఢిల్లీ బ్యాటింగ్ ప్రారంభించిన తరువాత ఓపెనర్లుగా వృధ్వీ షా వార్నర్ గ్రౌండ్‌లోకి దిగారు. మొదటి ఐదు బంతుల్లో మూడు రన్స్‌రాగా చివరి బంతికి డేవిడ్ వార్నర్ (4) బౌండరీ బాదాడు. తుషార్ దేశ్‌పాండే కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు రెండు ఓవర్‌లో మూడు సింగిల్స్ మాత్రమే ఇచ్చాడు. 2 ఓవర్లకు ఢిల్లీ స్కోర్ 10 పరుగులు చేశారు. దీపక్ చాహర్ వేసిన ఐదో ఓవర్‌లో మూడో బంతికి సిక్స్ బాదిన అతను తర్వాత రెండు బంతులను బౌండరికీ పంపాడు. ఈ ఓవర్‌లో మొత్తం 18పరుగులు వచ్చాయి. వృధ్వీషా కూడా దూకుడు పెంచాడు ముస్తాఫిజుర్ రెహ్మాన్ వేసిన ఆరో ఓవర్ హ్యాట్రిక్ ఫోర్లు చేశారు. దీంతో 7 వ ఓవర్లుకు ఢిల్లీ స్కోరు 75 పరుగులకు చేరుకుంది. డేవిడ్ వార్నర్ 32 బంతుల్లోనే అర్ధ శతకం అందుకున్నాడు. జడేజా వేసిన తొమ్మిదో ఓవర్‌లో మొదటి బంతికి సిక్స్ బాదిన అతడు తర్వాత రెండు సింగిల్స్ తీసి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తరువాత 35 బంతుల్లో 52 పరుగులు చేసి ఔటయ్యాడు. ముస్తాఫీజుర్ వేసిన పదో ఓవర్‌లో మూడో బంతికి వార్నర్ రివర్స్ స్కూప్ షాట్ అడగా పతిరన గాల్లోకి ఎగిరి ఒంటిచేత్తో క్యాచ్ పట్టడంతో వార్నర్ వెనుదిరిగాడు. వృద్వీషా 27 బంతుల్లో 43 పరుగులు చేసి ఔటయ్యాడు, ఈ వ్యాచ్‌లో వృధ్వీ షా క్యాచ్ పట్టడం ద్వారా ధోనీ టీ20 ల్లో 300 డిస్మిసల్స్ (క్యాచ్‌లు ,స్టంపౌట్‌లు) పూర్తి చేశారు. దీంతో ఢిల్లీ బ్యాటర్లు నిలకడగా ఆడుతుండగా 15 ఓవర్లకు స్కోరు 134 పరుగులు చేయగా 4 వికెట్లు కోల్పోయారు. రిషభ్ పంత్ 32 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు చేయ్యాగా 51 పరుగులు చేసి ఔటయ్యాడు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది ఆ జట్టులో టాప్ -3 బ్యాటర్లు వృధ్వీ షా 27 బంతుల్లో 4 ఫోర్లు , 2 సిక్స్‌ల తో 45 పరుగులు చేశారు. డేవిడ్ వార్నర్ 35 బంతులల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు తో 52 పరుగులు, రిషబ్ పంత్ 32 బంతులల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు లతో 51 పరుగులు చేశారు.

**చెన్నై టార్గెట్ 192 పరుగులు**

ఢిల్లీ నిర్దేశించిన 192 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన చైన్నైకి తొలి ఓవర్‌లోనే గట్టి షాక్ తగలింది. ఖలీల్ అహ్మద్ వేసిన మొదటి ఓవర్ చివరి బంతికి రుతురాజ్ గైక్వాడ్(1) వికెట్ కీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్‌య్యాడు. 3వ ఓవర్‌లో చెన్నై రెండో వికెట్ కోల్పోయింది. అప్పటికి 7 పరుగులకు 2 వికెట్లు కోల్పోయారు. చెన్నై బ్యాటర్లు దూకుడు పెంచారు. 10వ ఓవర్‌లో చెన్నై మూడో వికెట్ కోల్పోయింది. డారిల్ మిచెల్ ఔటయ్యాడు. తరువాత అజింక్య రహానె దూకుడు పెంచాడు. మిచాల్ మార్ష్ వేసిన 12 ఓవర్‌లో 14 పరుగులు రాగా రహానె 45 వరుసగా రెండు ఫోర్లు బాది అర్ధ శతకానికి చేరువయ్యాడు. 13 ఓవర్ తరువాత చెన్నై సోరు 101 పరుగులుకు చేరుకుంది కానీ రహానె 30 బంతుల్లో 45 పరుగులకు ఔటయ్యాడు. అప్పటికి చెన్నై సగం వికెట్లు కోల్పోయింది చెన్నై సాధించాల్సిన రన్‌రేట్ అంతకంతకూ పెరిగిపోతుంది. శివమ్ దూబె ఔటయ్యాడు తరువాత ధోనీ క్రీజులోకి వచ్చాడు. ధోనీ క్రీజులోకి రావడంతోనే ఎదుర్కొన్న తొలి బంతినే బౌండరీకి పంపాడు. 17 ఓవర్లుకు 134 పరుగులు చేయాగా 6 వికెట్లు కోల్పోయారు. ధోనీ దూకుడుగా ఆడాడు. చెన్నై ఓటమి ఖయమైంది 19 వ ఓవర్‌లో ఆ జట్టు ఐదు పరుగులే వచ్చాయి. ఆట ముగిసే సమయానికి 171 పరుగులకు 6 వికెట్లు కోలో ్పయారు.

# వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్టు!

**కెసిఆర్ పొలం బాటపై టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 31:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పొలం బాట పేరుతో రైతుల వద్దక వెళ్తుంటే చాలా విచిత్రంగా ఉందని టిసిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ మండిపడ్డారు. వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు పోయినట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఆదివారం సాయంత్రం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏనాడైనా పంటల బీమా డబ్బులు కానీ, కరువు,వరదలు వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోయిన సందర్భంగా ఏనాడైనా కెసిఆర్ రైతుల వద్దకు పోయారా అని ఆయన ప్రశ్నించారు. అధికారం పోయాక ఇప్పుడు రైతులు గుర్తొచ్చారా అని ఆయన ప్రశ్నించారు. రైతుబంధు,పంటల భీమా గురించి కెసిఆర్ అన్ని అబాద్దాలు మాట్లాడుతున్నారని, కెసిఆర్ మాయ మాటలు ఇంకా తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వరి వస్తే ఉరి వేసినట్లే అని రైతులను భయపెట్టి కెసిఆర్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వరి పంటలను చూసారని పేర్కొన్నారు. కరువుకు కారణం కాంగ్రెస్ అని కెసిఆర్ మాట్లాడటం ఆయన దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని పేర్కొన్నారు.

## హైదరాబాద్ నుంచి అయోధ్యకు డైరెక్ట్ విమానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 31:** బలరాముడి దర్శనానికి అయోధ్యకు వెళ్లే భక్తులకు శుభవార్త... హైదరాబాద్ నుంచి అయోధ్యకు డైరెక్ట్ విమాన సేవలు అందుబాటులోకి రానున్నాయని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. విమాన సర్వీసును ప్రారంభించాలని ఫిబ్రవరి 26న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు లేఖ రాశామని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సింధియా... వాణిజ్య విమానయాన సంస్థలతో మాట్లాడినట్లు వివరించారు. ఏప్రిల్ 2 నుంచి వారానికి మూడు రోజులు(మంగళ,గురు,శనివారాలు) హైదరాబాద్ నుంచి అయోధ్యకు స్పైస్ జెట్ సర్వీసులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఉదయం 10 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12.45 గంటలకు అయోధ్య చేరుకుంటుంది. అక్కడి నుంచి మధ్యాహ్నం 01.25 గంటలు తిరిగి వస్తుంది.

# సర్కార్ మెడలు వంచుతాం

>> విఫలమైందన్నారు. ఫలితంగా 15లక్షల ఎకరాల్లో యాసంగి వరిపైర్లు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది వానాకాలం యాసంగిలో రెండు సీజన్‌లలో ఆశించిన స్థాయిలో వరి దిగుబడి రాకపోవడంతో రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారన్నారు.. రైతుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరు సాగిస్తామని రైతుల పక్షాన నిలబడి అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం సూర్యాపేట, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుఃఖంలో ఉన్న అన్నదాతలను చూస్తే ఎంతో బాధకలుగుతుందన్నారు. రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే ఓదార్చడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై పోరు సాగించి రైతులకు న్యాయం చేసేంతవరకు నిద్రపోనని అన్నారు. గడిచిన 8 సంవత్సరాల కాలంలో సాగునీటికి ఎంతో ప్రాధాన్యత కల్పించామన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 24 గంటలు విద్యుత్ ఇచ్చామని, వ్యవసాయాన్ని స్థిరీకరణకు కృషి చేశామన్నారు. సాగునీటి వనరులను పునరుద్ధరించి సాగునీరు అందించామని పేర్కొన్నారు. రైతు బంధు పథకం ద్వారా అదనపు పెట్టుబడి సహాయాన్ని అందించిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యాసంగిలో ఎకరం, రెండు ఎకరాలు ఉన్న రైతులకు మాత్రమే రైతు బంధు సహాయాన్ని అందజేసి చేతులు దులుపుకుందని అన్నారు. రైతు భీమా ద్వారా రైతుల కుటుంబాలకు భరోసా కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. 2014కు ముందు తెలంగాణ రాష్ట్రంలో 30 నుంచి 40 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే దిగుబడి వచ్చిందని బీఆర్ఎస్ పాలనలో రూ.3కోట్ల మెట్రిక్ టన్నుల పైబడి ధాన్యం దిగుబడి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం దిగుబడి పరిస్థితి పంటల పరిస్థితి ఎలా ఉందో అర్థం మవుతుందని అన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు కేసిఆర్ స్పష్టం చేశారు. గడిచిన 100 రోజుల్లో 200ల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు కేసిఆర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ 1గా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఎందుకు ఇలా అయ్యిందో అర్థం కావడం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఏ ఆడబిడ్డా బిందె పట్టుకుని రోడ్లపైకి రాలేదన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఖాళీ బిందెలతో మహిళలకు ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. మిషన్ భగీరథ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రతీ ఇంటికి నీటిని సరఫరా చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథను నిర్వహించడంలో విఫలం కావడంతోనే సాగునీటి గోస ఏర్పడిందని అన్నారు. నీళ్ళ ట్యాంకర్లతో విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్నారని కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. తెలంగాణలో పంట నష్టం వాటిల్లని జిల్లా లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, రైతులు బాధపడుతున్నారని కేసిఆర్ పేర్కొన్నారు. తిరిగి జనరేటర్, ఇన్వేటర్‌లు దర్శనమిస్తున్నాయని అన్నారు.

**కెసిఆర్ ముందు బోరున విలపించిన రైతులు**

కాగా తలాపునే సాగు నీరు నిల్వ ఉన్నా ... అధికారుల అలసత్వంతో నేతల నిర్లక్ష్యంతో సాగునీటిని విడుదల చేయకపోవడంతో చేతికి అందివచ్చిన పంటలు నిట్టనిలువునా ఎండిపోయాయని యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడగ గ్రామరైతులు కేసిఆర్ ముందు బోరున విలపించారు. రేపో... మాపో చేతికి అందాల్సిన పంటలు ఇరిగేషన్ అధికారుల పుణ్యమా అంటూ తమ పంట పొలాలు బీటలు బారి ఎండిపోతున్నా కనికరం చూపే నాధుడే కరువయ్యాడని పలువురు రైతులు కన్నీరు, మున్నీరుగా విలపించారు. ఇదిలా ఉండగా మరిపడగ రెవెన్యూ శివారు సమీపంలో ధరవత్‌తండాలో ఒక రైతు లక్షల రూపాయలు ధారపోసి ఐదు బోర్లు వేసినా చెమట చుక్క రాక చేతికి అందివచ్చిన పంటలు ఎండిపోవడంతో ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి దాపురించిన కనికరం చూపే నాధుడే కరువవ్వడంతో పాటు ఎండిపోతున్న పంటలకు సాగునీరు ఇవ్వాల్సిన అదికారులు చేతులు దులుపుకుంటున్నారని మాజీ ముఖ్యమంత్రి ముందు కన్నీరుమున్నీరుగా విలపించారు.

**అధైర్యపడకండి.. అండగా నేనుంటా..**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొండిచెయ్యి చూపిస్తున్నదని, అధైర్య పడకండి మీకు అండగా నేనుంటానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు భరోసా ఇచ్చారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్‌తండాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేలు, మాజీమంత్రులు, మాజీ ఎమ్మెల్యేల లతో కలిసి పర్యటించారు. కాగా, ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి బస్సులో రోడ్డుమార్గాన జనగామ జిల్లాకు బయలుదేరిన కెసిఆర్‌కు అడుగడుగునా ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ అధినేతకు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కార్యకర్తలు, ధరావత్ తండావాసులు ఘనస్వాగతం పలికారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా గ్రామ పరిధిలో రైతు సత్తెమ్మకు చెందిన పరిసర ఎండిన పంట పొలాలను మాజీ సీఎం కెసిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు ఆంబోతు సత్తెమ్మ మాట్లాడుతూ సాగునీరు అందక ఎనిమిది ఎకరాలలో వేసిన వరిపంట ఆరు ఎకరాలలో ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమార్తె వివాహం చేద్దామనుకున్నామని, కానీ ఇలాంటి నష్టం జరుగుతుందనుకోలేదని, ఇక మీరే మమ్ములను ఆదుకోవాలని కోరారు. మీప్రభుత్వంలోనే పంటలకు సాగునీరు అందిందని తెలియచేయగా కెసిఆర్ స్పందించి పంట ఎండిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా రైతుల తరుపున ఉండి పోరాడుతానని రైతులకు భరోసా ఇచ్చారు. కెసిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పాటు సాగునీటి ప్రణాళిక కొరవడడంతో ఉమ్మడి జిల్లాలో సుమారు మూడులక్షల ఎకరాల్లో పంటలు ఎండినట్లు అంచనాలు తెలుస్తున్నా యన్నారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సత్తెమ్మ కుమార్తె వివాహానికి రూ.5లక్షలు ఆర్థికసాయం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

# మంజుమ్మల్ బాయ్స్ ట్రైలర్ రిలీజ్

సౌబిన్ షాహీర్, గణపతి, ఖలీద్ రెహమాన్ , శ్రీనాథ్ బాసి ప్రధాన పాత్రల్లో చిదరంబరం ఎస్ పొందువల్ దర్శకత్వం వహించిన మలయాల సర్వైల్ థ్రిల్లర్ మంజుమ్మల్ బాయ్స్.. ఇండస్ట్రీ హిట్ అయ్యింది. మలయాళంలో 200 కోట్లకు పైగా గ్రాస్‌తో ఈ ఏడాది ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.. పరవ ఫిలింస్ పతాకంపై బాబు షాహిర్, సౌబిన్ సాహిల్, పాన్ అంటోనీ నిర్మించారు. ఈచిత్రం తమిళంలో కూడ మంచి విజయం సాధించింది.



పాన్ఇండియా ప్రొడక్షన్ హైస్, , మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకుల ముందు ఈ సర్వైవల్ థ్రిల్లర్‌ను తీసుకొస్తున్నారు. తెలుగు వెర్షన్‌ను నవీన్‌యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 6న ఈచిత్రం తెలుగు రాష్ట్రాల్లో విడుదలకానుంది. తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. హ్యాపీ గో లక్కీ యంగ్ ఫ్రెండ్స్ బ్యాచ్ తమిళనాడులోని కొడైకెనాల్‌కు డ్రీమ్ టూర్‌కు వెళ్లారు.. వారు హిల్‌స్టేషన్‌తోపాటు కమల్‌హాసన్ గుణ చిత్రీకరించబడిన డెవిల్స్ కిచెన్ అని పిలవబడే గుణ కేవ్స్‌ను ఎక్స్‌ప్లోర్ చేస్తారు. అయితే దురదృష్టశాత్తూ , స్నేహితుల్లో ఒకరు గుహలోకి లోతైన గుంతల్లో ఒకదానిలో పడిపోతాడు. మిగతావారు భయాందోళనలకు గురవుతారు. మిగతా అంతా ఆ వ్యక్తిని రక్షించే రిస్క్యూ మిషన్ గురించి ట్రైలర్ సూచించినట్టుగా చిత్రం కూడా హోప్. గ్రిల్ గురించి ఉంది.. ఇది నిజమైన కథ ఆధారంగా రూపొందించబడింది.. ఓపెనింగ్ పార్ట్స్ బ్యాచ్ స్నేహాన్ని చూపిస్తే, చివరి సగం భావోద్వేగాలు, థ్రిల్స్‌తో నిండి ఉంటుంది.. దర్శకుడు చిదంబరం అద్భుతంగా తీశారు.. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు వెర్షన్‌కు బ్యాకింగ్ ఇవ్వటంతో సినిమా సేఫ్ హ్యాండ్స్‌లో ఉంది.. డబ్బింగ్‌లోని సూపర్‌లేటివ్ క్వాలిటీ మనకు స్ట్రెయిల్ సినిమా చూస్తున్న అనుభూతిని కల్గిస్తుంది.

# రామ్ మిర్యాలచే 'పైలం పిలగా' ఫస్ట్‌లుక్ పోస్టర్

స్టార్ హీరోలందరికీ అభిమానులుంటారు. అదేవిధంగా సచిన్ టెండూల్కర్, దోనీకి ఉంటారు. కానీ అంబానీకి ఎవరైనా అభిమానులుంటారా? ఒక్కరున్నారు... ఆతనే శివ... 21 ఏళ్ల వయస్సున్న అతను అంబానీకి అరవీర అభిమాని.. ఉద్యోంగం, వ్యవసాయం కాదు. వ్యాపారం చేసి వేలు కాదు. కోట్లు కాదు.. వేల కోట్లు సంపాదించాలని ఇతని ఆశ... అదృష్టానికో, దురదృష్టానికో ఉన్న ఊళ్లోనే ఇతనికి కోట్లు సంపాదించే అవకాశం వస్తుంది. కానీ చీమకు ఏనుగు ఆహారంగా దొరికిన పరిస్థితి. ఎత్తుకెళ్లి పుట్టలో పెట్టుకోలేదు.. తిని అరిగించుకోలేదు.. ఈ లోపు వేట కుక్కలు, హైనాలు, రాంబదుల్లాంటి మనుషులకు, వైకుంతపాళి వ్యవస్థలోని అధికార పాములను తప్పించుకుటంటూ తట్టుకుని ఈ శివ అనే చిరు చీమ.. ఏ నిచ్చెనెక్కి.. ఎ చుక్కలనందుకున్నాడు



చెప్పే హాస్యభరిత వ్యంగం చిత్రం 'పైలం పిలగా'. విలువలేని వ్యవసాయం చేయలేక, వలసపోయి కార్పొరేట్ బానిస అవలేక ఉన్న ఊళ్లోనే.. ఎంట్రప్రెన్యూర్‌గా మారి పది మందికి పని కల్పించి.. అంబానీల లక్షలు, కోట్లు సంపాదించాలని అత్యుత్సాహంతో కలలు కన్న ..ఓ మధ్యతరగతి యువకుడు , పద్మవ్యూహపు మన బ్యూరోక్రసీ వ్యవస్థల సమస్త అవస్థలు పడుతూ, ఏ ప్రస్థం చేరుకున్నాడో చెప్పే హాస్యభరిత చిత్రం పైలం పిలగా.. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ నిర్మాణంలో రామకృష్ణ బొద్దుల, ఎస్‌కె శ్రీనివాస్ నిర్మాతలుగా ఆనంద్ గుర్రం దర్శకత్వం వహించిన చిత్రం పైలం పిలగా.. ఈచిత్రం పోస్టర్, ఫస్ట్‌లుక్‌ను ఇటీవల విజయవాడలోని కెఎల్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో రామ్ మిర్యాల మ్యూజిక్ కన్సర్ట్‌లో విద్యార్థులచేఆవిష్కరణ చేశారు.. ఇన్నోవేటివ్‌గా , ఫన్నీగా ఉన్న ఈ పస్ట్‌లుక్ విద్యార్థుల్లో అమితాసక్తిని కల్గించింది. పిల్ల పిలగాడు వెబ్‌సిరీస్ ఫేమ్ సాయి తేజ హీరోగా, పుష్ప ఫేమ్ పావని కారణం హీరోయిన్‌గా నటించారు. ఈచిత్రంలో డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చి కిరణ్ తదితరులు నటించారు.. చౌరస్తా యశ్వంత్ నాగ్ సంగీతం అందిస్తున్నారు.. ఆరు పాటలను రామ్ మిర్యాల, చిత్ర, శ్రావణ భార్గవి ఆలపించారు.. ఈచిత్రానికి సహనిర్మాతలుగా కృష్ణమనుసూరి, రవి వాషింగ్టన్, విజయ్ గోపు వ్యవహరించారు.

# 'గేమ్ ఛేంజర్' రొమాంటిక్ సాంగ్

స్టార్ డైరెక్టర్ శంకర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రాబోతున్న పాన్‌ఇండియా మూవీ గేమ్ ఛేంజర్.. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమాలో అన్ని రకాల కమర్షియల్ ఎలిమెంట్స్‌ను పెడుతున్నారు దర్శకుడు. వచ్చేనెల్లో మొదలుకానున్న షెడ్యూల్‌లో రామ్‌చరణ్, కియారా ఆద్వానీ మధ్య ఓ రొమాంటిక్ సాంగ్‌ను కూడ షూట్ చేయబోతున్నారు.. ఈ సాంగ్‌లో చరణ్ స్టెప్పులు కూడా చాలా ట్రెండీగా ఉంటాయని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈచిత్రంలో అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర వంటి ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈసినిమాలో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే బెస్ట్ లుక్‌లో కన్పించనున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని నాటు. నాటు.. పాటకు ఆస్కార్ వచ్చిన తర్వాత రామ్‌చరణ్ ఇమేజ్ గ్లోబల్ రేంజ్‌కు వెళ్లింది.. అందుకే దర్శకుడు శంకర్ కూడా చరణ్‌సినిమాను ఆ రేంజ్‌లోనే ప్లాన్ చేస్తున్నారు.. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో బరువైన ఎమోషన్స్‌తోపాటు గ్రాండ్ విజువల్స్ కూడా ఉంటాయని తెలిసింది.




# డబ్బింగ్ కార్యక్రమాల్లో సుహాస్ మూవీ

గత ఏడాది బలగం వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ చిత్రాన్ని నిర్మించిన దిల్ రాజు ప్రొడక్షన్స్, ఇపుడు క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలను రూపొందిస్తున్న ఈనిర్మాణ సంస్థలో డిఫరెంట్ రోల్స్‌తో మెప్పిస్తూ... వెర్సటైల్ యాక్టర్‌గా పేరు తెచ్చుకున్న సుహాస్ హీరోగా ఈసినిమాను నిర్మిస్తున్నారు. . దిల్ రాజు ప్రొడక్షన్




బ్యానర్‌లో ప్రొడక్షన్ నెంబ 4గా తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని మే 24న విడుదల చేస్తున్నారు.. సుహాస్‌కు జోడీగా సంకీర్తన విఫిన్ నటిస్తోంది.. నిర్మాత శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షితా రెడ్డి నిర్మిస్తున్నారు. సలార్ చిత్రానికి డైలాగ్ రైటర్‌గా పనిచేసిన సందీప్‌రెడ్డి బండ్ల ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తునాననరు.. ప్రస్తుతం ఈచిత్రం డబ్బింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఫొటోలను యూనిట్ విడుదల చేసింది.. ఈసినిమా ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న ఒక ఫన్నీ కోర్టు డ్రామగా రాబోతోంది.. ఈచిత్రం ట్రైలర్‌ను త్వరలో ప్రకటిస్తామని నిర్మాతలుతెలిపారు.. ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. విజయ్ బుల్గానిస్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



# 'ఫ్యామిలీ స్టార్' సక్సెస్‌పై నమ్మకంతో ఉన్నాం: దర్శకుడు పరశురామ్ పెట్ల

సకుటుంబ ప్రేక్షకుల్ని మెప్పించేలా సినిమాలు రూపొందించటం కొందరు దర్శకులకే సాధ్యమవుతుంది.. అలాంటి దర్శకుల్లో పరశురామ్ పెట్ల ఒకరు.. సోలో, శ్రీరస్తు శుభమస్తు.. గీత గోవిందం.. లాంటి కఉటుంబ కథా చిత్రాలతో సూపర్‌హిట్స్ అందుకున్నారాయన.. ఇపుడు విజయ్ దేవరకొండ హీరోగా ఆయన రూపొందిస్తున్న కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఫ్యామిలీ స్టార్'. ఈసినిమా ట్రైలర్ రీసెంట్‌గా రిలీజై సినిమాపై మరింత హైప్ పెంచుతోంది.. ట్రైలర్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. పరశురామ్ పెట్ల తనదైన హీరో క్యారెక్టరైజేషన్, మేకింగ్ స్టైల్‌ను ఫ్యామిలీ స్టార్‌లో మరోసారి చూపించ,ఆరు.. ఈసినిమా సక్సెస్‌పై సూపర్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారాయన. అందుకే ఆయన ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో ఐ ఫీస్ట్ లాంటి ఫ్యామిలీ స్టార్ సినిమాను, హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ప్రతి తెలుగు ప్రేక్షకుడు, ప్రతి తెలుగు కుటుంబం కొన్నేళ్ల పాటు గుర్తుంచుకుంటారు అని చెప్పారు.. సమ్మర్‌లో సకుటుంబంగా ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేసే మూవీ అన్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు.. ఫ్యామిలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు.



# విజయ్ దేవరకొండ మూవీ టికెట్ బుకింగ్స్ స్టార్ట్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటించిన ఫ్యామిలీ స్టార్ సినిమా రానున్న శుక్రవారం గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చేందుకు రెడీ అవుతోంది.. ఈ సినిమా టికెట్ బుకింగ్స్ కూడా స్టార్ట్ అయ్యాయి.. టీజర్, లిరికల్ సాంగ్, ట్రైలర్‌తో ఫ్యామిలీ స్టార్ సినిమా పై భారీ హైప్ క్రియేట్ అయ్యింది.. ఇది టికెట్స్ బుకింగ్స్ లోనూ క్లియర్‌గా కన్పిస్తోంది. థియేటర్స్, మల్టీప్లెక్స్ లో టికెట్స్ బుకింగ్ ఫాస్ట్‌గా జరుగుతున్నాయి. హోల్‌సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కాబట్టి ఫ్యామిలీతో కలిసి ఫ్యామిలీస్టార్ చూడాలనుకుంటున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వరి క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు.. ఈ సినిమాను ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు పరశురామ్ పెట్ట రూపొం దించారు.. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ఫ్యామలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న గ్రాండ్‌గా ప్రేక్షకులకు ముందుకు విడుదల చేయనున్నారు మేకర్స్.



# 'భరతనాట్యం' కంటెంట్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది: ఆనంద్ దేవరకొండ

సూర్య తేజ ఏలే డెబ్యూ మూవీ భరతనాట్యం.. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి హీరోయిన్.. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈవేడుకలో




హీరోయిన్ శివాత్మిక, జీవిత రాజశేఖర్, నవదీప్, దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య, విరించి వర్మ, నిర్మాతలు అభిషేక్ అగర్వాల్, మధుర శ్రీధర్, లగడపాటి శ్రీధర్ అతిథులుగా పాల్గొన్నారు. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, భరతనాట్యం ప్రమోషనల్ కంటెంట్ చలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.. క్రైమ్ కామెడీ నా ఫేవరేట్ జోనర్ అని అన్నారు. చాలా ఆసక్తికరమైన కథ అన్నారు. చాలా మంది ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈసినిమాకు పనిచేస్తున్నారని చెప్పారు. వివేక్ సాగర్ చాలా అద్భుతమైన సంగీతం ఇచ్చారన్నారు. నిర్మాతలకు ఈచిత్రం మంచి విజయం అందించాలని కోరుకుంటున్నానని అన్నారు. దాదాపు అందరూకొత్తవాళ్లతో ఈసినిమాను చేశామన్నారు. ఈసినిమా మా అందరి కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిందని, ఈచిత్రం పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో హీరో సూర్యతేజ ఏలే, దర్శకుడు కెవిఆర్ మహేంద్ర, సీనియర్‌నటి జీవితా రాజశేఖర్, హీరోయిన్ శివాత్మిక, హీరోయిన్ మీనాక్షి గోస్వామి, నిర్మాత పాయల్ సరాఫ్, హీరో నవదీప్, దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య, దర్శకుడు విరించి వర్మ, నిర్మాత అభిషేక్ అగర్వాల్, నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి, ధని ఏలే తదితరులు మాట్లాడారు.

# బాబీ డియోల్ మూవీ కోసం భారీసెట్

నటసింహ నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో ఓసినిమా రాబోతోంది.. ప్రస్తుతం ఈసినిమాలోని ఓకీలక యాక్షన్ సీక్వెన్స్ కోసం భారీసెట్స్ వేస్తున్నట్టు తెలిసిందఇ.. ఈ సీక్వెన్స్ విలన్ బాబీ డియోల్ పాత్రతోనే స్టార్ట్ అవుతుందని టాక్.. ఈచిత్రంలో బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. ఏప్రిల్ రెండోవారం నుంచి బాలకృష్ణ, బాబీ డియోల్‌లపై యాక్షన్‌సీక్వెన్స్‌ను చిత్రీకరించనున్నారు.. ఈసినిమాలోని యాక్షన్ విజువల్స్ కూడా వండర్ ఫుల్‌గా ఉంటాయని, ఇప్పటికే దర్శకుడు బాబీ తెలిపారు. ముఖ్యంగా బాలయ్య గెటప్ అండ్ సెటప్ చాలాథ్రిల్లింగ్‌గా ఉంటుందని తెలిసింది. ఈచిత్రంలో ఊశ్వరి రౌతేలా, బాబీ డియోల్, చాందిని చౌదరి ముఖ్యపాత్రల్లో నటిస్తునాననరు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై నాగవంశీ, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.



# డబుల్ క్లెన్సింగ్.. చేస్తున్నారా ?



చర్మ సమస్య ఏదైనఆ చాలాసార్లు డబుల్ క్లెన్సింగ్ తప్పనిసరి అన్న సలహా వినిపిస్తుంది. అంటే ఏంటి? రెండుసార్లు చర్మాన్ని శుభ్రం చేసుకోవడం అనేస్తారా? ఒకరకంగా నిజమే కానీ.. దానికీ ఓ పద్ధతి ఉందని తెలుసా? అదేమిటంటే..

◆ నచ్చిన సబ్బు, ఫేస్‌వాష్‌తో ముఖం కడిగేయడం చాలామంది అనుసరించే పద్ధతి ఇదే! కానీ దీనివల్ల సహజ నూనెలు తరిగిపోవడమే కాదు, చర్మమూ నిర్జీవంగా మారుతుంది. కాబట్టి.. ముందు ఏదైనా ఆయిల్ బేస్డ్ క్లెన్సర్ అంటే క్లెన్సింగ్ ఆయిల్, బామ్‌లు అని దొరుకుతున్నాయి కదా! వాటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అదికూడా నీటితో ముఖాన్ని కడిగాక కాదు. నేరుగా ముఖానికి మర్దనా చేసినట్లుగా రుద్ది, ఆపై గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడిగేయాలి. ఆ తరువాత వాటర్ బేస్డ్ క్లెన్సర్‌తో మరోసారి శుభ్రం చేసుకుంటే డబుల్ క్లెన్సింగ్ పూర్తయినట్లే!

◆. ఆయిల్ బేస్డ్ క్లెన్సర్ చర్మరంధ్రాల్లో లోతుగా పేరుకుపోయిన దుమ్మూధూళీ, మేకప్, సన్‌స్క్రీన్‌లను పూర్తిగా తొలగించేస్తుంది. ఇక వాటర్ బేస్డ్ క్లెన్సర్ తరవాత మనం రాయబోయే సీరమ్, క్రీములు చర్మంలోకి చొచ్చుకొనిపోయి ప్రభావవంతంగా పనిచేయడంలో సాయపడుతుంది.

**.అందరికీ ఒకటేనా? ..** ఆయిల్ బేస్డ్ క్లెన్సర్లను జిడ్డు చర్మం ఉన్నవారూ ఎంచుకోవచ్చు. అయితే వాటర్ బేస్డ్ వాటి విషయంలో మాత్రం చర్మతీరును బట్టి ఎంచుకోవాలి. పొడి, సున్నితమైన, సాధారణ చర్మతత్వం ఉన్నవారు పరిమళాలు మృదువైన రకాలు..క్రీముల రూపంలో ఉన్న ఫేస్‌వాష్‌లు ఎంచుకోవాలి. జిడ్డు యాక్నే ఉన్నవారికి ఫోమ్‌వి సరిపడతాయి.

**ఎవరైనా చేయాల్సిందేనా ? ..** ఆయిల్ బేస్డ్ క్లెన్సర్లను జిడ్డు చర్మం ఉన్నవారూ ఎంచుకోవచ్చు. అయితే వాటర్ బేస్డ్ వాటి విషయంలో మాత్రం చర్మతీరును బట్టి ఎంచుకోవాలి. పొడి, సున్నితమైన, సాధారణ చర్మతత్వం ఉన్నవారు పరిమళాలు మృదువైన రకాలు..క్రీముల రూపంలో ఉన్న ఫేస్‌వాష్‌లు ఎంచుకోవాలి. జిడ్డు, యాక్నే ఉన్నవారికి ఫోమ్‌వి సరిపడతాయి.

**.ఎవరైనా చేయాలినసందేనా? ...** ఇలా రెండుసార్లు ముఖం కడిగాక మరీ పొడిబారుతోందంటారు డ్రై స్కిన్ వాళ్లు. ఆయిలీ వాళ్ల నుంచేమో మరింత జిడ్డుగా మారుతోందని ఫిర్యాదు చేస్తారు. మేకప్ రాసేవాళ్లకి ఇది.. మాకెందుకు అనేవారూ లేకపోలేదు. నిజంగా డబుల్ క్లెన్సింగ్ అందరికీ తప్పనిసరా అంటే లేదనే చెబుతారు నిపుణులు. రాత్రివేళ ముఖానికి రాసే క్రీముల జాబితా తక్కువే. పైగా దుమ్మూధూళీ చేరే అవకాశాలూ అరుదే కాబట్టి, ఉదయం దీన్ని పాటించనక్కర్లేదు. బయటికి వెళ్తున్నా, సన్‌స్క్రీన్, మేకప్ లాంటివి రాస్తున్నా డబుల్ క్లెన్సింగ్ కావాలి. రాత్రివేళ వరకూ దీన్నిపాటిస్తే సరి.

# మహిళా సాధికారత కోసం అడుగులు..



**పెద్ద ఎంటర్‌ప్రెన్యూర్ కావాలని కలలు కన్న షెఫాలికా పండా ఆ కలకు దూరమై పేదలకు దగ్గరైంది. మహాపట్టణం నుంచి మారుమూల పల్లె వరకు ఎన్నో ప్రాంతాలు తిరిగింది. తమ ఫౌండేషన్ తరఫున ఎంతోమందికి అండగా నిలబడింది.** కష్టాలు, సమస్యల్లో ఉన్నవారికి సహాయం చేయడమే కాకుండా స్త్రీ సాధికారతకు సంబంధించి ఎన్నో కార్యనరకమాలు నిర్వహించింది. జీ20ఎం పవర్ వర్కింగ్ గ్రూప్ ఆఫ్ మెంటార్‌షిప్ కన్వీనర్‌గా స్త్రీ సాధికారత కు సంబంధించి విస్తృత స్థాయిలో పనిచేసే అవకాశం షెఫాలికా పండాకు లభించింది.. కాలేజీ రోజుల్లో సక్సెస్‌ఫుల్ ఎంటర్‌ప్రెన్యూర్ కావాలని కలలు కనేది షెఫాలికా. అయితే ఒకానొక సంఘటనతో ఆమె కలల దారి మారింది. తమ బంధువు ఒకరు అనారోగ్యం పాలుకావడంతో, ఒడిషాలో సరియైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో ఢిల్లీకి తీసుకుపోవాల్సి వచ్చింది. ఆ సమయంలో ఆర్థిక ఇబ్బందుల నుంచి అసౌకర్యాల వరకు ఎన్నో సంఘటనలను దగ్గరగా చూసింది షెఫాలికా పండా చదువుకున్న వారు, ఆర్థికంగా కాస్త మెరుగైన స్థితిలో ఉన్న వారి పరిస్థితే ఇలా ఉంటే ఒడిశాలోని మారుమూల ప్రాంతాలలో ఉండే పేద ప్రజల పరిస్థితి ఏమిటి? అని ఆలోచించింది. ఆ ఆలోచనల ఫలితంగా సేవారంగంలోకి వచ్చిన షెఫాలికా ఎంతో మంది పేదలకు అండగా నిలబడింది.

బన్సిధర్ అండ్ 'ఇలా పండా' ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవాకార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లింది. నాయకుల ఎదుగుదలకు సంబంధించి అనుభవం అనేది కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఎంత అనుభవం ఉంటే అంత బలం సమకూరుతుంది. సామాజిక సేవా రంగంలో పదహారు సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. సమాజంలో సానుకూల మార్పు తేవాలనుకునేవారికి సమస్యను అర్థం చేసుకోవడంతో పాటు దానిపై పని చేయడానికి చాలా ఓపిక కావాలి. సామాజిక సేవలో మా అత్తమ్మ ఇలా పండా నాకు ఆదర్శం. ఎలాంటి ఆడంబరం లేకుండానే ఎన్నో సంవత్సరాలు సేవ చేసింది.

ఎండనకా, వానకా తిరిగినా ఆమె ముఖంలో ఎప్పుడూ అలసట కనిపించేది కాదు. సామాజిక సేవ తన ఆరోగ్య రహస్యంగా చెప్పుకునేది. ఆమె చురుకుదనం, సామాజిక సేవాదృక్పథాన్ని చూసి ఎంతోమంది స్ఫూర్తి పొందారు. అందులో నేను ఒకరిని అంటుంది షెఫాలికా. అవసరం ఉన్న చోట మేముంటాం అనే నినాదంతో బన్సిధర్ అండ్ 'ఇలా పండా' ఫౌండేషన్ ట్రస్టీ, సీయివోగా ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టింది. మహిళలపై ప్రధానంగా దృష్టి పెట్టడానికి కారణం అసమానత, లింగ వివక్షత, మహిళల జీవితాలు మారాలంటే



ఆమె పిల్లల జీవితాల్లో కూడా మార్పు రావాలని బలంగా నమ్ముతాను అంటుంది షెఫాలికా. అవకాశాలు దొరికేవారు. దొరకని వారు అని మహిళలకు సంబంధించి రెండు రకాల వర్గీకరణలున్నాయి. అవకాశాలు దొరికేవారు సులభంగానే విజయం సాధించి పెద్ద స్థాయికి చేరుకుంటారు. మరి దొరకని వారి పరిస్థితి ఏమిటి? సాంకేతిక, జీవన నైపుణ్యాలు, చదువు రూపంలో అలాంటి వారిని వెలుగులోకి తీసుకువచ్చి విజయపథంలోకి తీసుకువెళ్లడంపై, మహిళలకు సమాన అవకాశాలు ఎలా కల్పించాలనే దానిపై జీ 20 సదస్సు దృష్టి పెడుతుంది. జీ 20 ఉమెన్స్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా వ్యాపారవేత్తలు కావాలనుకునేవారికి, ఔత్సాహిక వ్యాపారవేత్తలకు ఎంతో మేలు జరుగుతుంది. 30,000 మంది ఎంటర్‌ప్రెన్యూర్‌ల అనుభవాలు పాఠాలుగా ఉపయోగపడతాయి.

# వారాంతాల్లో సరదాగా..



**ఇల్లు, ఉద్యోగం, ఇతరత్రా వ్యాపకలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తున్నారా!** ఒక్క నిమిషం ఆగండి. అవన్నీ ఎప్పుడూ ఉండేవే కదా. వారాంతాల్లో అయినా సరదాగా మీ భాగస్వామితో అలా ఏ డిన్నర్‌కో, విహారయాత్రకో వెళ్లిరండి. ఏంటి ప్రత్యేకించి చెబుతున్నారు అనుకుంటున్నారా.. అందుకూ ఓ కారణం ఉంది. అదేంటంటే మనకిష్టమైన వారితో సమయం గడపటం వల్ల ఆనందాన్ని కలిగించే డోపమైన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అయి. అది మెదడులో ప్రత్యేకమైన రసాయనిక ముద్రను ఏర్పరుస్తుందట. అది బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని తాజా పరిశోధనల్లో తేలింది. అయితే భాగస్వామి నుంచి విడిపోయినప్పుడు.. ఆ ముద్ర నెమ్మదిగా మాయమవుతుందట. కాబట్టి మనం భాగస్వామితో మాట్లాడే ప్రతి మాట ప్రతి పనీ ఒకరకంగా చెప్పాలంటే మన ప్రవర్తన వాళ్ల మెదడుపై చాలా ప్రభావం చూపిస్తుంది. కాబట్టి వాళ్ల మనసులో ప్రేమ ముద్రను అలానే ఉంచాలా, చెరపాలా అన్నది మన చేతుల్లోనే ఉంది. చూసుకోండి మరి!

# బలన్నిచ్చే బూడిదగుమ్మడి

**బూడిదగుమ్మడికాయ..** కొందరు దీన్ని గుమ్మానికి కడతారు. ఇంకొందరు దీనితో వడియాలు పెడతారు. అంతకుమించి దీని గురించి మనకు పెద్దగా తెలియదు. నిజానికి ఇందులో ఎన్నో పోషకాలు, మరెన్నో ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. బూడిదగుమ్మడిలో పీచు, జింక్, క్యాల్షియం, ఐరన్, విటమిన్ బి1, బి2, బి3, బి5, బి6, సి-విటమిన్, ప్రొటీన్లు విస్తారంగా ఉన్నాయి. ఇది మేలుచేసే బ్యాక్టీరియాని వృద్ధి చేస్తుంది. ఎసిడిటీని తగ్గిస్తుంది. అల్సర్లకు ఔషధంలా పనిచేస్తుంది. శ్వాస ఇబ్బందులను తొలగిస్తుంది. మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. మలబద్ధక సమస్య తలెత్తదు. బరువు పెరగకుండా కాపాడుతుంది. మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతండి. టాక్సిన్లను నిరోధిస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. రక్తపోటును క్రమబద్ధం చేస్తుంది. ఇందులో ఉన్న యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పి, వాపులను తగ్గిస్తాయి. ఇది జలుబు, జ్వరం, దగ్గు వంటి సాధారణ సమస్యలు మొదలు డిప్రెషన్, క్యాన్సర్ లాంటి వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. బూడిదగుమ్మడి రసంలో చెంచా నెయ్యి కలిపి తాగితే స్వర ఇబ్బందులు తొలగుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. బూడిదగుమ్మడి రసంలో చెంచా నెయ్యి కలిపి తాగితే స్వర ఇబ్బందులు తొలగుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. వీటి గింజల పొడిని నూనెలో మరిగించి తలకురాసుకుంటే. బట్టతల, చుండ్రు, తలనొప్పి లాంటి సమస్యలు తగ్గుతాయి. ఇన్ని పోషకాలు, ఆరోగ్య లక్షనాలు ఉన్నాయని తెలిశాక బూడిదగుమ్మడిని నిర్లక్ష్యం చేయగలమా?

# ప్రొటీన్ల కోసం..

కండర వ్యవస్థను దృఢంగా ఉంచడంలో ప్రొటీన్ల పాత్ర మనకు తెలిసిందే. శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకూ దోహదం చేసే ప్రొటీన్లుపప కేవలం మాంసాహారంలోనే కాదు. కొన్ని రకాల శాకాహార పదార్థాలలోనూ అధికంగానే లభిస్తాయి. మరి వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే ప్రొటీన్ల లోపాన్ని అధిగమించవచ్చంటున్నారు నిపుణులు. మరి అవేంటో చూద్దాం రండి..

**క్వినోవా ...** ప్రొటీన్ల లోపంతో బాధపడే వారికి క్వినోవా మంచి ఆహారం. వీటిలోని అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు, క్యాల్షియం, మాంగనీస్, పొటాసియం, ఫాస్పరస్, కాపర్, జింక్, బి6, ఇ, నియాసిన్, థయమిన్.. వంటి విటమిన్లు.. పోషకాలు శరీరానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇక ఫ్యాటీ ఆమ్లాలు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాల రూపంలో శరీరానికి అవసరమైన కొవ్వులు కూడా క్వినోవాలో ఉంటాయి. పీచు పదార్థాలు అధికంగా ఉండే క్వినోవా బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఆహారం.



**.. ఓట్స్ ...** ప్రొటీన్లే కాదు అన్ని రకాల పోషకాలు పుష్కలంగా ఉండే ఓట్స్‌ను 'సూపర్‌ఫుడ్' అని పిలుస్తారు. ఇందులో కార్బొహైడ్రేట్లు, పీచుపదార్థాలు, మాంగనీస్, ఫాస్పరస్, కాపర్, ఐరన్, సెలీనియం, మెగ్నీసియం, జింక్ లాంటి మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి. పాలు, తేనె, బాదం పాలతో కలిపి ఓట్స్‌ను తీసుకుంటే శరీరానికి మరిన్ని పోషకాలు అందుతాయి.

**సబ్జా ..** బరువు తగ్గించుకుని రోగ నిరోధక శక్తిని పెంచుకోవానలుకునే వారికి సబ్జా గింజలు మంచి ఆహారమని చెప్పుకోవచ్చు. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ప్రొటీన్‌తో పాటు ఫైబర్ ఉంటుంది. గ్లూటెన్ ఉండదు. యాంటీ ఆక్సిడెంట్లతో పాటు ఒమేగా-2 ఫ్యాటీ ఆమ్లాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ గింజల్లో ఫైబర్ మోతాదు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. సాధారణంగా సబ్జా గింజల్ని నీటిలో నానబెట్టుకుని తినచ్చు. లేకపోతే సలాడ్లు, స్మూతీలతో కలుపుకొని తీసుకున్నా అందులోని పోషకాలు శరీరానికి అందుతాయి.



**కూరగాయలు, పండ్లు..** సాధారణంగా కూరగాయలు, పండ్లలో ప్రొటీన్ల శాతం తక్కువగా ఉంటుంది. అయితే బచ్చలి కూర, తోటకూర, బంగాళా దుంపలు, బ్రకలి.. మొదలైన వాటిలో మాత్రం ప్రొటీన్లు పుష్కలంగా లభ్యమవు తాయి. అదేవిధంగా అరటి, జామ, కొన్ని రకాల బెర్రీ పండ్లలో కూడా ప్రొటీన్లు సమృద్ధిగానే ఉంటాయి.



# పచ్చని మొక్కకు చల్లని నీడ..

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఇంటి తోటను సిద్ధం చేసుకోవాలి. అసలే రానున్నదంతా వేసవి కాలం. వేడి గాలుల నుంచి మొక్కల్ని ఎలా కాపాడుకోవాలంటే..

★ నేల తేమను కోల్పోకుండా మొక్కల చుట్టూ గడ్డి, కొబ్బరిపొట్టు వంటి మల్చ్‌ను మందపాటి పొరలా ఏర్పాటు చేయాలి. ఇది మట్టిలో తేమను నిలిపి ఉంచి వాడిపోనివ్వకుండా చేస్తుంది. కలుపు మొక్కలనూ పెరగనివ్వదు. మల్చింగ్ గట్టిపడిన ప్రతిసారీ గుల్లచేసి కొద్ది కొత్తది వేస్తూ ఉండాలి.

★ మొక్క ఆరోగ్యంగా పెరగడానికి ఎండ ఎంత అవసరమో, అవసరానికి మించి ఎండ కూడా అంతే హానికరం. అందువల్ల ఎండ తీవ్రత నుంచి మొక్కలను రక్షించాలి. వీలైతే ఇంటి తోట చుట్టూ గ్రీన్‌షేడ్ నెట్ వేస్తే సరి. లేదంటే గాలీ వెలుతురూ అందేలా కాస్త ఎత్తులో ఆకుల పందిరి వేసినా మేలే.



★ గాలి ప్రసరణను మెరుగుపర్చడానికి, శిలీంధ్ర వ్యాధులను నివారించడానికీ ప్రైనింగ్ చాలా అవసరం. ఎండిన, చనిపోయిన కొమ్మలను తొలగించడం వల్ల కొత్తచిగుళ్లు వస్తాయి. వేడిగాలులకు మట్టి త్వరగా పొడిబారుతుంది. నీరు వేళ్ల చివరి వరకు తడిచేలా రోజూ రెండుసార్లు అందించాలి.

★. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా. అప్పుడప్పుడు చీడపీడలు వేధిస్తుంటాయి. ఇలాంటప్పుడు వేపనూనె, వెల్లుల్లి రెబ్బలను దంచి నీటిలో కలపాలి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా ఉంచి మరుసటి రోజు ఉదయం వడకట్టి మొక్కలపై స్ప్రే చేయాలి. వెల్లుల్లికి నరకిమికీటకాలతో పోరాడే గుణాలు ఉన్నందున త్వరగా తెగుళ్లను అరికడుతుంది.

# చిటికెలో చాయ్..

మనలో చాలా మందిమి చాయ్ ప్రియులమే. కానీ ప్రయాణాల్లో కొన్నిసార్లు టీ దొరకదు. దొరికినా శుభ్రత ఉండదు. అలాంటప్పుడు మనమే సూపర్ టీ చేసుకునే టెక్నిక్ తెలుసా? కప్పు టీ పొడి, రెండు కప్పుల పంచదార, కప్పున్నర మిల్క్ పౌడర్, పావు చెంచా యాలకుల పొడి, అర చెంచా డ్రైజింజర్ పౌడర్ వేసి మిక్సీ పట్టండి. ఈ పౌడర్‌ని తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకోండి. ప్రయాణాల్లో ఈ పొడితో పాటు ఫ్లాస్క్‌లో వేడినీళ్లు తీసుకెళ్లే చాలు. గంట గంటకీ రుచికరమైన చాయ్ తాగొచ్చు.

## కేసరి...

**కావలసినవి :** అటుకులు, చక్కెర-కప్పు చొప్పున, నెయ్యి-అరకప్పు, యాలకుల పొడి6అర చెంచా, జీడిపప్పు కిస్మస్-అరకప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యివేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్ల పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అతే కేసరి సిద్ధం.



## బెల్లం మిఠాయి ..

**కావలసినవి :** అటుకులు-2 కప్పులు, కొబ్బరి తురుము-కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అర చెంచా, నువ్వులు-అర కప్పు, జీడిపప్పు, కిస్మస్ - అర కప్పు .

**తయారీ :** జీడిపప్పు, కిస్మస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు కిసెమస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి అటుకులు మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి,దించితే సరి. అటుకులు, కొబ్బరి, బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.



# దైవాన్ని చేరాలంటే..




ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధానయత్మికవేత్త. అదంత సులభం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం. కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభావితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుపయోగమైంది. బ్రహ్మ ప్రత్యక్షమై నబ్రహ్మర్షిత్వం ఇచ్చినా వశిష్టుడే చెప్పాలని పట్టుపట్టాడు. అంటే అక్కడ తనస్సు నిరుపయోగమైంది. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వం ఇచ్చినా వశిష్టుడే చెప్పాలని పట్టు పట్టాడు. అంటే అక్కడ అహం అంగీకరించలేదు. తీవ్ర తపస్సు వల్ల లోకానికి ముప్పు వాటిల్లుతుందని వశిష్టుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయ గర్వితుడయ్యాడు. తర్వాత నిజానిజాలు గ్రహించి తనకున్నా అతడే గొప్పవాడని తెలుసుకున్నారు.

సాధకులు సదా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. ఇతరులు ఏవైనా ఇబ్బంది కలిగించినా సహనం చూపి ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటుకుంటారు. ముఖ్యంగా ఈర్ష్య, ద్వేషాలు మనిషినిదిగజారుస్తాయి. ఉద్వేగ స్థితిలో మనసు మాట విన్నామంటే పిల్లవాడు చెప్పిన సలహా పండితుడు పాటించినట్లుంటుంది. 18 క్షణాలు పాటు ఆలోచనారహిత స్థితని సాధిస్తే

ఎదుటివారి సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగుతుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపద, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధనుడు వైరానికి దిగడంతో కురుక్షేత్రసంగ్రామం సంభవించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మారుస్తుంది. సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికికూడదు. అవి ద్వితీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవుతుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడుతుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది . అది సహజమని అర్థం చేసుకొని ఆధ్యాత్మికంగా పురోగమిస్తే ప్రేమ, సహనం, కరుణ శాంతి లభిస్తాయి. జీవుడు ఒకరేనన్న భావన ఏర్పడాలి. ఆ అద్వైతంలోంచి సర్వవ్యాపకత్వం వస్తుంది దగ్గరకు చేరుస్తుంది.

ఆధ్యాత్మికం

# కంపెనీలు కోరుకునే నైపుణ్యం ఇదే !



కొవిడ్ పరిణామాలతో పని విధానంలో చాలా మార్పులే వచ్చాయి. కృత్రిమ మేధస్సు వినియోగమూ పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో మారుతోన్న అవసరాలకు తగ్గట్లు నైపుణ్యాలూ మారితేనే కదా మనం ఉద్యోగంలో నిలదొక్కుకునేది. మరి కంపెనీలు ఎలాంటి వారికి ప్రాధాన్యత ఇస్తాయో తెలుసా..

అందరూ ఒకేలా ఆలోచిస్తే ఫలితాలూ ఒకేలా ఉంటాయి. పరిధులు దాటి ఆలోచించినప్పుడే కదా అద్భుతాలు సృష్టించేది! అందుకే కంపెనీలు క్రియేటివ్ థింకింగ్ ఉన్నవారిని నియమించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ చేసిన తాజా సర్వే తెలిపింది. కొత్తగా ఆలోచించడం, సమస్యలను పరిష్కరించడం, పరిస్థితులకు తగినట్లు మారగలిగే తత్వం.. వంటి నైపున్యాలు ఉన్న వారిని ఎంపిక చేసుకోవడానికే సంస్థలు మొగ్గ చూపుతున్నాయట. ఈ పోటీ ప్రపంచంలో సవాళ్లను తట్టుకుని నిలబడగలగాలంటే నక్రియేటివిటీ చాలా అవసరం. ఇది మనకు చేసే పనిలో సంతృప్తినీ ఇస్తుంది. వ్యక్తిగతంగానూ, వృత్తిపరంగానూ ఎదగడానికీ సాయపడుతుంది. అందుకే ఎప్పుడూ కొత్త ఆలోచనలను పంచుకోవడానికీ సంకోచించకండి. కొత్త ప్రాజెక్టుల బాధ్యతలు తీసుకోవడానికీ వెనకాడొద్దు. అప్పుడే కదా మన నైపుణ్యాలూ పెరిగేది. కెరియర్‌లో దూసుకెళ్లేది.

# సన్‌రైజర్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం

## అనూహ్యంగా తడబడిన హైదరాబాద్ జట్టు



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా జరిగిన 12వ మ్యాచ్‌లో మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 6 పరుగులు, 7 వికెట్ల తేడాతో 168 పరుగులు చేసి గుజరాత్ టైటాన్స్ జట్టు విజయం సాధించింది. దీంతో గుజరాత్ టైటాన్స్ రెండో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సొంత మైదానంలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు దంచుకున్నారు. లక్ష్య ఛేదనకు దగిన గుజరాత్ ప్రారంభం నుండి పక్కా ప్రణాళికతో ఆడింది. ఓ వైపు రెండు కీలక వికెట్లు పడినా బౌండరీలతో విరుచుకుపడ్డారు.

ఇంపాక్ట్ ప్లేయర్ సాయి సుదర్శన్ 36 బంతుల్లో 45 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్, డేవిడ్ మిల్లర్ 27 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో ధాటిగా ఆడి అద్భుత ఇన్నింగ్ ఇచ్చారు. సన్‌రైజర్స్ హైదారాబాద్ నిర్దేశించిన 162 పరుగుల ఛేదనలో ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ 28 బంతుల్లో 36 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, వృద్ధి మన్ సాహాలు 13 బంతుల్లో 25 పరుగులు, ఒక ఫోరు, 2 సిక్స్‌లతో ధనాధన్ ఆడారు. అచ్చొ చ్చిన మైదానంలో గిల్ మరింత ప్రమాదరకంగా కనిపించాడు. ఇద్దరూ తొలి వికెట్‌కు 36 పరుగులు జోడించారు.

ఆ తర్వాత కాసేపటికే గిల్‌ను మయాంక్ బుట్టలో వేసుకున్నాడు. తదుపరి విజయశంకర్ 11 బంతుల్లో 14 పరుగులు, 2 పోర్లు చేసి 168 పరుగులతో సన్‌రైజర్స్ హైదరాబాద్ లక్ష్యాన్ని ఛేదించారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలోనే రికార్డు స్కోరు కొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు గుజరాత్‌తో పోరులో మాత్రం అనూహ్యంగా తడబడింది. బ్యాటింగ్‌కు స్వర్గధామమైన అహ్మదాబాద్ పిచ్‌పై పరుగులు చేయడానికి అవస్థలు పడింది. ఏ ఒక్క బ్యాటరూ 30 పరుగులు దాట లేక వెల్లకిల్లపడ్డారు. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ ప్రారంభించింది. తొలి నుండి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తడబడుతూనే బ్యాటింగ్ చేసి యువ బ్యాటర్లు చివరి వరకూ పోరాడటంతో అతి కష్టం మీద 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. గుజరాత్ టైటాన్స్ బౌలింగ్‌ధాటిని ఎదుర్కోలేక టాపార్డర్ చేతులెత్తేశారు. 34పరుగులకే మయాంక్ 16 పరుగులతో ఔట్ అయినా, అభిషేక్ జతగా హెడ్ 19 పరుగులు మాత్రమే చేశాడు.

దాంతో పవర్ ప్లేలోనే కమిన్స్ సేన వికెట్ నష్టానికి 56 పరుగులు చేసింది. ఆ తర్వాత నూర్ అహ్మద్ సూపర్ డెలివరీతో హెడ్‌ను బౌల్డ్ చేశాడు. అక్కడతో వికెట్ల పతనం మొదలైంది. కమిన్స్ సేకు షాక్ తగిలింది. విధ్వంసక ఆటగాళ్లు అభిషేక్ శర్మ 29 పరుగులతోను, క్లాసెన్ 24 పరుగులు, మర్కరమ్ 17 పరుగులతో సరిపెట్టడంతో భారీ స్కోరు చేయలేకపోయారు. చివర్లో కుర్రాళ్లు అబ్దుల్ సమద్ 29 పరుగులతో నాటౌట్‌గాను, షహబాజ్ అహ్మద్ 22 పరుగులు చేసి పోరాడారు.



# మియామి ఓపెన్ టెన్నిస్‌లో బోపన్న ఆల్ టైమ్ రికార్డు

## 44 ఏళ్ల వయసులో 1000వ టైటిల్ సాధించిన ఘనత

**న్యూఢిల్లీ:** భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న అద్భుతాలు చేస్తూ విజయాల బాటలో పరుగులు పెడుతున్నాడు. తాజాగా డబుల్స్ విభాగంలో మియామి ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుని బోపన్న ఆల్ టైమ్ రికార్డును సృష్టించాడు. సహచరుడు మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి మియామి ఓపెన్ ఫైనల్‌లో క్రొయేషియా ప్లేయర్ ఇవాన్ డొడిక్-అమెరికన్ ప్లేయర్ ఆస్టిన్ క్రాజిసెక్‌పై 6-7, 6-3, 10-16 తేడాతో విజయం సాధించాడు. దీంతో 44 ఏళ్ల వయస్సులో 1,000 టైటిల్ సాధించిన ఆటగాడిగా రోహన్ రికార్డు నమోదు చేశాడు. కొద్ది నెలల క్రితమే మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ మెన్స్ డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న ఇప్పుడు ఈ విజయంతో మరోసారి రికార్డులకు ఎక్కాడు. అంతేకాకుండా లియాండర్ పేస్ తర్వాత తొమ్మిది ఏటీపీ మాస్టర్స్ 1,000 ఈవెంట్ల ఫైనల్స్‌కు చేరిన రెండో భరత్ టెన్నిస్ ఆటగాడిగాను బోపన్న నిలిచాడు. కాగా మియామి ఫైనల్‌లో రోహన్ జోడీకి గట్టి పోటీనే ఎదురైంది. డొడిక్-ఆస్టిన్ మొదటి రౌండ్‌ను గెలిచారు. అయినా సరే ఎలాంటి వత్తిడికి గురి కాకుండా రెండో రౌండ్‌లో రోహన్-ఎబ్డెన్ దూకుడుగా ఆడి 10-6 తేడాతో మూడో రౌండ్‌లో విజయం సాధించి టైటిల్‌ను పట్టుకున్నాడు. ఈ మధ్యే ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ మెన్స్ డబుల్స్ టైటిల్‌ను భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న కైవసం చేసుకున్నాడు. ఫైనల్లో ఆస్ట్రేలియన్ ప్లేయర్ ఎబ్డెన్‌తో కలిసి ఆడిన బోపన్న, ఇటలీ జోడి సిమోన్-వాహసోరి జోడిపై జయభేరి మోగించారు. తద్వారా తొలిసారి పురుషుల డబుల్స్ గ్రాండస్లామ్ టైటిల్ నెగ్గిన ఆటగాడిగా భారత్ వెటరన్ ఆటగాడు బోపన్న నిలిచాడు. అతి పెద్ద వయస్సులో ఆస్ట్రేలియా గ్రాండ్ స్లామ్ నెగ్గిన ఆటగాడిగానూ 43 ఏళ్ల బోపన్న రికార్డులు తిరగరాశాడు. 60 ప్రయత్నాల్లో విఫలమైన బోపన్న ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తూ 61వ ప్రయత్నంలో మెన్స్ డబుల్స్ టైటిల్‌ను సాధించాడు.

# పాక్ క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా బాబర్ ఆజం

## బాధ్యతలు చేపట్టిన స్టార్ బ్యాటర్



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ క్రికెట్ జట్టులో మరోసారి కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. పాక్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ బాబర్ ఆజామ్ తిరిగి జట్టు కెప్టెన్‌గా నియమిస్తూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బాబర్ తిరిగి జట్టు కెప్టెగా బాధ్యతలు స్వీకరించినట్లు పాక్ క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. సెలక్షన్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసిన మీదట బాబర్ ఆజామ్ తిరిగి జట్టు సారధిగా నియమించినట్లు తెలియచేసింది. దీంతో జూన్‌లో ప్రారంభమయ్యే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో పాకిస్థాన్ జట్టును ముందుకు నడిపించడంలో బాబర్ కీలకంగా వ్యవహరించనున్నాడు. టీ 20 ఫార్మాట్‌తో పాటు, వన్డే ఫార్మాట్‌కు సైతం తానే నాయకత్వం వహించనున్నట్లు వెల్లడించింది. కాగా ఇటీవల జరిగిన వన్డే వరల్డ్ కప్ టోర్నీలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన చేసింది. దానికి బాధ్యత వహిస్తూ బాబర్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీని వదులుకోవాల్సి వచ్చింది. మెగా టోర్నీ వైఫల్యంతో బాబర్ స్థానంలో టీ 20లకు కెప్టెన్‌గా ప్రధాన పేసర్ షాహీన్ అఫ్రిది కెప్టెన్సీలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన పాకిస్థాన్ అక్కడ టీ 20 సిరీస్‌లో 4-1తో దారుణంగా ఓడిపోయింది. మరోపక్క షాహీన్ అఫ్రిది కెప్టెన్సీలో పాకిస్థాన్ సూపర్ లీగ్‌లోనూ పూర్తిగా విఫలమయ్యాడు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న కెప్టెన్సీ మార్పు నిర్ణయాలపై అప్పట్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే పాకిస్థాన్ క్రికెట్ బోర్డును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తదుపరి పరిణామాల నేపథ్యంలో ఇటీవల పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు కొత్త చీఫ్‌గా మొహ్సిన్ నఖ్వీకి పగ్గాలు అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న టీ 20 వర్ల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని బాబర్ ఆజామ్‌కు తిరిగి కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దు కోవాలని సూచిస్తూ జట్టు కూర్పు, కెప్టెన్సీపై కొత్త నిర్ణయాలను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. సెలక్షన్ కమిటీ సిఫారసు మేరు బాబర్ ఆజామ్‌ను వన్డే, టీ 20 లకు పాకిస్థాన్ క్రికెట్ జట్టు తరపున నాయకత్వ బాధ్యతలు అప్పగించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది.



# స్పెయిన్ వేదికగా మెరిసిన భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రణీత్

**న్యూఢిల్లీ:** స్పెయిన్ వేదికగా జరిగిన ఫెజర్నెస్ స్లో బ్లిట్జ్ చెస్ టోర్నీలో భారత్ యువ గ్రాండ్ మాస్టర్ ఉప్పాల ప్రణీత్ టైటిల్ విజేతగా నిలిచాడు. ఈ టోర్నీలో ప్రణీత్ 6/7 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచాడు. చాంపియన్ షిప్‌లో ఓటమి ఎరుగని ప్రణీత్ అద్భుత ప్రదర్శన కనపరచాడు. ఐఎమ్‌లు గున్నార్, అక్సెల్ 5.5/7 స్కోర్లతో ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. మరోవైపు టీమ్ చాంపియన్ షిప్‌లో జీఎం ప్రణీత్, సిద్ధాంత్ మహాపాత్ర, దుష్యంత్, మోక్ష్ అమిత్‌తో కూడిన భారత బృందం రెండో స్థానంలో నిలిచింది.

# ఏప్రిల్‌లో టి-20 వరల్డ్ కప్‌కు భారత్ జట్టు ఎంపిక




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జూన్ నెలలో జరిగనున్న ప్రతిష్టాత్మక టీ 20 ప్రపంచ కప్ టోర్నీ కోసం సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ వరల్డ్ కప్ టోర్నీ కోసం ఏప్రిల్ ఆఖరి వారంలో భారత్ జట్టును ఎంపిక చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. జట్టు ప్రకటనకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ మే నెల 1వ తేదీని చివరి తేదీగా ప్రకటించింది. ఒక వేళ టీమ్‌లో ఏమైనా మార్పులు, చేర్పులూ చేయాలనుకుంటే మే 25వ తేదీ వరకూ అవకాశం కల్పిస్తూ నిర్ణయించింది. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో సెంట్రల్ కాంట్రాక్టు ప్లేయర్లతో పాటు, పలువురు యువ క్రికెటర్లు బిజీగా ఉన్నారు. ఏప్రిల్ నెలాఖరుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తొలి దశ మ్యాచ్‌లు పూర్తవుతాయి. అప్పటి లోగా క్రికెటర్ల ప్రదర్శన, ఫిట్‌నెస్, ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటూ జట్టు ఎంపిక ఉంటుందని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వర్గాలు వెల్లడించాయి.

# నేటి నుంచి మారనున్న క్రెడిట్ కార్డు రూల్స్

**ముంబై, మార్చి 31:** నేటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. మార్చి 31తో 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసిపోయింది. ఈ క్రమంలో బ్యాంకింగ్ రంగంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. కొన్ని నియమాలు, నిబంధనల్లో మార్పులుంటాయి. ఈ క్రమంలోనే భారతదేశంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి ప్రధాన క్రెడిట్‌కార్డు జారీదారులు తమ విధానాలకు, ముఖ్యంగా రివార్డ్ పాయింట్లు, లాంజ్ యాక్సెస్ ప్రయోజనాలకు సంబంధించి గణనీయమైన మార్పులను తీసుకువస్తున్నట్లు ప్రకటించాయి. ఇతర ప్రైవేట్ బ్యాంకులు కూడా మార్పులు చేసే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, ఎస్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుకు సంబంధించిన కొత్త మార్గదర్శకాలు ప్రకటించాయి. భారతదేశపు అతిపెద్ద బ్యాంకు ఎస్‌బిఐ తన క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్ విధానాన్ని మార్చింది. బ్యాంకు అందించే క్రెడిట్ కార్డుల శ్రేణి కోసం ఛార్జీల చెల్లింపులపై రివార్డ్ పాయింట్‌లు కొత్త ఆర్థిక సంవత్సరం అంటే ఏప్రిల్ 1 నుంచి నిలిచిపోనున్నాయి. ఇలా ఛార్జీల చెల్లింపులపై రివార్డులందించే కార్డుల జాబితాలో ఆరమ్, ఎస్‌బిఐ ఎలైట్, సింప్లీ క్లిక్ ఎస్‌బిఐ వంటి కార్డులున్నాయి. కాంప్లిమెంటరీ ఎయిర్ పోర్ట్‌లాంజ్ యాక్సెస్ కోసం ఐసిఐసిఐ బ్యాంకు నిబంధనలను మార్చింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే త్రైమాసికంలో రూ.35వేల థ్రెషోల్డ్ ఖర్చు చేసిన తర్వాత మాత్రమే వినియోగదారుడు ఆ తర్వాతి త్రైమాసికంలో కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్‌కు అర్హులు అవుతారు. కొత్త నియమాలు కోరల్ క్రెడిట్ కార్డు, మేక్ మై ట్రిప్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్‌కార్డుతో సహా వివిధ ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్‌కార్డులకు వర్తిస్తాయి. ఎస్ బ్యాంకు కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి దేశీయ లాంజ్ యాక్సెస్ ప్రయోజనాలను అందించే విధానాన్ని కూడా మార్చింది. రాబోయే త్రైమాసికంలో లాంజ్ యాక్సెస్ పొందడానికి క్రెడిట్ కార్డు కస్టమర్లందరూ ప్రస్తుత త్రైమాసికంలో కనీసం రూ.10వేల ఖర్చు చేయాల్సి ఉంటుంది. యాక్సిస్ బ్యాంకు తన మాగ్నస్ క్రెడిట్ కార్డు రివార్డ్ ఆదాయాలు, లాంజ్ యాక్సెస్‌కి సంబంధించిన నియమాలను మార్చింది. మాగ్నస్ కార్డ్ వార్షిక రుసుములో మినహాయింపు ఇప్పుడు రద్దు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం బీమా, బంగారం, ఇంధన వర్గాలపై ఖర్చు చేయడానికి రివార్డు పాయింట్లు ఇకపై అందుబాటులో ఉండవు. ఇది మాత్రమే కాదు, దేశీయ విమానాశ్రయాల లాంజ్ యాక్సెస్ ప్రోగ్రామ్‌లో కూడా బ్యాంకు మార్పులు చేస్తుంది. దీని కింద గత మూడు నెలల్లో కస్టమర్లు కనీసం రూ.50వేల ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 20 నుంచి అమల్లోకి వస్తాయి. దేశీయ, అంతర్జాతీయ లాంజ్‌ల కోసం కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్య కూడా కేలండర్ సంవత్సరానికి 8 నుంచి 4కి తగ్గించింది.




# పెరుగుతున్న నిరుద్యోగిత రేటు: ఐఎల్‌ఒ

**ముంబై, మార్చి 31:** ప్రపంచవ్యాప్తంగా ఆయా కంపెనీలు తమ సిబ్బందికి లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకోవాలని భావించడమే కాకుండా ఉద్యోగుల్లో నైపుణ్య లేమిని కారణంగా చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాబ్ మార్కెట్లో ఆఫర్లు లేక వేతన జీవులు సతమతమవుతున్నారు. కాగా ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ తాజాగా రిలీజ్ చేసిన రిపోర్ట్ దేశంలో పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతోంది. భారత్‌లో ఉన్నత విద్యావంతులు ఎక్కువ శాతం నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉందని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ( ఐఎల్‌ఒ) హెచ్చరించింది. ఎటువంటి పాఠశాల విద్యలేని వారి కంటే బాగా చదువుకున్న యువకులే కొలువు విషయంలో తీవ్ర నిరుత్సాహపడాల్సి వస్తుందంటూ కీలక నివేదిక విడుదల చేసింది. దేశంలో గ్రాడ్యుయేట్ల నిరుద్యోగిత రేటు 29.1 శాతంగా ఉన్నట్లు ఐఎల్‌ఒ పేర్కొంది. సెకండరీ విద్య కలిగిన యువకుల్లో ఇది 18.4 శాతం ఉన్నట్లు తెలిపింది. అయితే చదవడం లేదా రాయడం రాని వారిలో నిరుద్యోగిత రేటు కేవలం 3.4శాతం మాత్రమే ఉన్నట్లు లెక్కగట్టింది. అంటే ఉన్నత విద్యావంతులు దాదాపు 9రెట్లు ఎక్కువగా ప్రమాదాన్ని ఎదుర్కోనున్నట్లు స్పష్టం చేసింది. 'ఇండియా యువతలో ప్రధానంగా నిరుద్యోగం ఒక సమస్యగా ఉంది. ప్రత్యేకించి సెకండరీ స్థాయి లేదా అంతకంటే ఎక్కువ విద్యను కలిగి ఉన్న కాలక్రమేణా తీవ్రమైంది' అని ఐఎల్‌ఒ ఆందోళన వ్యక్తం చేసింది. శ్రామికశక్తి నైపుణ్యాలు, మార్కెట్లోని ఉద్యోగాల మధ్య చాలా అసమతుల్యత ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. పాఠశాల విద్యావ్యవస్థలో డొల్లతనం కాలక్రమేణా ఆర్థిక అవకాశాలకు ఆటంకం కలిగిస్తుందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రాఘురామ్ రాజన్ చేసిన హెచ్చరికలను ఐఎల్‌ఒ రిపోర్టు సమర్థించింది. 'దేశీయ యువతలో నిరుద్యోగం రేటు ఇప్పుడు ప్రపంచస్థాయిలో కంటే ఎక్కువగా ఉంది. కొత్తగా విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఉద్యోగం కోసం సిద్ధమైన యువతకు వ్యవసాయేతర రంగాలలో తగిన వేతనంతో కూడిన ఉద్యోగాలను భారత ఆర్థిక వ్యవస్థ సృష్టించలేకపోయింది. పెరుగుతున్న నిరుద్యోగ రేటుకు ఇది ప్రముఖ కారణంగా తయారైంది' అని ఐఎల్‌ఒ పేర్కొంది.



# వాణిజ్యం

# ఇపిఎఫ్ విత్‌డ్రా చేసి హోమ్ లోన్ చెల్లింపు..

**ముంబై, మార్చి 31:** గృహ రుణం అనేది లాంగ్ టర్మ్ లోన్. సాధారణ రుణాలతో పోలిస్తే ఇది ఎక్కువ కాలం కొనసాగుతుంది. దీంతో సహజంగానే రుణదాలకు తిరిగి కట్టాల్సిన వడ్డీ భారీ మొత్తంలో ఉంటుంది. సాధ్యమైనంత త్వరగా లోన్ తిరిగి చెల్లించి విముక్తి పొందాలని అందరూ భావిస్తారు. సాధ్యమైనంత త్వరగా లోన్ తిరిగి చెల్లించి విముక్తి పొందాలని అందరూ భావిస్తారు. ప్రావిడెంట్ ఫండ్‌ను ఉద్యోగుల డీఫాల్ట్ సేవింగ్స్‌గా భావించవచ్చు. ఎందుకంటే సిబ్బంది వేతనంలో 12శాతాన్ని ప్రతి యజమాని నేరుగా ఇపిఎఫ్‌ఒకి జమచేయాల్సి ఉంటుంది. దీనిపై ఉద్యోగులకు వడ్డీ లభిస్తుంది. దీని ఉద్దేశం రిటైర్‌మెంట్ అయినప్పటికీ గృహ రుణం చెల్లింపు వంటి ప్రత్యేక పరిస్థితుల్లో కొంతమొత్తాన్ని ఉపసంహరించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. సాధారణంగా గృహ రుణాల ముందస్తు చెల్లింపుల కోసం చాలా మంది ఈ ప్రావిడెంట్ ఫండ్‌ను వినియో గిస్తుంటారు. అయితే 10యేళ్ల పాటు చందా చెల్లిస్తేనే ఇలా చేసేందుకు అర్హత లభిస్తుంది. ఐదేళ్ల తర్వాత విత్‌డ్రాచేసే మొత్తంపై పన్ను కూడా విధించబడదు. అయినప్పటికీ పిఎఫ్ కార్పస్‌ను ఉపయోగించే ముందు అన్ని అంశాలనూ పరిగణ లోకి తీసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. పిఎఫ్ వినియోగంపై నిర్ణయం విషయంలో ఉద్యోగి వయసు కీలక పాత్ర పోషిస్తుందని గమనించాలి. 30 యేళ్ల వ్యక్తి ఆ మొత్తాన్ని ఉపయోగించుకున్నా తిరిగి తన రిటైర్‌మెంట్ లోపు మరలా కూడబెట్టే ఆప్షన్ ఉంది. కానీ వయసు పెరిగే కొద్దీ ఈ అవకాశం సన్నగిల్లుతూ ఉంటుంది. అయితే ఇపిఎఫ్‌పై వడ్డీ రేటు హోమ్ లోన్ వడ్డీకి సమానంగా లేదా ఎక్కువ ఉంటే కార్పస్‌ను కదిలించకపోవడం మంచిది. హోమ్‌లోన్ విషయంలో ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ఫిక్స్డ్ డిపాజిట్లు వంటి ఇతర మార్గాలను ఉపయోగించడం మంచిది. పిఎఫ్ అనేది జీవిత చరమాంకంలో ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ఉద్దేశించినది కావడంతో దాన్ని చివరిప్రయత్నంగా మాత్రమే చూడాలి. గృహ రుణాల వడ్డీరేట్లు నిరంతరం పెరుగుతున్న క్రమంలో మాత్రం ఇదొకచక్కటి ఎంపికగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. అయితే ఏవైనా ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకునే ముందు మీ ఫైనాన్షియల్ అడ్వైజరీ సలహా తీసుకోవడం మంచిది.




# ఎలక్ట్రానిక్ పద్ధతిలో బీమా పాలసీలు

**ముంబై, మార్చి 31:** భారతీయ బీమా నియంత్రణ సంస్థ (ఐఆర్‌డిఎఐ) నుంచి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఏప్రిల్ 1 నుంచి అన్ని బీమా పాలసీలు ఎలక్ట్రానిక్ పద్ధతిలో జారీ చేయబడతాయని ప్రకటన వెలువడింది. ఇ-ఇన్సూరెన్స్ ఖాతాగా పిలువబడే సురక్షితమైన ఆన్‌లైన్ అకౌంట్‌లో ఎలక్ట్రానిక్‌గా మీ బీమా ప్లాన్‌లను నిర్వహించనుంది. రాత పని లేకుండా కావాల్సిన సమయంలో డౌన్‌లోడ్ చేసుకునేలా దీన్ని రూపొందించారు. ఈ విధానంలో డాక్యుమెంట్స్ పోగొట్టుకోవడం, కాగితాలు చిరిగిపోవడం వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇఐఎలో ఒకసారి వివరాలను అప్‌డేట్ చేస్తే పాలసీ వివరాలు, పునరుద్ధరణ తేదీలను సులభంగా ట్రాక్ చేయొచ్చు. 'దరఖాస్తు పద్ధతితో సంబంధం లేకుండా అన్ని పాలసీలు ఎలక్ట్రానిక్ రూపంలో జారీ చేయబడడం ఇప్పుడు తప్పనిసరి. ఈ సౌలభ్యంతో పాలసీదారుల పోర్ట్‌ఫోలియోల భద్రత, నిర్వహణ అవసరం గణనీయంగా పెరుగుతుంది' అని నిపుణులు పేర్కొన్నారు. మెజారిటీ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు ఇఐఎ మెకానిజంను ఆమోదించినట్లు తెలిపారు.




# ఐపిఒకు కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్!

**ముంబై, మార్చి 31:** కెనరా బ్యాంకు మ్యూచువల్ ఫండ్ సబ్సిడరీ పబ్లిక్‌ను తీసుకోవడం ద్వారా కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (సిఆర్ఎఎంసి)లో 13శాతం ఈక్విటీ షేర్లను విక్రయించాలని యోచిస్తోంది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా 13శాతం వాటాను తగ్గించే ప్రక్రియను ప్రారంభించేందుకు ఆమోదం తెలిపినట్లు ఎక్ఛేంజీలకు దాఖలు చేసిన ఫైల్‌లో ప్రభుత్వ రంగ రుణదాత తెలిపింది. ప్రతిపాదిత ఐపిఒ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం నుంచి ఆమోదానికి లోబడి ఉంటుంది. కెనరా బ్యాంకు గత డిసెంబర్‌లో తన మ్యూచువల్ ఫండ్ అనుబంధ సంస్థను ప్రారంభ వాటా విక్రయం ద్వారా జాబితా చేసే ప్రక్రియను ప్రారంభించడానికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ బోర్సులలో లిస్ట్ అయితే ఐదవ లిస్టెడ్ మ్యూచువల్ ఫండ్ హౌస్ అవుతుంది. హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఎఎంసి, నిప్పాన్ లైఫ్ ఇండియా అసెట్ మేనేజ్‌మెంట్ ఇప్పటి వరకు లిస్టెడ్ కంపెనీలుగా ఉన్నాయి. కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్ భారతదేశంలో రెండవ పురాతన మ్యూచువల్ ఫండ్‌గా ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.